The Minister for Janasambandha Sramika Sakha (Sri Konda Lakshman Bapuji) :—Without the consent of the Chair, nobody should speak and if he so speaks, it should not go into the record. I am raising a point of order.

Sri B. Ratnasabhapathi :—I take serious objection. The minister cannot dictate to the Deputy Speaker I am sure the Deputy Speaker is aware.

Sri Konda Lakshman Bapuji :—I have a right to suggest.

(శ్రీ బి. నరసింహారెడ్డి :—నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని గత మూడు సంవత్సరాల నుంచీ మేము సవాల్ చేస్తుంటే దానికి ఎందుకు సిద్ధం కాలేదు ? ముఖ్యమంత్రి గారు అక్కడకు వెళ్లి గత కొన్ని సంవత్సరాల నుంచీ అక్కడ కాంగ్రెసు సభ జరిగే అవకాశం కలుగలేదంటే అక్కడ ప్రజల గురించి ప్రజామోదం గురించి వారు అర్థం చేసుకున్నది ఏమిటి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—నరసింహారెడ్డిగారు. కూర్చోండి.

(శ్రీ బి. నరసింహారెడ్డి :—అక్కడ విచారణ చేసి ఎవరని ఆరెస్టు చేశారు.

Sri K. Prabhakara Rao :—If the hon. Member continues speaking, let the mike be closed.

Mr. Deputy Speaker :—No, even that is not a good suggestion,

(శ్రీ ఎం. అప్పారావు (నూజివీడు) :—అధ్యక్షా, ఇప్పుడు నరసింహారెడ్డి పెద్ద ఉపన్యాసం చేశారు. నేను ఇప్పుడు అదేమీ మాట్లాడదలచుకోలేదు. మా తాలూకాలకు సంబంధించి వచ్చిన కరువు విషయం మాట్లాడాలనుకుంటున్నాను, ఇంత తీవ్రతమీద ఇప్పుడు మాట్లాడితే ఎవరికి నచ్చుతుందా అని సందేహంగా వుంది, వారు కాంగ్రెసు నాశనం అయిపోతుందన్నారు.

దుర్వాసుడిలా శాపాలు పెట్టారు. మరి ఎవరు నాశనం అవుతారో తెలియదు. మన రాష్ట్రములో వచ్చిన ప్రమాదమైన కరువు పరిస్థితి గురించి మనం ఎక్కువగా ఆలోచించవలసిన అవసరం వుంది. అందులో, కృష్ణా జిల్లా లో కరువు వచ్చిందని చెప్పవలసిన అవసరం వచ్చినందుకు నేను చాలా బాధపడుతున్నాను. కృష్ణా జిల్లాలోని నూజివీడు తాలూకాలో నిరుడు, యీ సంవత్సరం కూడా—వరుసగా రెండు సంవత్సరాలు కరువు వచ్చింది క్రిందటి సంవత్సరం మా తాలూకాకే 18 లక్షల రు. ల వరకు సహాయం చేశారు. ముఖ్యమంత్రిగారినీ, రెవిన్యూ మంత్రిగారినీ అభినందిస్తున్నాను. ఈ సంవత్సరం కూడ అదే పరిస్థితి కంటిన్యూ అవుతోంది. గుడివాడ, దివి, బందరు తాలూకాలలో పెద్ద వరదలు వచ్చాయి, 40 దుక్కుల వర్షం కురిసింది, మా తాలూకా అక్కడకు 14 మైళ్ల దూరంలోనే వున్నప్పటికీ వర్షం కురవలేదు. చెరువులు నిండలేదు. ఇటువంటి విషమ పరిస్థితి వచ్చింది అక్కడ. కృష్ణా జిల్లాలో మెరక ప్రాంతాలైన తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం ప్రాంతాలను ఒకసారి రెవిన్యూ మంత్రిగారు వచ్చి చూడాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు వచ్చిచూచారు. అక్కడ ప్రజలకు పనులులేక బాధపడుతున్నాడు. ఇప్పుడు త్రాగడానికి నీరుకూడ బాధ పడవలసిన స్థితి వస్తున్నది. అక్కడ బోర్ వెల్స్ ఎక్కువగా వున్నాయి. నీరు చాలా లోతులో వుంటుంది. బావులను లోతు చేయడానికీ, క్రొత్తబావులు త్రవ్వడానికి నాలుగైదు లక్షలు యీ సంవత్సరం కూడా శాంక్షను చేయవలసిన అవసరం వుంది. మా మెరక తాలూకాలలో రోడ్లు అరుదుగా వున్నాయి. చాలా ఊళ్లలో రోడ్లులేని పరిస్థితి వుంది. సమితి రోడ్డుకు, పరిషత్తు రోడ్డుకు, పి. డబ్లు. డి. రోడ్డుకు కలిసి 10 లక్షలు శాంక్షను చేయవలసిన అవసరం వున్నది. చెరువులు మరమ్మతులు లేకుండా వున్నాయి. రెండు సంవత్సరాల నుంచీ వర్షాలు లేకపోవడంవల్ల సరిపోయింది కాని వర్షంవస్తే చెరువులు తెగిపోతాయి, చెరువుల మరమ్మతుకు 4 లక్షల రు. లు కావాలి, నూజివీడు, తిరువూరు, నందిగామా, తాలూకాలకు నాగార్జునసాగరు ఎడమ కాలవ వచ్చే స్కీము ఒకటి వుంది. అది తొందరగా ఏర్పాటు చేసినట్లయితే కృష్ణా జిల్లా కరువు ప్రాంతంగా బాధపడవలసిన స్థితి వుండదు. దీనిని గురించి ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటు చేసివున్నాము. నూజివీడు, తిరువూరు తాలూకాలలో కూడ యీ కాలవ—త్రవ్వించినట్లయితే ఒక్కొక్క తాలూకాలోను లక్షమందికి పైగా కూలిపనులు చేసుకునేవారున్నారు—వారికి కూలి పనులు చూపించి, యీ పని చేయించడానికి వీలుంటుంది నూజివీడు తాలూకాలో పది లక్షలు, తిరువూరు, నందిగామా, జగ్గయ్యపేట ప్రాంతాలలో పది లక్షలు పెట్టి నాగార్జునసాగరు కెనాలు త్రవ్వించినట్లయితే—నీరు వచ్చే సంవత్సరమో, ఆపై సంవత్సరమో వచ్చినప్పటికీ కూడ—ఇప్పుడు ప్రజలకు పని వుంటుంది, దీనివల్ల ముందు ఉపయోగం వుంటుంది. ఈ కాలవ త్రవ్వించినట్లయితే కరువు ప్రాంతంలో వున్న ప్రజలు యీ సంవత్సరం జీవించడానికి కొంతవరకు వీలుగా వుంటుంది. ఈ ప్రాంతాలలో లోన్సు, లాండ్ రెవిన్యూ వసూళ్లు యింకా ఆపలేదు. ఆపుచేస్తామని మంత్రిగారు చెప్పారుకాని, ఆర్డర్సు

క్రిందకు వెళ్లలేదు, ఆర్డర్సు పంపించాలని కోరుతున్నాను. యూనివర్సిటీలలో ఇప్పుడు రిసెర్చికి స్కోపు చాల తక్కువగా వున్నది. మన యూనివర్సిటీల నుంచి తెలివి గలవారు, అమెరికా, రష్యా, ఇంగ్లండు మున్నగు ఇతర దేశాలకు వెళ్లి తిరిగి యిక్కడకు రావడం లేదు. వారు ఇక్కడకు తిరిగి వస్తే వారికి ఉద్యోగాలు దొరకడం లేదు. వారికి కావలసిన రిసెర్చి ఎక్విప్‌మెంటు దొరకడం లేదు. మొన్న నోబిల్ ప్రైజ్ వచ్చిన డాక్టర్ కొరోనా పది సంవత్సరాల క్రిందట ఇక్కడకు వచ్చి, నేను యిక్కడ రీసెర్చి చేస్తాను, అమెరికాలో నాకు పడివేల రూపాయల జీతం యిస్తున్నారు, అయినప్పటికీ ఇక్కడ 700-800 రు.లు యిస్తే నేను ఇక్కడే వుంటాను, రిసెర్చి చేయడానికి సావుకాశం యివ్వండి అంటే నీకు సీనియారిటీ లేదు, కుర్రవాడవు కాబట్టి రిసెర్చికి పనికిరావు, ఇక్కడ వుండ నక్కర లేదు అని సీనియర్ సైంటిస్టులు ఇట్లా చేశారు. కాబట్టి యూనివర్సిటీ— పాలసీ మనం మార్చాలి. గుమాస్తాలు, ఎలిమెంటరీ స్కూలు టీచర్సు వలె, హైస్కూలు టీచర్సు వలె సీనియారిటీపై ప్రమోషను అనేది వుండకూడదు. సి.ఆర్. రెడ్డిగారున్నప్పుడు ఎవరైతే రిసెర్చి చేస్తారో, ఎవరైతే ఎక్కువ పేపర్సు సబ్మిట్ చేస్తారో, ఎవరికి ఇంటర్నేషనల్ రికగ్నిషను వస్తుందో అటువంటి వారికి సీనియరిటీతో సమిత్తం వుండకూడదు, అని చెప్పారు. లెవెల్ ఆఫ్ లెక్చరర్స్ వరకు సీనియారిటీ వుండవచ్చు. కాని, ప్రొఫెసర్సు, రీడర్సు విషయంలో సీనియారిటీ పద్ధతి కాకుండా యిచ్చినట్లయితే బాగుంటుంది మేధావులందరు బైటకు పోతున్నారు. ఖరోనా ఇక్కడనే ఉంటే ఆ రిసెర్చి చేసేవారా అని ప్రధాన మంత్రిగారే అన్నారు. మనకు చదువుకున్న వారే తక్కువ. అందులో మేధాశక్తి ఉన్నవారు తక్కువ. వారిలో సైంటిస్టులు అసలే తక్కువ. నాకు తెలిసినవారే 4, 5 గురున్నారు. మంచి రిసెర్చి చేస్తున్నారు. వారు ఇతర దేశాలకు జీతాలకోసం వెళుతున్నారనుకోనక్కర లేదు. వారికి మాతృ దేశంలో ఉండాలని సేవ చేయాలని ఉంది. వారు రిసెర్చి చేయడానికి అవకాశాలు ఇక్కడ లేవు. ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్సిటీలు ఒక స్పెషల్ ఫండ్ క్రియేట్ చేసి రిసెర్చి చేయడానికి ప్రత్యేకమైన అవకాశాలు కలిగిస్తే చాలా ఉపయోగం ఉంటుంది. బుల్లెయ్యగారిని వైస్ ఛాన్సెలరుగా నియమించినందుకు సంతోషం. ఆయన చాలా సమర్థుడు, అనుభవం కలవాడు. అందుకు ముఖ్యమంత్రిగారిని గవర్నరుగారిని ప్రశంసిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) వి. సి కేశవరావు:— అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగాన్ని నేను సమర్థిస్తూ కొన్ని విషయాలు సభవారి ముందు పెడదామనుకుంటున్నాను. గవర్నరుగారు గత రెండు మూడు మాసాలుగా ఏర్పడిన డ్రౌట్ గురించి తమ ఉపన్యాసంలో చెప్పారు. డ్రౌట్ నివారణకై 15 కోట్లు రూపాయిలు ఖర్చు పెడతామని చెప్పారు. ఈ మధ్య పత్రికలలో కూడా చూచాము. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో ఏర్పడిన కరువు నివారణకొరకై కావాలంటే ఇంకా ఆధికంగా డబ్బు ఇస్తాం అని చెప్పినట్లు చూచాము. కరువు నివారణ పనులు ఎంతవరకు జరిగాయంటే చాలా తక్కువ అనే చెప్పాలి. గత రెండు మూడు మాసాలుగా వర్షాలు లేకపోడంవల్ల గ్రామాలలో పశువులకు మేతలేక పేద ప్రజలకు కూలివాలి దొరుకక నానా అగచాట్లు పడుతున్నారు. మా జిల్లాలో వెనుక

బడిన ప్రాంతమైన ఒంగోలు తాలూకాలో కరువు చాలా ఎక్కువగా వచ్చింది గత మూడు సంవత్సరాలుగా వర్షాలు లేకపోడంవల్ల పంటలు పండకపోవడమే కాకుండా పశుగ్రాసం కూడా పూర్తిగా లేకుండా పోయింది మామూలు రైతులు నెల్లూరు జిల్లానుంచి గాని కృష్ణా జిల్లానుంచి గాని లారీ రూ. 800 లు పెట్టి కొని తీసుకురావలసిన స్థితి ఏర్పడింది. ఈ విధంగా కరువు ఉంటే ప్రభుత్వం రైతుకు రూ. 150 లు మాత్రమే ఇచ్చారు ఒక బండి గడ్డి కూడా దానితో రాదని ప్రభుత్వానికి తెలుసును. ఈ మధ్య చేవర్లు చూస్తే మూడు లక్షలు ఒంగోలులో ఖర్చు చేసినట్లు ఉన్నది. ఒంగోలు తాలూకాలో దాదాపు ఆన్ని గ్రామాలు కరువు ఆహూతి అయిపోయాయి. చాలా గ్రామాలు నేను చూచాను. హరిజనులు, వేద ప్రజలు ఉన్నంతలో ఆల్లాడుతున్నట్లు ప్రభుత్వానికి తెలియ చేశాను. ముఖ్యమంత్రిగారు మా తాలూకాకు వచ్చారు. కిందకారా చూచారు. ప్రజలు తండోపతండాలుగా వచ్చి కష్టాలు చెప్పుకున్నారు. కష్టాల నివారణకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని అనుకున్నాం కాని తీసుకున్న శ్రద్ధ అందరికి అందుబాటులో లేకుండా పోయింది. వెనుకబడిన ప్రాంతం అనేది దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు ఇచ్చిన డబ్బు చాలదు కనుక రైతులు పశుగ్రాసం కొనుక్కోడానికి అధికంగా అప్పులు ఇవ్వాలని కోరుతున్నాను. వర్షాలు లేకపోడంవల్ల మంచి నీటి కొరత ఏర్పడింది. కొన్ని గ్రామాలలో మంచినీళ్లు లేక నానాబాధలు పడుతున్నారు. బావులు ఎండిపోయాయి. ఒక గ్రామంలో నేను చూచాను ఒకచెరువులో మిగిలిపోయిన నీళ్లు ఉన్నాయి. గుంట త్రవ్వుకుని బురద నీరు త్రాగుతున్నారు. ప్రతి గ్రామంలోను ఒక బావి ఉండాలని ప్రభుత్వం చెబుతోంది. ఇటువంటి గ్రామాలను ఏరి ప్రత్యేకంగా శ్రద్ధతీసుకుని మంచినీటి బావులు త్రవ్వించడానికి ప్రయత్నం చేయాలి. గాంధీ సెంటనరీ చేసుకుంటున్నాము. ఈ సంవత్సరంలో వేద ప్రజలకు అనేక విధాలుగా సహాయం చేయాలని అనుకుంటున్నాము. పాద యాత్రలు జరపాలని అనుకుంటున్నాము. ప్రజల కష్టాలు తెలుసుకోవాలని అనుకుంటున్నాము. హరిజనులు, వెనుకబడినవారు, షెడ్యూల్డ్ ట్రైబ్స్ వీరందరు కలిసి మన రాష్ట్రంలో దాదాపు 50 పర్సంట్ ఉన్నారు. గవర్నరుగారి ఉపన్యాసంలో కొంచెం సింపతిటిక్ మాటలు ఉన్నాయి. వీరి కష్ట సుఖాలు ప్రభుత్వానికి తెలుసు, నివారణ చేస్తాం అన్నారు. కాని నాలుగవ ప్రణాళికలో 850 కోట్లు వెచ్చించేటప్పుడు హరిజనాభివృద్ధికి షెడ్యూల్డ్ తరగతుల అభివృద్ధికి ఎంత ఖర్చు చేస్తారనేదిలేదు. ఒక ప్లాన్ లేకుండా ఉంది బంజరు భూముల పంపకం విషయమై అనేకసార్లు శాసన సభలో వచ్చింది. కాని పంపిణీ అట్లాగే ఉంది. లక్షల ఎకరాలు ప్రతి జిల్లాలోను ఉన్నాయి. ఇటువంటి భూములను హరిజనులకు, హరిజన క్రైస్తవులకు, వెనుకబడిన వారికి ఇస్తే వారు ఆర్థికంగా బాగుపడతారు. గత పది సంవత్సరాలలోను ఒక్క హరిజనుణ్ణి కూడా గెజెటెడ్ ఆఫీసరుగా డైరెక్టు రిక్రూట్ చేయలేదు. మద్రాసు ప్రభుత్వంలో ఉండగా కొంతమందిని డైరెక్టు రిక్రూట్ చేసుకున్నారు. వారే ఒకరిద్దరు జిల్లా కలెక్టర్లుగా ఉన్నారు. అంతేకాని ఆంధ్రరాష్ట్రం వచ్చినతరువాత ఏ ఒక్క హరిజనుణ్ణి డైరెక్టు గెజెటెడ్ ఆఫీసరుగా తీసుకోలేదు. ఇదివరలో 4, 5 గురు హరిజనులు డిపార్టుమెంట్సు హెడ్స్‌గా ఉండేవారు. ఈరోజు ఒక్కరుకూడా లేరు.

ఉన్నవారిపై ఏదో విధంగా ఛార్జిషీట్లు తెచ్చి లూప్ లైన్లలో వేయడం జరిగింది. ఇందుకు చాలా విచారపడుతున్నాను. ధరల కంట్రోలు గురించి గవర్నరుగారు ఏమీ చెప్పలేదు. నానాటికి ధరలు పెరిగిపోతున్నాయి. ప్రజలు తిను బండారములు గూడా కొనుక్కోలేక బాధ పడుతున్నారు. జొన్నలు కిలో ఒకటిన్నర రూపాయలు అమ్ముతోంది. బియ్యం 1.50, 1.75 అమ్ముతోంది. ఈ ఉపన్యాసంలోనే 38 వేల టన్ను మైలో, 30 వేల టన్నుల జావార్ సెంటరునుంచి మనకు వస్తున్నట్లు చెప్పారు. మా ప్రాంతంలో జొన్న ఎక్కువగా వాడతారు. కాని అక్కడ ఏమీ సప్లయ్ కాలేదని చెప్పడానికి నేను విచారపడుతున్నాను, గవర్నరుగారి ప్రసంగంలో క్రొత్త జిల్లా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇది ఇప్పటి సమస్యకాదు. ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఒంగోలు చుట్టుప్రక్కల ప్రాంతం కలిపి ఒక జిల్లా చేయాలని వచ్చింది. అప్పటినుంచి ఇది ప్రభుత్వ దృష్టిలో ఉంటూనే ఉంది, క్రొత్త జిల్లా చేసేముందు ఒక కమిషన్‌ను వేసి ఏ ప్రాంతాలను కలిపి చేస్తే బాగుంటుందో ఆలోచిస్తే బాగుంటుంది. అప్పుడే వెనకబడిన ప్రాంతాలు బాగుపడడానికి వీలుంటుంది. అది చెప్పవలసి ఉన్నది. గవర్నరు స్పీచ్‌లో జిల్లా హెడ్ క్వార్టర్సు ఏమిటో చెప్పలేదు, ఫలానా ప్రాంతం గుంటూరు, నెల్లూరు, కర్నూలుజిల్లాలనుంచి తీసుకుంటామని అన్నారు. ఏ ప్రాంతాలో చెప్పలేదు. జిల్లా హెడ్ క్వార్టర్సు వద్దనే వారు కొంతమంది ఉన్నారు. కావాలనేవారు కొంతమంది ఉన్నారు. కొంతమంది భయపడడానికి కారణం ఏమిటంటే వివరాలు ఏమిటో చెప్పలేదు. బాపట్లనుంచి ప్రకాశం కోటయ్యగారు జిల్లా కాస్టలి కనుక జిల్లా అవసరం లేదన్నారు. మేము జిల్లా కావాలని కోరుతున్నాము. ఫలానా ప్రాంతాలు జిల్లా చేస్తున్నామని దృష్టిలో పెట్టుకుని బయటకు రానీయకుండా కొంతమంది పలుకుబడి ఉన్నవారు చెక్కం చెలాయించడానికి జిల్లాచేయడం మంచిది కాదు. క్రొత్తజిల్లా పేరు పెట్టారు. కొంతమంది జిల్లానుంచి మంత్రులు అవుతామంటున్నారు. కొంతమంది జిల్లా పరిషత్తు అధ్యక్షులు అవుతామంటున్నారు. ఎటువంటి ఆపోహలకు తావు యివ్వకుండా వెనుకబడిన ప్రాంతాలన్నిటిని కలిపి ఒక జిల్లా చేస్తే బాగుంటుంది. హరిజన అభివృద్ధిగురించి ఏర్పాటు చేసిన సెల్లు సరిగా పని చేయడం లేదు. ఆరునెలల క్రితం స్థాపించారు. ఒక డిప్యూటీ కలక్టరుని వేశారు. అతనికి సెల్ పని కాకుండా యింకొక డిపార్టుమెంటుకు అప్పచెప్పారు. దానివల్ల ఆయన మైము హరిజన అభివృద్ధికి గాని హరిజనుల నుండి వచ్చిన కంప్లయింట్సు చూడడానికిగాని మైము లేకుండా పోతుంది. అటువంటప్పుడు యీ సెల్ పని చేయాలంటే శాసనసభ్యులతోను, పార్లమెంటు సభ్యులతోను అడ్వయిజరీ కమిటీ వేసి ప్రతి మూడు నెలలకు సెల్ చేసిన పనిని రివ్యూ చేసి హరిజనుల స్థితిగతులను తెలుసుకుని కష్టాలను నివారించడానికి ప్రయత్నం చేయడం బాగుంటుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ వై. వెంకటరావు:—అధ్యక్షా, గవర్నరు ప్రసంగంలో అశేష ప్రజానీకాన్ని ఎదుర్కొంటున్న జటిల సమస్యలను గురించి ప్రస్తావన రాలేదు. మామూలు ధోరణిలో ఉంది. వాస్తవ పరిస్థితులకు చాలా దూరంగా ఉంది.

పూజ్య గాంధి శతజయంత్యుత్సవాలు జరుపుకుంటున్నాము. అది చాలా చరిత్రాత్మకంగా ప్రాముఖ్యత కలిగినదని ప్రసంగంలో పేర్కొనడినది. చాలా సంతోషం. బాపూజీ ఆశయాలున్నాయి. కనీసం యీ సంవత్సరమైనా ఆ ఆశయాలు పటిష్టంగా ఆమలుపరచడానికి ప్రభుత్వం పూనుకుంటే చాలా సంతోషం హరిజనోద్ధరణ ఉంది బాపూజీకి చాలా ప్రియతమమైన విషయం. హరిజనోద్ధరణలో అందరికి తెలిసిన విషయం. ఆంధ్రరాష్ట్రంలో వ్యవసాయకూలీలు అసంఖ్యాతంగా ఉన్నారు. ఎక్కువమంది హరిజనులు. ప్రభుత్వం ఏమిచేసినదని అంచనా వేసుకుంటే యింతవరకు ఏమీ సౌకర్యం కలిగించలేదు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. బంజరుభూములు పంచండి నిరుపేదలకు యిండ్ల స్థలాలు యివ్వండి అని ఎన్నోసార్లు చెప్పాను. సాగుకు లాయికి అయిన బంజరు భూములు లక్షల ఎకరాలు ఉన్నప్పటికి ప్రత్యేకంగా స్పెషలు స్టాఫ్‌ను వేసి త్వరిత గతిని బంజరుభూములు పంపిణీ చేస్తామని చెబుతున్నారు. కాని పంపిణీ కార్యక్రమం జరిగినట్లు కనిపించలేదు. ఇది చాలా శోచనీయం. క్రమించి భాగు చేసుకున్న భూములను స్వాధీనం చేసుకుని రాజకీయబాధితులకు అప్పగించడం జరుగుతోంది. యిది చాలా శోచనీయం. గ్రామాలలో చాలా క్రిక్కిరిసి ఉన్నారు. ఇండ్ల స్థలాలకు అప్లికేషన్లు పెట్టారు. వాటిని యివ్వడానికి తాత్సారం జరుగుతోంది. కనీసం గాంధీ శతజయింత్ సంవత్సరంలో యీ కార్యక్రమం పూర్తి చేస్తే చాలా బాగుంటుంది. అంతే కాదు. వ్యవసాయ కూలీలైన హరిజనులు మా ప్రాంతంలో ఎక్కువమంది ఉన్నారు. వారు పండించి దేశానికి ఆహారం అందిస్తున్నారు. వారికి కనీసం నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. బియ్యం అక్కడ ప్రియంగా ఉన్నాయి. ఫెయిరు ప్రయిస్ షాప్స్ ఓపెన్ చేసి వ్యవసాయకూలీలకు సరఫరా చేయడానికి ప్రభుత్వం తప్పనిసరిగా చేపట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాకుండా కనీస వేతనాలు అమలు పరచాలి. చాల గ్రామాలలో ఎలక్ట్రిసిటీ వేశారుగాని రైతులు ఉన్న చోట విద్యుద్దీపాలు వెలిగించకుండా ఉన్న గ్రామాలు చాలా ఉన్నాయి. నీటి సదుపాయాలకు పైపులు ఉన్నాయి కాని నీటి సదుపాయం లేని గ్రామాలు చాలా ఉన్నాయి. దానిగురించి తప్పనిసరిగా కృషిచేయాలి. అంత వరకు విశ్రమించకూడదు. అని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సైక్లోను వల్ల, భారీ వర్షాలవల్ల, డ్రాటువల్ల రైతులు వివత్కర పరిస్థితులు ఎదుర్కుంటున్నారు. మా ప్రాంతం తీసుకుంటే రైతాంగం చాలా ఖర్చు పెట్టి పైర్ ఊల్డింగ్ వెరైటీస్ వేశారు. చాలా ఎరువులు వేశారు. పంట పొలాలలో వచ్చిన తరువాత వర్షాలు సంభవించాయి. పైర్ ఊల్డింగ్ వెరైటీస్, సీజను బౌండు క్రాప్స్, అదను తప్పిపోయిన చేలలో రాలిపోతుంది. డ్రెయినేజి ఫెసిలిటీస్ లేనందువల్ల చేలలో నీళ్లు 15 రోజులు ఉండడం సంభవించి కోసిన పైరు రాలిపోవడం మురిగిపోవడం జరిగింది. పశు గ్రాసం దెబ్బతింది. ఈ పరిస్థితులలో లెవీ తీసివేయండి పెద్ద రైతుల దగ్గర తీసివేయమని చెప్పను. కనీసం చిన్న రైతులనుండి లెవీ తీసివేయండి.

(శ్రీ వి. బి. రాజు :—5 ఎకరాలున్న వారిసుండి తీసుకోవడం లేదు కదా.

శ్రీ వై. వెంకటరావు :—ఈ పరిస్థితులలో 20 ఎకరాలున్నవాడు చిన్న రైతు అవుతాడు. వ్యవసాయశాఖామాత్యులు రిజైనాన్సు కార్పొరేషను ద్వారా లోన్సు యిప్పిస్తామంటున్నారు. వారి చుట్టూ తిరిగే వారికే కాకుండా సమదృష్టితో అందరికీ అందేటట్లు చూడాలని కోరుతున్నాను. అంతే కాకుండా చిన్న రైతులకు సత్వర సహాయం అందజేయాలి. ఏ పని చేయాలని అడిగినా ధనాభావం కారణంగా చేయలేమని అంటున్నాము. దానికి చాలా విధానాలున్నాయి. ఒనరులు సమకూర్చుకొనే విధానాలున్నాయి లచ్చన్నగారు ఎన్నో సార్లు చెప్పారు. ప్రభుత్వం పాటించడం లేదు. ఆర్. టి సి. వుంది. దానిలో రోడ్ల దుస్థితివల్ల ప్రతిరుకు కిలో మీటరుకు 10 న్నర పైసల వరకు పడుతుంది. మదరాసులో రోడ్లు బాగా ఉండడంవల్ల 7 పైసలే అవుతోంది. ఆ విధంగా మనం కూడా సేవ్ చేసుకోవచ్చు రియలైజేషన్సు ఉన్నాయి. ఎలక్ట్రిసిటీలో పెండింగ్ ఎరియర్సు ఉన్నాయి. అవి వసూలు చేసుకుంటే ఆర్థిక ఒనరులు సమకూరుతాయి. లూఫ్‌హోల్సు ప్లగ్ చేయవలసినవి ఉన్నాయి. తెనాలి తాలూకాలో అమృతలూరు సమితి ఉంది. ఆ సమితి అధ్యక్షుడు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగా, 1943లో సూపరుసీడు అయిన బోర్డుకు ఆయన అధ్యక్షుడుగా ఒక లక్ష రూపాయలు డ్రా చేశారు. గవర్నమెంటుకు వెస్టుకావలసిన సొమ్ము చెప్పకుండా ఎప్పుడు సూపరుసీడు అయినదీ చెప్పకుండా, ఆ డేటు ప్రభుత్వానికి చెప్పకుండా లక్ష రూపాయలు కాజేస్తే ఎన్ని ఆర్డీలు పెట్టినా ఇంతవరకు దాని గురించి ఏమీ ఎంక్వయిరీ చేయకుండా ఉన్నారు. అటువంటివి వసూలు చేస్తే ఒనరులు సమకూర్చుకోవచ్చు. ఇప్పుడైనా ప్రభుత్వం త్వరితగతిని చేయాలి. నేను పెరవలి గ్రామ పంచాయతి గురించి చెబుతున్నాను. దాని గురించి తప్పనిసరిగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా మనకు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న అసిస్టెన్స్ చాలా తక్కువగా వుంది. కాని బియ్యం పంపండి, ధాన్యం పంపండి అని మనలను అడుగుతూ వుంటారు మన రాష్ట్రంలో ఇటువంటి విపత్కర పరిస్థితులున్నప్పుడు అయినా మనలను ఆదుకోవాలని మనం గట్టిగా కోరాలి, వారు మనకు సహాయం చేయక పోతే మేము బియ్యం పంపము అని ఖచ్చితంగా చెప్పాలి. ఇక, ప్రాంతీయ అసమానత్వం తొలగించాలని చెప్పారు. దానికి సంబంధించి రెండు అభిప్రాయాలు వుండటానికి వీలులేదు. తెలంగాణావారికి సేఫ్‌గార్డ్స్ వున్నాయి, వారి ప్రాంతం డెవలప్‌మెంట్ విషయంలో ఎవరికీ ఆక్షేపణ లేదు. కాని సర్వీసెస్ విషయంలో మాత్రం వేల కొలది ఉపాధ్యాయులను తీసేశారు. వారు కడుబీద వారు, వారి జీవనం ఎలా గడుస్తుందో ఆలోచించేది ఎవరు? వారికి మరి ఏ వుద్యోగం దొరుకుతుంది? కనుక వారికి ఎలాగైనా తిరిగి ఉద్యోగం యిచ్చేట్లు ప్రయత్నించాలని కోరుతున్నాను.

ఇక, పొగాకుకు సంబంధించి చెరకు ధర టన్నుకు 100 రూపాయలు నిర్ణయించారు. సిస్మావారు 80 రూపాయలకు మించి కొనము అని మొండి పట్టు పట్టారు. క్రషింగ్ సీజన్ పోయిన వీక్ తేది నాడు ప్రారంభమైనది. రోజుకు 16 వేల టన్నులు క్రష్ చేస్తూవుంటాయి. దానికి పర్చేజ్‌టాక్స్ క్రింద 6 రూపాయలు

పోతుంది. 16 వేల టన్నులకు 80 వేల రూపాయలు పోతున్నది. ఎక్సైజ్ డ్యూటీ టన్నుకు 65 రూపాయలు చొప్పున 16 వేల టన్నులకు సుమారు 6,7 లక్షలు నష్టం వస్తున్నది. కేన్ మెుఖార్ అయిన తరువాత వెంటనే క్రష్ చేయక పోతే అటు రైతుకు నష్టం, ఇటు ప్రభుత్వానికి నష్టం. కనుక ఏవిధంగానైనా రైతులు నష్టపడకుండా వారికి సరైన సమయంలో, సరైన ధర వచ్చేట్లు చూడాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (జగిత్యాల):—అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగములో ముఖ్యమైన విషయాలను ప్రస్తావించలేదని కొంతమంది సభ్యులు చెబుతూవచ్చారు. స్థానిక విషయాలను వారి ప్రసంగములో ప్రస్తావించకుండా వుండటం సమంజసమేనని నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో ముఖ్యమైన విషయాలను, కావలసిన విషయాలను వారుప్రస్తావించారు. కరువుగురించి ప్రస్తావించారు. యీ సంవత్సరం మొదటి నాలుగు మాసాలలో కరువు మొత్తం ఆంధ్రప్రదేశ్‌ను ఆవరించింది. సెప్టెంబరు, అక్టోబరు ప్రాంతాలలో చాలా ప్రాంతాలలో వర్షం కురిసినది కాని కరీంనగర్ జిల్లా ఎంతదృష్టమేమో అక్కడ ఆ రెండు నెలల్లో ఒక చుక్కకూడా వర్షం పడలేదు. ఏ చెరువులోనూ నీరు లేదు. వచ్చే సంవత్సరం జూన్, జులై నెలల్లో వర్షం పడితే అక్టోబరు వరకు కొంత పంట చేతికి వస్తే తిన పలసివచ్చే పరిస్థితి వుంటుంది కాని అంతవరకు పశువులకు మేతకు, మనుష్యులకు ఆహారంకు చాలా ఇబ్బంది పడే పరిస్థితులు వున్నాయి. గవర్నమెంటు ఎంతో ఫండ్స్ రిలీజ్ చేస్తున్నదని చెబుతున్నారు ఎక్కడైనా పని జరగడం కాని, ప్రజలకు డబ్బు అందుతున్నట్లు కాని కనిపించడంలేదు. బావులను లోతు చేయటానికి రిగ్స్ వస్తున్నాయని చెబుతున్నారు కాని ఇంతవరకు ఎక్కడా ఏచ్చినట్లు కన్పించడంలేదు. సీడ్స్ తెప్పించి సప్లయి చేయడంలేదు. మిగిలినచోట్ల కొద్దో గొప్పో వర్షం వుండి కనుక కరీంనగర్ జిల్లాలో కూడా వర్షం పడిందను కోవడం పొరబాటు. అక్కడ వర్షాలులేక దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయి. కనుక ఆ ప్రాంతాన్ని ఒక కంటితో కనిపెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుందని మనవిచేస్తున్నాను.

ఇక గవర్నరుగారి ప్రసంగంలో డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసు నిషేధం గురించి వుంది. ఇది మంచి పని అని చెప్పక తప్పదు. కాని ఇప్పటి సమాజంలో అది ఎంతవరకు ఆచరణ సాధ్యమవుతుందో ఆలోచించాలి. ప్రైవేటు ప్రాక్టీసు నిషేధించినందుకు వారికి కాంపెన్సేషన్ ఇస్తామన్నారు. అసిస్టెంట్ సివిల్ సర్జన్లకు ఇస్తున్న 33 % సరిపోదు. వారికికూడా 50 % ఇవ్వవలసి వుంది అని మనవిచేస్తున్నాను. హాస్పిటల్స్‌లో ప్రైవేటు క్లినిక్సుపెట్టి అక్కడ ఫీజు వసూలు చేస్తూ అందులో కొద్దిభాగం డాక్టర్స్‌కు యిస్తారని జి.వో. లో వుంది. అందులో కూడా డాక్టర్సుకు 50 పర్సంటు ఇచ్చేట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

గవర్నరుగారి ప్రసంగములో నాలుగవ ప్రణాళిక గురించి ప్రస్తావించ బడింది. మన ప్లానులో 850 కోట్లకు వుండవచ్చును. డబ్బు ఎక్కడి నుండో తీసుకువచ్చి దుబారాచేసే బదులు, ప్రజలపై పన్నులు వేసే బదులు వున్న డబ్బును బొదుపుగా ఎట్లా ఖర్చుచేసుకోవాలనేది ఆలోచిస్తే బాగుంటుంది. పవర్‌కు,

ఎగ్రికల్చర్‌కు 50 పర్సంట్ ఖర్చు అవుతుందని చెప్పడం సంతోషదాయకం. అయినా 15 సంవత్సరాల ప్లానింగ్‌లో ఏ రంగంలో స్వయం పోషకం ఐనామో, ఏది సమృద్ధి అయినదో, అన్నిటా పూర్తిగా తేరుకున్నామనిలేదు. ఎగ్రికల్చరుకు పవర్ సరిగాలేక పూర్తిగా నడవడం లేదు. దానిని నాల్గవ ప్రణాళికలోకూడా సాధించగలమనే ఆశ కన్పించడం లేదు. రైతులకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయగలిగితే కొంతవరకైన ఆహారకొరతను తీర్చవచ్చు. పోచంపాడును పూర్తి చేస్తే ఒక్క ఆంధ్రదేశంకే కాక మొత్తం భారతదేశానికంతా ఆహారం సప్లయి చేయవచ్చు. కనుక ఆ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని కోరుతున్నాను. సంవత్సరానికి ఒక కోటో, రెండు కోట్లోగాక దానికి ప్రయారిటి ఇచ్చి చేయాలని కోరుతున్నాను. తెలంగాణా సర్‌ప్లస్ మూడవ ప్రణాళికలో మిగిలింది నాల్గవ ప్రణాళికలో ఇస్తామని గవర్నరుగారి ప్రసంగంలో వుంది. అందుకు వారికి కృతజ్ఞత తెలుపుతున్నాను. ఈ మధ్య ముఖ్యమంత్రిగారి ప్రకటన పత్రికలో చూశాను. మొదలు 30 కోట్లు మినహాయించి 1/3, 2/3 చేస్తామంటే 10 కోట్లు దెబ్బ వస్తుంది. 600 కోట్ల ప్లాను అంటే దానిలో మొదట 30 కోట్లు మినహాయించి వన్‌థర్డ్, టూథర్డ్స్‌చేస్తే దానికి 223 కోట్లు మాత్రమే వస్తుంది. 30కోట్లు తెలంగాణాకు ఖర్చుచేసి తెలంగాణా అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాను. గవర్నరుగారి ఉపన్యాసంలో ఇచ్చిన హామీని తూ.చా తప్పకుండా అమలు చేయాలని కోరుతున్నాను. మూడవ ప్రణాళికలో సర్‌ప్లస్‌గా మిగిల్చి అభివృద్ధి చేయకుండా మళ్ళీ నాల్గవ ప్రణాళికలో పెట్టాము కాని ఖర్చు కాలేదు అని చెబితే నిరాశాజనకంగా బాధాకరంగా వుంటుందని మనవి చేస్తున్నాను. కాని మొదటినుంచీ watch చేసి మొత్తంఅంతా expenditure అయేటట్లు, అభివృద్ధిఅయేటట్లు చూడవలసి వున్నదని ఇప్పటివరకే సకాలంలో ఖర్చుకావలసి వున్నది ఖర్చుకానందుకు మిగిలిన అభివృద్ధినిధులు ఏ సంవత్సరాలలో, 10 సంవత్సరాలలో వెనుకబడిపోయిన తెలంగాణాప్రాంతానివనే సంగతిని మనం గమనించాలని నేను మనవిచేస్తున్నాను, నేను తెలంగాణా అని అంటున్నప్పుడు ఎవరూ దీనిని వేరేతీరుగా భావించవలసిన అవసరం లేదని, భావించవద్దని కోరుతున్నాను. ఇప్పుడు రాయలసీమ, తెలంగాణా, సర్కారు అనేవి historical గా అనాదిగా, చారిత్రక రూపకంగా, ఆవిధంగా అవి వస్తున్నాయి, అని దానివల్ల ఒక ప్రాంతం వెనుకబడి వున్నప్పుడు ఆప్రాంతాన్నిబట్టి దానిని గురించి అడుగుతున్నటువంటి విషయమేకాని యిది, దీనిలో ఏదైనా కొంత వున్నది, దీంట్లో ఏదో భిన్నాభిప్రాయం కలిగించే ఉద్దేశ్యం వున్నది, integration లో, దానిలో ఏదైనా భేధం తెచ్చేందుకు ఎవరైనా మాట్లాడుతున్నామని అనుకుంటే దానిలో ఏ మాత్రం లేశమాత్రం నేను మనవిచేస్తున్నాను. ఇంక వ్యవసాయదారుల విషయంలో వాళ్లకు సౌకర్యాలు కల్పించమంటున్నాం. ఇప్పుడు వాళ్ళు పండించేపంటకు గిట్టుబాటుయేధర రావాలి. రావడములేదు. మనం యిప్పుడు చూస్తూనే వున్నాం. వేరుశనగకు, మిరపకాయకు గిట్టుబాటుయేధరలేదు. మస్టర్టుకు గిట్టుబాటుయేధరలేదు. ఈ విషయములో వ్యవసాయ శాఖామంత్రిగారు ఏమైనా కృషిచేసి వాటన్నిటికి వ్యవసాయదారులకు గిట్టుబాటుధరలు ఎట్లారావాలో అని వారు ఆలోచించి

దానికొరకేమైనా చేయవలసి వుంటుందికాని, వారికి కొంత కొంతనైనా సరసమైనధరలు రాక ఈసంవత్సరం చాలా యిబ్బందులకు లోనయ్యారు. తోటలకు నీరుపెట్టేందుకు చాలా యిబ్బందిగావుంది. వారు పండించేపంటకు వచ్చేధర నీటిని పెట్టుకుందుకయ్యే వగైరాఖర్చులకు సరిపోయేటంతకూడా రానప్పుడు వారు నిరాశచెందే అవకాశంవుంటుంది. కనుక ఆరీతిగావుండకుండా చేయాలని నేను మనవిచేస్తున్నాను. తరువాత Repair and maintenance of agricultural machinery గురించి ప్రతిజిల్లాలోను ఏదో ఒక్కొక్క workshop ఏర్పాటు చేయబోతున్నట్లు గవర్నర్ గారి ప్రసంగంలోవుంది, అది ప్రసంగం, ప్రసంగంవరకే వుండకుండా దానిని అమలు పరిచేదానికిగాను సత్వరమైనచర్యలు తీసుకొని agricultural implements కొరకు అక్కడవాటిని వెంటనే చేయాలి. ఆ విధంగానే Government Jeeps కు యిప్పుడు workshops లేకపోవడంవల్ల ఆజీప్పుకు ఏ workshops కైన తీసుకుపోతే వాటిపైన విపరీతమైన charges వేసి లేవకుండాచేస్తున్నారు. ఆరకంగా కాకుండా సరసమైనరీతిగా సరసమైనధరలకు మంచి పద్ధతిలో repairs చేసేటట్లుగా చేస్తేనే బాగుంటుందని, నేను మనవిచేస్తున్నాను. Education charter ల విషయంలో కూడా గవర్నర్ గారు ప్రస్తావించారు. Education విషయంలో మనమందరం చూస్తున్నదే; ప్రతిసంవత్సరం ఒక్కొక్కమార్పు వస్తుంది. ఇప్పుడైనా ఈ Intermediate తరగతులను ప్రారంభించి ఒక change ఏదైతే చేశారో అది ఒక 25 సంవత్సరాలపాటైనా యిదే education system ను దానిని change చేయకుండా యింకా దానిని ఎప్పటికీ experiment లోనే జరుపకుండా దాని ఫలితాలను మనం ఏదో కొంతకాలం కనిపెట్టిచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఈ subordinate services విషయంలోకూడా ఒక గౌరవసభ్యుడు యిచ్చట ప్రస్తావించారు. తెలంగాణాలో ఎవ్వరైతే appoint అయినారో వారినందరినీ ఏకీతిగా సర్దవలసినదీ దాని విషయంగా కొంత చర్చకూడా జరిగింది. ముఖ్యమంత్రిగారు దాని విషయంగా ఏదైనా నిర్ణయం చేస్తారని మేము ఆశిస్తున్నాము. కాని ఉద్యోగావకాశాలు తెలంగాణాలోకూడా ఎవరికీ యువకులకు ఉద్యోగాలు దొరకడం లేనందున వారికి నిరుత్సాహంగా వున్నది. దానినిబట్టి వారికెవరికీ యిబ్బందికలుగకుండా, నిరాశనిస్పృహా కలుగకుండా ఏదైనా చేయవలసినదే. ఏదో అయిపోయింది, అనేరీతిగా వుండకుండా దాని విషయంలో సరియైన నిర్ణయం చేయగలరని ఆశిస్తున్నాను. Law and Order విషయంగా నేను తుదికి ఒక్కమాట చెప్పకుండా వుండలేను. ఈరోజు law and order ఎక్కువ చెడిపోయిన కారణం ఏమిటంటే, అనుభవాన్నిబట్టిచూస్తే police వాండ్లే దానికి ముఖ్యంగా కారణం. Police వాండ్లలో బాగా పెరిగిపోయిన లంచగొండితనమే లా అండ్ ఆర్డర్ చెడిపోయేదానికి కారణంగా నాకు కనపడుతున్నది. ఏ క్రైమ్‌లో ఏ action తీసుకుంటే యింత కాకపోయేది. నేను చూస్తున్నదేమిటంటే వాళ్ళు ఎప్పుడూ డబ్బు చేతికి పోనిదే వాళ్ళేమీ పనికూడా చేయడంలేదు. తరువాత గాంధీ Centenary Celebrationsగురించి గవర్నరుగారి ప్రసంగంలో ప్రస్తావించబడింది. Gandhi Centenary Celebrationsచేయవలసినదేకాని, ఆ celebration,

celebrations కొరకే వుంటే, గాంధీగారు చెప్పినవాటిలో ఏ ఒక్కవిషయాన్ని కూడా మనం ఆచరించలేనపుడు మరి అవి చేసీ, చేయనిది ఒకటే, చేసి ఏమంత లాభంవుండదు. మనం గాంధి centenary అంటున్నది చేస్తున్నపుడు వాటిని ఆచరించి corruption ను పోగొట్టి నిజాయితీగా వుండే ఒక ప్రభుత్వాన్ని ఇస్తుం దనేటట్లు మన ప్రభుత్వం చేయగలిగితే అది అన్నిటికన్నా మనం గాంధీగారికి అర్పించేదానిలో ముఖ్యమైనది అని మనవిచేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు మిమ్మల్ని అభినందిస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం చాలా విషయాలను తెల్పినమాట వాస్తవమే. గవర్నర్ ప్రసంగం అంటే మనకు సాంప్రదాయం ఏవిధంగా వున్నప్పటికిన్నీ Parliamentary ప్రజా స్వామ్యంలో గవర్నర్ గారి ప్రసంగంద్వారా ప్రభుత్వం ఆ సంవత్సరకాలానికి సంబంధించినటువంటి తమ మూలసూత్రాలపై విధానాన్ని గత సంవత్సరం, లేదా అంతకు పూర్వపు సంవత్సరాల అనుభవాన్ని క్రోడీకరించుకొని విధానంలో, పరిపాలనలో వచ్చినటువంటి మంచి చెడులను గమనించి దానినుంచి నేర్చుకో వలసిన గుణపాఠాలు గురించి తెలుపుతూ యికముందు సంవత్సరం ప్రత్యేక మైనటువంటి విషయాలలో అనుసరించవలసినటువంటి మార్పుల నూతన దృక్ప థాన్ని, అప్పటి పరిస్థితులకు సరిపోయినటువంటి క్రొత్త పద్ధతిని, క్రొత్త వెలుతు రును ప్రసరింపజేయడానికి ఉపయోగించవలసినటువంటి పద్ధతిలో గవర్నరుగారి ప్రసంగం వుంటుందనిచెప్పి Parliamentary ప్రజాస్వామ్యంలో మనం చూస్తున్నాం. మన రాష్ట్రంలో దురదృష్టవశాత్తు అది ప్రతి సంవత్సరం ఒకవిధమైనటువంటి review గా పరిపాలనకు సంబంధించిన అంశాలను, సమస్యలను చూపించే విధంగా తీసుకువచ్చారేకాని, గవర్నర్ గారి ప్రసంగంద్వారా ప్రభుత్వం ఒక ముఖ్యమైనటువంటి, model గా వేసేటటువంటి విధంగా ముఖ్యమైన సమస్య లను ప్రజానీకాన్ని ఆకర్షించే పద్ధతిలో ప్రయత్నించుచున్నట్లుగానే ఏ మార్పులూ లేకుండా సర్వసాధారణమైనటువంటి సాంప్రదాయసిద్ధంగా వున్నటువంటి ఫక్కీ లోనే నడిచేటటువంటి పద్ధతిలో గవర్నరుగారి ప్రసంగం జరిగినందుకు చాలా విచారపడుతున్నాను. గవర్నరుగారు ఎవరిచేతనియమించబడ్డారో, గవర్నరు గారు ఏ ప్రభుత్వానికి ప్రతినిధిగా మనరాష్ట్రంలో వున్నారో వారి విధానాలే గవర్నర్ గారి విధానాలుగా భావించవలసివస్తున్నది. ఈ పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం కనుక రాష్ట్రప్రభుత్వంతో తమకుగల సంబంధాన్ని గవర్నరుగారు చెసినటువంటి ప్రసంగంయొక్క పద్ధతిలోనే అర్థంచేసుకోమని మమ్ములను కోరి నట్లయితే కేంద్రప్రభుత్వంయొక్క పద్ధతికూడా అదేనని, కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి చూపించే మార్గదర్శకత్వం యిదేనని, ఇవన్నీకూడా దురదృష్ట కరంగా వున్నాయని చెప్పకతప్పదు. అధ్యక్షా నేను సమయం ఎక్కువ తీసుకో కుండా ఒక్క రెండు సమస్యలపైననే కేంద్రీకరించి సెలవుతీసుకుంటాను. మొదలు ఆంధ్రా తెలంగాణా సమస్య ప్రస క్తి వచ్చిందికాబట్టి ఎక్కువ వివరాల లోకి పోకుండానే దానినిగురించి మా అభిప్రాయాన్ని మనవిచేయక తప్పదు. ఈ ఆంధ్రా తెలంగాణా సమస్య ఈనాడు శాసనసభలో కొంతమంది వ్యక్తుల ద్వారా ప్రశ్నలద్వారా వచ్చినప్పటికిన్నీ ఈనాడు యిది శాసనసభకిది ఒక ప్రధాన

సమస్యగా సభ్యులు అభిప్రాయాన్ని వెలిబుచ్చడం జరుగుతున్నది. నిజంగా యిలాంటి పరిస్థితికి అవకాశం, అవసరం వచ్చి వుండేది కాదు. ఈ పరిస్థితి మన రాష్ట్రానికి, దేశానికి రావలసినదికాదు అనవసరమైనదికాదు. ఆంధ్రా తెలంగాణా సంలీనమవడానికి, ఆంధ్ర దేశంలోవున్న ముక్కోటి ప్రజలుకూడా సమైక్యమై తమ యొక్క సమస్యలను తామే పరిష్కారం చేసుకోడానికి, ఆ సమస్యల పరిష్కార మార్గంలో, ఆగమనంలో వచ్చిన సమస్యలను, అడ్డులను అందరూ ఐక్యంగా భుజంతోభుజం కలిసి ఎదిరిస్తూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కొరకు గావ్యాప్తంగా దేశంలో భాగస్వాములుగా సంలీనమై జాతీయైక్యతతో ముందుకు పోవలసిన ఈ సమయంలో అటువంటి సమస్యలను మనం అన్వయించుకొని, అర్థం చేసుకొని ప్రవర్తించాలి వాటినన్నింటిని అన్వయించుకొని, అర్థం చేసుకొంటూ మన అభివృద్ధిని, పునర్నిర్మాణాన్ని చేసుకుందామని కాశ్మీరులో ఏర్పాటు చేసుకొన్న మహాసభ నిర్ణయాలను ఆలోచించుకొని, మనం చేసుకోవలసినటువంటి అవస్థలో, పరిస్థితిలో ఈలాంటి సమస్య ఆంధ్ర తెలంగాణా సమస్యలు మన రాష్ట్ర శాసన సభలో భిన్న స్వరాలతో రావడం నిజంగా దురదృష్టకరమని, శోచనీయమని నేను భావిస్తున్నాను. వాస్తవంగా ఈ సమస్య వచ్చినపుడు దానిని ఏ మాత్రం కూడా కప్పి పుచ్చడం ధర్మం కాదని నేను ఆ విషయమై మనవిచేస్తున్నాను. గత 12 సంవత్సరాల నుంచీ, ఆంధ్రా తెలంగాణాలు సంలీనమై ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత వచ్చిన సమస్యలేమిటి? Gentlemen's agreements అని జరిగి అపుడు ఆంధ్ర తెలంగాణాలకు సంబంధించిన మంత్రులు పెద్ద మనుష్యులందరూ కూడా కూర్చొని "ప్రత్యేక తెలంగాణా న్యాయం కాదు. తెలుగు మాట్లాడే ఆంధ్ర ప్రజలందరూ కూడా సమైక్యమై ఈవిధంగా ఆంధ్ర జాతి ఐక్యమై యావద్భారత దేశంలో తమ యొక్క పాత్రను సముచితంగా నిర్వహించాలనే, ఇటువంటి సిద్ధాంతంపైన ఐక్యమైనప్పుడు అటువంటి బాధ్యతను, ఆ gentlemen's agreement లో వున్నటువంటి ముఖ్యమైన అంశాలను ఆచరణలో పెట్టే బాధ్యత ప్రభుత్వం నిర్వహించవలసినటువంటి అవసరం వున్నప్పుడు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, గత కొన్ని సంవత్సరాలలోనే బ్రహ్మానందరెడ్డిగారు 80 కోట్ల రూపాయల బకాయిలను చూపించినారు. ఇదివరకు 25 కోట్లు యిచ్చినామంటున్నారు. ఆ 80 కోట్లూ కాకుండా ఇంకా 30, 40 కోట్లు రావలసి వున్నాయని కూడా తెలంగాణా లెక్కలు చూసి అంటే అందులో ఏమీ అతిశయోక్తి లేదు అందులో వాస్తవం వుంది. దానిని గురించి చర్చించవలసిన అవసరం మాత్రం వుంది. అదే విధంగా ఉద్యోగుల విషయాలు వచ్చినప్పుడు కూడా మనం చాలా బాధ్యతను కాస్తావదులుకోకుండా బాధ్యతతో నిర్వహించవలసినటువంటి అధికారులు, మంత్రులు గురుతరమైన బాధ్యతలకు నిర్వహించవలసివుంది. వాటిని నిర్వహించే సందర్భంలో పరిపాలనా బాధ్యతలను, rules & regulations ఆ నిబంధనలను మరచిపోయి, ఇతరత్రా అన్య అభిప్రాయాలకు అవకాశం యిస్తూ వాటికి లొంగుతూ ఈ విధంగా తెలంగాణా ఉద్యోగులకు క్రమక్రమంగా 10, 20, 50, నూరు, 150. రెండువేల వరకూ అన్యాయం చేస్తూ పేరుకొని పోయిన తరువాత ఏదో ఒక సమస్యగా తయారై

ముంచుకు వచ్చిన తరువాత ఏమి చేయమంటారు, ఈవిధంగా తెచ్చే స్తే ప్రయోజనం ఏముంది? అని చెప్పడం, యిది మర్యాదగా వుండదు, బాగుండదు, ఇప్పుడు దానిని గురించి చర్చించి పరిష్కారం చేసుకుందామని యిప్పుడు పూనుకోవడం అంతధర్మం కాదు. కాని విషయాన్ని ఏ పరిస్థితిలో కూడా కప్పిపుచ్చడానికి వీలులేదు. అధ్యక్షా చాలా త్వరగా నే నిన్న ముఖ్య మంత్రిగారు ఈ విషయమై ఒక సమావేశం ఏర్పాటు చేసినారు, సంతోషమే. అందులో మా అభిప్రాయాలను తెలియజేశాము. ఇంకొకసారి ఆ సమావేశం ఏర్పాటుచేసి ఈ సమస్యను సంపూర్ణంగా చర్చిస్తామని వాగ్దానం చేసినారు. అందుకొరకు కూడా మా సంతోషాన్ని తెల్పుతున్నాము. కాని ఆ సమావేశం తరువాత ఈ ఆర్థిక సమస్య గురించి ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చి ఏదో ఒక పద్ధతిలో పరిష్కారం చేస్తామని చెప్పి, ఈ శాసనసభలో ప్రకటన చేస్తే వారు చేసే ప్రకటనను నాబోటివాడము, అటుపక్కవారం బలపరుస్తూ మాట్లాడడానికి అవకాశం కలిగే విధంగా వుంటే, అందరం కూడా ఒకే అభిప్రాయంతో ఈ శాసనసభలో, ఈ ఆంధ్ర తెలంగాణా సమస్యలన్నీ పరిష్కారం చేసుకొంటున్నాము. వచ్చే 5 సంవత్సరాలలో క్రమానుగతంగా సంలీనమైపోయి emotional integration కూడా సంపూర్ణంగా అవుతుందని చెప్పుకునే పద్ధతిలో వుండాలని మాత్రం కోరుతూ శాసనసభలో అటువంటి కార్యక్రమానికి ఇటువంటి సమస్యల పరిష్కారానికి మా శక్తివంచన లేకుండా తోడ్పడతామని చెప్పి హామీ యిస్తూ నేను ఆ సమస్యను అక్కడికి వదలి పెడుతున్నాను.

తరువాత అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో ఉన్న అనేక విషయాల లోకి ఇప్పుడు పోవడానికి సమయం లేకపోయినప్పటికి, ఒకే ఒక విషయాన్ని యీ సందర్భంలో మీదృష్టికి తెస్తున్నాను. అది law and order. యీ రోజు చర్చలలో కూడా ఈ law and order చాలా ముఖ్యమైన సమస్యగా వస్తున్నది. దానిపైన మా అభిప్రాయాలు చెప్పడం కూడా చాలా అవసరం. యీ law and order గురించి చర్చించేటప్పుడు, మనము ఎక్కడ ఉన్నాము, మన law ఏ విధంగా ఉంది, order ఏ విధంగా ఉంది. యీ law and order ను స్థాపించ డానికి, పరిరక్షించడానికి మనము తీసుకొన్నటువంటి చర్యలు ఏమిటి, మన యంత్రాంగము ఏ విధంగా ఉన్నది. ఆ యంత్రాంగము ఏ విధంగా పనిచేస్తున్నది యంత్రాంగంలో వచ్చిన జాడ్యాలు, జబ్బులు ఏమైనా ఉన్నాయా, ఈ యంత్రాంగాన్ని సవరించడానికి, సంస్కరణలు చేయడానికి, అభివృద్ధి చేయడానికి అవకాశాలు అవసరాలు ఏమైనా ఉన్నాయా, యీ law and order ను maintain చేసే యంత్రాంగం ఏమిటి? దాని యొక్క సాధకబాధకాలు, అభివృద్ధి చేయవలసిన అవసరాలు కూడా ప్రభుత్వం వారు దృష్టిలో పెట్టుకొని, గవర్నరు గారి అడ్రసులో తీసుకొనివచ్చి ఉండినట్లయితే, మేము అంతాకూడా సంతోషించే వాళ్ళము law and order చెడిపోతున్నది. సంఘ విద్రోహ శక్తులు శ్రీకాకుళంలో ప్రారంభించారు. ఇంకా ఇతర జిల్లాలలో ప్రారంభించబోతున్నారు. వాటన్నింటిని అణచివేసి,

ఉక్కుపాదాల క్రింద నులిపి పారేసి, చించిపారేసి మేము ఈ దేశంలో law and order కాపాడుతాము అనే ధీమాతో చెప్పుకొనే పద్ధతిలో వున్నది గాని, ఈ law and order ఏమిటి; ఈ law and order కు సంబంధించిన సమస్యలు ఏమిటి, వాటిని పరిష్కరిస్తున్న రీతి ఏమిటి? దానిని అభివృద్ధిచేయడానికి శాసన సభ్యుల యొక్క, ప్రజాస్వామ్యంలోవున్న శక్తులయొక్క సహకారము ఏ విధంగా వుండాలి అనే సమస్యలు పరిష్కరించేటటువంటి ప్రయత్నం గవర్నరుగారు చేశారా అంటే గవర్నరుగారు అంత బాధ్యతగా, ఆ సమస్యలయొక్క లోతుపాతులను పరిశీలించే అవసరంకూడా చూడకపోవడం మనదేశంయొక్క, మన రాష్ట్రంయొక్క దురదృష్టమని నేను మనవిచేస్తున్నాను. Law and order కు ప్రమాదాలు లేవా. Law and order కు తమ చేతుల్లో తీసుకొని విచ్చలవిడిగా ఇష్టంవచ్చినట్లు ఈ దేశంలో పరిపాలన చేద్దామని లేక ఇంకొక ప్రచారము చేద్దామని, లేక ఇంకొక ఉద్యమాన్ని లేవదీద్దామనే శక్తులు లేవా! తప్పకుండా వున్నాయి, కన్పడుతూ వున్నాయి, పత్రికలలో చూస్తున్నాము. అక్కడకూడ వింటున్నాము. కొన్ని సందర్భాలలో కళ్లారకూడా చూడడంకూడా జరుగుతున్నది. కానిఈసమస్యల పరిష్కారం ఏమిటి. ప్రజాస్వామ్యాన్ని సంపూర్ణంగా మనము విశ్వాసంలోకి తీసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థపైన సంపూర్ణంగా మనసుకు లగ్నంచేసి ప్రజాస్వామ పద్ధతిలో ఈ rule of law ను ఈ దేశంలో తప్పకుండా ఆచరిస్తాము, ఈ rule of law ను అందరు గౌరవించేటట్లు చేస్తాము అనేటటువంటి చిత్తశుద్ధితో, వజ్ర సంకల్పంతో అన్ని పార్టీలు, ముఖ్యంగా ప్రధాన బాధ్యత వహించవలసినటువంటి Ruling Party, ఆ కార్యక్రమాన్ని చేపట్టి ఆదర్శవంతంగా నిలబడి దానికి సంబంధించినటువంటి సాధకబాధకాలు ముందుపెట్టి. అందుకు ప్రతిపక్షాల సహకారాన్ని కూడా అర్థిస్తూ, ఆశిస్తూ, ఆది ఆచరణలో పెడుతూ ముందుకుపోయినట్లయితే తప్పనిసరిగా నేమీకు వాగ్దానం చేస్తున్నాను, ఈ దేశములో law and order ప్రమాదము లేకుండా rule of law కు ఏ మాత్రం భిన్నంగా లేకుండా, ఈ దేశము తప్పనిసరిగా, అటు అధికార పక్షము, ఇటు ప్రతి పక్షము, ఎవరు ఎక్కడ కూర్చొన్నప్పటికి, ప్రజాస్వామ్య పద్ధతిలో పురోగమనం చెందడానికి వీలుంటుంది. ఏ శక్తులు గాని ఈ దేశములో కాదుకదా, ప్రపంచంలో ఎక్కడ కూడా మనదేశానికి అప్రతిష్ట, అవాంతరాలు కలిగించడానికి వీలులేదు. అలాంటి అవకాశాలు వస్తే అందరము కూడా కలిసి ఎదిరించి, ఓడించి, ప్రజాస్వామ్యాన్ని సుస్థిరం చేయడానికి తయారుగా ఉన్నాము. కాని ఈ దేశములో ప్రజాస్వామ్యం అంటే ఏమిటి, rule of law అంటే ఏమిటి, దాన్ని ఆచరించడానికి వచ్చే గురుతర బాధ్యతలు ఎవరిపైన ఉన్నాయో వారు ఈ సమస్యలు కూలంకషంగా చర్చించి బాధ్యతా పూర్వకంగా పరిశీలన చేసి కూర్చోడానికి తయారుగా లేరు. అందుకొరకు law and order గురించి బాధ్యతగా మాట్లాడే వాళ్లము చెప్పడానికి కూడా తయారుగా లేము. పరిపాలనా వ్యవస్థ ఉన్నది. అధ్యక్షా మనము కొన్ని inherit చేసినాము గత వంద సంవత్సరాల జాతీయ ఉద్యమ మనండి లేకపోతె గత 25 సంవత్సరాల జాతీయ పరిపాలన అనండి. ఈ పరిణామాల వల్ల కొన్ని మార్పులు వచ్చాయి. ఈ విదేశ సామ్రాజ్యవాదుల

యొక్క సంకెళ్లు పోవడం. విదేశ అవశేషాలు కొంత కొంత అక్కడక్కడ పోయినట్లు కన్పడడం. స్వదేశంలో ఉన్నటువంటి feudal భూస్వామ్య శక్తులు ఉన్నాయి. మనము సామ్రాజ్యవాదులు పోగానె భారతీయుల పరిపాలన సాగించుకొందాము అనేటటువంటి అంతటి బాధ్యతారహితమైన అంతటి simplified పద్ధతిలో మనము త్యాగాలు చేయలేదు. సామ్రాజ్యానికి మొదలే, స్వాతంత్ర్య పోరాటం సాగించే సందర్భంలోనే feudal విధానం పోవాలి, ప్రజల యొక్క శ్రమ శక్తులు దోచుకొని ఈ పరాన్నజీవులుగా బ్రతికేటటువంటి, దేశానికి అరిష్టంగా ఉండేటటువంటి భూస్వామ్యపీఠాలు తొలగిపోయి ప్రజలకు సంపూర్ణమైన స్వేచ్ఛ వికాసాలు కలిగే అవకాశాలు వచ్చి, ప్రజాస్వామ్యం ముందుకు పోయే పరిస్థితి రావాలి అని ఉద్దేశం, అటువంటప్పుడు ఆర్థిక విధానం ఏ విధంగా ఉండాలో ఆ ప్రజలే నిర్ణయం చేసుకొనే అవకాశాలు వాళ్ల చేతిలోకి ఇవ్వమని మనకు ఉన్నటువంటి సిద్ధాంతము. తీర్మానాలు, ఆచరణలు, చర్చల యొక్క కుప్పలు కుప్పలుగా ఉన్న కట్టలు ఇవన్నీ మనము మరచిపోదామా ! మన పెద్దలు మనకు చెప్పలేదా ! చరిత్రలో చూడలేదా, మనమే స్వయంగా జైలులో అనుభవించి, జీర్ణం చేసుకొని, త్యాగము చేసి, అనేక శపథాలు చేసుకొని కంకణం కట్టుకోలేదా? ఏమైనాయి అవన్నీ ? ఇప్పటికీ మనము పరిపాలన చేసేటప్పుడు, మన ప్రభుత్వానికి అనేక అవయవాలు ఉన్నాయి. రెవిన్యూ పరిపాలనకు Revenue Board పెట్టాము. మిగతా అంశాలకు అనేక అవయవాలు పెట్టాము. Law and order ను రక్షించడానికిPolice Department పెట్టాము. సామ్రాజ్య వాదుల కాలములో, feudal వ్యవస్థకాలములో ఉన్నటువంటి పోలీసు డిపార్టుమెంటుకు, వాళ్ల మనస్సులో ఉండే మనస్తత్వానికి, ఈ నాటి మనస్తత్వానికి వచ్చిన మార్పు ఏమిటి? ఇప్పుడు Inspector General of Police గాని లేక D. I. G. గాని లేక జిల్లా స్థాయిలో ఉండే యంత్రం అంతా ఇది ప్రజాస్వామ్య పరిపాలన, మేము ప్రజలకు సేవకులము, ప్రజల ఉద్యమాలను రక్షించి ప్రజల అవసరాలు తీర్చి ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను భంగపరచడానికి ఎవరయినా సంఘ వ్యతిరేక శక్తులు వస్తే, దుర్మార్గులు వస్తే వారిని అరికట్టి ప్రజాస్వామ్యాన్ని రక్షించవలసిన బాధ్యత మా పైన ఉన్నది అనేటటువంటి తెలివి తేటలు కలిగినటువంటి వారు ఎవరైనా ఒక్కరైనా ఉన్నారా? ఎక్కడైనా ఉన్నారా? ఇప్పుడే మా మిత్రులు లక్ష్మీనరసింహారావుగారు చెప్పారు, అపరిమితమైన లంచగొండి విధానము అపరిమితమైనటువంటి దుర్మార్గపు అలవాట్లు ఎక్కడైనా మూర్తీభవించి ఉన్నట్లయితే అది ఈ దేశములో Police Department లో తప్ప ఇంకొక Department లో అనడానికి వీలులేదు. అటువంటి కుంటుపడినటువంటి, పూర్తిగా పనికి రానటువంటి, పూర్తిగ ప్రజాస్వామ్య అవసరాలకు ఉపయోగ పడనటువంటి వంద సంవత్సరాల క్రిందటి కోటు చినిగిపోయి అతుకులతో అతుకుల బొంతగా తయారైనటువంటి ఒక కోటు మన Home Minister గారు వేసుకొని నేను పరిపాలన చేస్తాను democracy లో అంటె ఎక్కడి Fasion Home Minister గారిది ! కాబట్టి ఈ పద్ధతులలో ఈ సిద్ధాంతాలతో Police Department

ఉన్నంత వరకు ఈ దేశంలో ప్రజాస్వామ్యానికి రక్షణ లేదు. కాకపోతే, మరి సంఘ వ్యతిరేక శక్తులు ఎవరు? నేను దానిపైన స్పష్టంగా చెప్పదలచుకున్నాను. మాకు చాలా అనుభవం ఉన్నదని అనుకొంటున్నాము. కొంతమంది మిత్రులు గుర్తిస్తే సంతోషపడతాము.. ఇంకా కొంతమంది గుర్తించారో, గుర్తించకనో మా పైన అభాండాలు వేస్తే, చర్చించే సమస్యలు లెక్కలు తేల్చుకొని సమాధానాలు చెప్పడానికి కూడా తయారుగా ఉన్నాము. ప్రజాస్వామ్యంలో ఈ శాంతి భద్రతలు రక్షించే పద్ధతులు ఏమిటి? సంఘ వ్యతిరేక శక్తులు అంటే ఈ దేశంలో ఇప్పుడు పరిపాలన చేస్తున్నటువంటి భూస్వామ్య వర్గమే కాదు, వారి అనుచరులుగా ఉంటూ, లేక మిత్రులుగా ఉండేటటువంటి ఇతర వ్యాపారవర్గాలే గాని లేక వారందరి సహకారముతో పరిపాలన చేస్తాము అనేటటువంటి కాంగ్రెస్ పార్టీ నే గాని ఈ నాడు ప్రధానంగా పరిపాలనచేసేటప్పుడు, ఇది భూస్వామ్య విధానానికి సహాయపడుతున్నది. పెట్టుబడిదారీ విధానానికి సహాయపడుతున్నది. తమ అవసరాలను పూర్తి చేసుకోడానికి, తమ యంత్రాంగాన్ని వినియోగిస్తున్నారు. పోలీసునుకూడా వినియోగిస్తున్నారు. అని మాకు సంపూర్ణమైన నమ్మకం ఉన్నది. ఆచరణలో చూస్తున్నాము. ఈ ప్రజాస్వామ్యంలో ఈ socialist వ్యవస్థలో ప్రతి సంవత్సరంలో లక్షలు. కోట్లు సంపద సృష్టిస్తున్నామే, పన్నులువేసి మనం సంపాదిస్తున్నామే, ఇతర దేశాలనుంచి కోటాను కోట్లు తెస్తున్నామే, దీనివల్ల వచ్చినటువంటి ఉత్పాదన శక్తి దీనివల్ల వచ్చినటువంటి ఆదనపు సృష్టి ఇదంతా కూడా అందరియొక్క సొమ్ము. ముఖ్యంగా కూలీలు, కార్మికుల యొక్క సొమ్ము, వాళ్లకు సరియైన పంపకము కావాలి, భూములు పంపకం కావాలి. సరియైన జీతాలు కావాలి, కరువు భత్యము పెరగాలి, ఈ సమస్యలన్నిటిమీద కూడా ఉద్యమాలు నిర్మించి పోరాడడం, ఇది ప్రజాస్వామ్య వాదుల కర్తవ్యం, మాకు పరమ కర్తవ్యం.,..... .....

(శ్రీ వి. బి. రాజు :—వారు చెప్పుతూ చెప్పుతూ దాటిపోయినారు. Has he been able to locate which are those unsocial elements?

Sri. Ch. Rajeswar Rao:—I will just locate. They are in front of me, —not in front of me —I am seeing them. ఈ పరిస్థితులలో ఉన్నప్పుడు, ఈ ప్రజాసామ్య ఉద్యమాలలో ముందుకుపోయే సందర్భాలలో గ్రామాలలో ఉండేటటువంటి వ్యతిరేక వర్గాలు, భూస్వామ్యవర్గాలు తమయొక్క రక్షణకొరకు పోలీసుబలగాలపైన ఆధారపడటానికి ప్రయత్నించేటప్పుడు పోలీసు బలగాలు సులభంగా భూస్వామ్య వర్గానికి, feudal వర్గాలకు, స్వార్థపరులకు ఉపయోగపడుతున్నాయి. ఇందులో ఒకటికాదు,వంచలు. వేలు ఉదాహరణలు చెప్పమంటే చెపుతాను. కాంగ్రెస్ పార్టీలో ఉన్న చాలామంది మిత్రులు యీ వాస్తవాన్ని గమనిస్తారని నాకు తెలుసు. కాని భూస్వామ్యవర్గాలని పేరు పెట్టకపోవచ్చును. కాని ఏవిధంగా అమ్ముడుపోతున్నారు. ఏ విధంగా లంచగొండితనానికి గురౌతున్నారు? రూల్ ఆఫ్ లా అన్నదిలేకుండా విచ్చలవిడిగా ఎవరికి సహాయం చేస్తున్నారు? రెచ్చగొడుతున్నారు. ఏవిధంగా ప్రజాస్వామ్యంలో ప్రజానీకంయొక్క జీవితాన్ని కలుషితం చేస్తున్నారో వారు చెబుతారు. ఇటువంటి పరిస్థితిలో పోలీసు ఉన్నప్పుడు—వీళ్లపైన కంట్రోలుచేసి,

వీరిపైన కొత్తదనం తీసుకువచ్చి, కొత్త పాలిష్ చేసి కొత్త పద్ధతిలో వారి రూపు రేఖలు మార్చి, వారు ప్రజాస్వామ్యానికి ఉపయోగపడే ప్రయత్నం ప్రభుత్వం చేయనపుడు–సంఘంలో ఉన్న అనేక శక్తులు ముందుకు వస్తాయి. ఏ శక్తులయితే ప్రజలయొక్క సమస్యలను పరిష్కారంచేసి, ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నిర్మాణంచేసి, ప్రజాస్వామ్య ఉద్యమంయొక్క అండతో బలంతో ఆర్థిక సమస్యలు పరిష్కారం చేయడానికి ముందుకు పోతాయో(అది ఏపార్టీ కానివ్వండి–కమ్యూనిస్టుపార్టీ అఫ్ ఇండియా కానివ్వండి,కమ్యూనిస్టు మార్క్సిస్టు కానివ్వండి, కమ్యూనిస్టుపార్టీ రివల్యూషనరీ కానివండి, కాంగ్రెసుపార్టీ కానివ్వండి. ఏ పార్టీవచ్చినప్పటికీ అటువంటి పరిస్థితులలో అటువంటి ప్రజా బలం మన వెంట ఉన్నప్పుడు ప్రజల సమస్యలు చిత్తశుద్ధితో తీసుకొని పనిచేస్తూ ఊరి ముందు, వారివెనుక వారి మధ్య ఉన్నప్పుడు ఎటువంటి పోలీసు రిప్రషన్ వచ్చినప్పటికిన్నీ దానిని అధిగమించి, ఎదిరించి, ధైర్యంగా జయం సాధించి ముందుకుపోయే అవకాశాలు ఉన్నవి. అది మన అనుభవంలో–మన దేశ చరిత్ర చెబుతున్నది. అటువంటి విషయంలో మనం భయపడవలసిన అవసరంలేదు. ఎపుడైతే మేమువ్యక్తులము; పార్టీలము; ప్రజాస్వామ్యము, ప్రజాస్వామ్యసంస్థలు, ప్రజాఉద్యమాలు అన్నవిషయాన్ని ప్రక్కకు పెట్టి మా మనస్సులలో ఉన్న కోపతాపాలకే ప్రాముఖ్యత ఇచ్చి మా మనస్సులో ఉన్న చిరకాల వాంఛలు యీ రోడటంలేదే–అనే గండరగోళంలోపడి అప్పటికప్పుడు స్వీయప్రభావంతో, సిద్ధాంతాలు సృష్టించుకొని పోరాటాలను ఉద్యమించినట్లయితే–ప్రజలను మైనస్ చేసి, ప్రజలను మరచిపోయి, కార్యక్రమాలకు పూనుకొంటే, వ్యక్తి తగాదాలకు ఇండివిడ్యువల్ టెర్రరిజానికి ఇండివిడ్యువల్ హింసావాదానికి దిగజారుతుంది. అపుడు ప్రజలు ప్రేక్షకులుగా దూరంగా ఉండి మాట్లాడుతారు;భాగాస్వాములుగా ఉండరు. అటువంటి ఇండివిడ్యువల్ టెర్రరిజంతో మనసత్వంతో నేను ఒక భూస్వామిని దెబ్బతీసినా, భూస్వామి యొక్క ఆస్థిని దెబ్బతీసినా, ఇంకా కోపం పెరిగి, భూస్వామిని చంపబోయినా లేక భూస్వామి నన్ను చంపటానికి ప్రయత్నం చేసినా–ఆ విషయం ప్రజలకు దూరముగా ప్రజాస్వామ్య ఉద్యమానికి దూరంగా ఉండి, ఎవరికీ పట్టని ఒక అగాధమైన ఘటనగా పరిణమిస్తుంది. అది ప్రజా ఉద్యమానికి తోడ్పడదు. కాబట్టి అటువంటి శక్తులు (అవి సంఘ వ్యతిరేక శక్తులు అనటానికి వీలులేదు గాని) మిస్‌గయిడెడ్ పేట్రియాట్స్, ఇండివిడ్యువల్ టెర్రరిస్ట్స్ చరిత్ర చెప్పిన గుణపాఠాలు మరచిపోయి, జాతీయ ఉద్యమంలో భగత్‌సింగ్‌లాంటి వారు చెప్పిన సిద్ధాంతాలను ఆచరణలను మరచిపోయి 60 సంవత్సరాలతర్వాత, మళ్లీ స్వంత కోపతాపాలకు ప్రాముఖ్యత ఇచ్చి పోరాటాలకు కార్యక్రమాలకు ఉద్యమిస్తే అదిచూసి మనం అయ్యోపాపం అనవలసిందేతప్ప–అది బ్రహ్మాండమైన విప్లవంగా మారుతుంది అని నేను అనుకోవటంలేదు. కాని, అట్లాంటి కార్యక్రమాలు జరిగితే,–లేక యీ కార్యక్రమాల పేరిట కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు దుర్మార్గులు దొంగతనం చేద్దామని లూటీలు చేద్దామని, దొమ్మీలు చేద్దామని అనుకొంటే.....నేను కొన్ని విషయాలు గ్రామాలలో చూశాను. అన్నగారు తనకు భాగం ఇవ్వలేదని తమ్ముడుగారు విప్లవసిద్ధాం

తంతో తుపాకి భుజంమీద పెట్టుకొని అన్నగారితో మాట్లాడిన విషయాలుకూడ నేను చూశాను. ఈ విధంగా ప్రజాసమస్యలకు, ప్రజాఉద్యమానికి సంబంధం లేకుండా కత్తులతో స్వీయప్రభావంతో కార్యరంగంలోకి దూకి పోరాడినవారు ఏ సిద్ధాంతం చెప్పుకొన్నా, ఏ అందమైన భూషణాలు వేసుకొన్నప్పటికీ — అవి చరిత్రలో నిలవలేవు; నిలవజాలవు. అయితే ఇవాళ అటువంటి శక్తులు ముసురుకున్నాయి. కాబట్టి అనుసంధి పొలిటికల్ మిస్ గయిడెడ్ పేట్రియేట్స్‌ను ఆసరాగా తీసుకొని స్వార్థపరులు, దొంగలు, లూటీలు చేసేవారు వేషాలు వేసుకొని వ్యక్తిగత హింసావాదానికి పూనుకొన్నారని ఇదంతా సంఘ విద్రోహశక్తులు చేస్తున్నారని — మనం గ్రామాలలో పోలీసు లను వదలిపెట్టి కాంగ్రెస్ పార్టీ నిర్మాణం బలహీనంగా ఉన్న ప్రాంతాలలో మార్క్సిస్ట్ పార్టీ కాని కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా కాని ఎరెవ్వరైనాగాని ఉన్న ప్రాంతాలలో "ఇక మనకు అవకాశం వచ్చింది; మన ఐ. జి. పి. గారు, మన హోమ్ మినిస్టర్ గారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినారు; తద్వారా ఇక సంఘ విద్రోహశక్తులను అణచి నాశనంచేసే పేరిట యీనాడు మన పార్టీని మళ్ళీ నిర్మాణం చేసుకోవచ్చును; మన సంబంధాలు పునరుద్ధరణ చేసుకోవచ్చును" అని చెప్పి మీరు అవకాశాలు ఇస్తే జరుగుతున్నది. నేను కళ్ళారా చూస్తున్నాను; వింటున్నాను. ఇవాళ జరిగింది ఏమిటంటే, భూస్వాములు బజారులలో దిగి నారు. అయితే ఇదివరకు వారిని ప్రజలు సంకెళ్లువేసే కట్టుబాట్లను పెట్టలేదు. కాని ప్రజాస్వామ్య సంకెళ్లు వారి మెడలకు పడిఉన్నాయి, తెలంగాణా పోరా టాల సాంప్రదాయ ఫలితంగా అనండి, లేక గత 15 సంవత్సరాల మీ ఘనమైన పరిపాలన ఫలితమే అనండి — తెలంగాణాలోనేకాదు; ఆంధ్రదేశం అంతటా భూస్వాములు బహిర్గతంగావచ్చి "మేము భూస్వాములము; మేము యీ జనాన్ని పాలించేవారము; మేము దేశముఖులము; నియంతలము" అని చెప్పుకొనే అవస్థ పోయింది. ప్రజాస్వామ్య పద్ధతులలో మాట్లాడవలసివస్తుందేమో; మాట తప్పుతుందేమో, అపశబ్దాలు వస్తాయేమో పొరపాటు చేస్తామేమో — అనే భయంలోకూడ వారు ఉండేవారు. అటువంటి పరిస్థితులలో ఉండే భూస్వాము లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంవల్ల యీనాడు చాలా గ్రామాలలో ముఖ్యంగా నల్లగొండజిల్లాలో విచ్చలవిడిగా బజార్లలోకి వచ్చి, పోలీసు సహాయం తీసుకొని సంఘ విద్రోహశక్తులను కూడ కొంతమందిని ఆసరాగా తీసుకొని తిరిగి తమ పార్టీని ఆర్గనైజ్ చేయటానికి కమ్యూనిస్టుపార్టీవారిని — ముఖ్యంగా మార్క్సిస్ట్ పార్టీవారిని పట్టుకొని హింసించి దెబ్బలుకొట్టి, కూర్చోబెట్టి "మీ పార్టీకి రాజీ నామా ఇయ్యి" అని అడుగుతున్నారు. రాజీనామా ఇస్తున్నారు. బలవం తంగా పట్టుకొనివచ్చి, రూములలో తాళంవేసి తంతాము కొడతామనిచెప్పి, తెల్లకాగితాలమీద రాజీనామా పెట్టిస్తే, రాజకీయాలు మారతాయా? కాంగ్రెస్ సిద్ధాంతం ఇదేనా? గాంధీగారు చెప్పిన హితబోధ ఇదేనా? అదేమీ జరగదు. తాత్కాలికంగా మీరు కొంత భయం కలిగించవచ్చును. భయోత్పాదన కలి గించ వచ్చును. కాని యీ పద్ధతులలో మనం యీ విధంగా భూస్వాముల ఆసరాతో, సంఘ వ్యతిరేకుల ఆసరాతో పోలీసులను కూడ ఖీగా వదలి..... ....

(శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—హింసించి రాజీనామా తీసుకొన్నంతమాత్రమున రాజీనామా ఇచ్చే ప్రబుద్ధులు యీ లోకంలో ఉంటారని నేను భావించను. అసలు ప్రజాస్వామ్యంమీద వారికి విశ్వాసం ఉండి, ప్రజలపైన వారికి విశ్వాసం ఉంటే అటువంటి భూతుకచర్యలు వారు చేసేవారుకాదు. అదంతా లేనిపోనివి చిత్రించి భూస్వాముల పేరిట వారు ఇవన్నీ చేయటం మంచిదికాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ సి పెంచ్. రాజేశ్వరరావు :—బ్రహ్మానంద రెడ్డిగారు పాదయాత్ర చేశారంటే నాకు సంతోషం అనిపించింది. ఎందుకు చేయవలసివచ్చిందో, ఏ కారణాలవల్ల పాదయాత్రచేసి ఏ సమస్యలు పరిష్కారం చేస్తామని వారు అనుకొన్నారో అది వారికి తెలుసు. కాని వారు పాదయాత్రచేసి సాధారణ ప్రజలతో సన్నిహిత సంబంధం ఏర్పాటుచేసుకొని "భక్తిప్రపత్తులు కలిగిఉండాలి; లా అండ్ ఆర్డర్ను మెయిన్టెయిన్ చేయాలి" అని సాధారణ మానవులను తన నోట చెప్పటానికి బయలుదేరారంటే అది నిజంగా ఉన్నతమైన ఆదర్శమని అనుకొన్నాను. కాని ఇది బ్రహ్మానంద రెడ్డిగారు సింబాలిక్గా చేసి పబ్లిక్ ఒపీనియన్ను ఒకవిధంగా ప్రభావితంచేసి "మా పార్టీ, మా పార్టీ నాయకులు, అనుచరులు, అందరు యీ పద్ధతిలో జనసామాన్యంలో ఇంటింటికి వెళ్ళి యీ గాంధీ సిద్ధాంతాలను సత్యం అహింస పద్ధతులను ప్రబోధింపజేస్తున్నారు; అర్థం అయ్యేట్లు చేస్తున్నారు, నూతన జీవితాన్ని పునరుజ్జీవనం చేస్తున్నారు" అని చెప్పుకొనే శక్తి బ్రహ్మానంద రెడ్డిగారికి లేదని మనవిచేస్తున్నాను. మీరు ఆవిధంగా చేస్తున్నారని అనుకొంటే పొరపాటు. ఆత్మవంచన చేసుకొనేవ్యక్తి బ్రహ్మానంద రెడ్డిగారు కాదని నేను అనుకొంటున్నాను. ఆత్మవంచన చేసుకోకూడదు. మీరు పదో సింబాలిక్గా వ్యవహరించారు. కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యంమీద విశ్వాసం కలిగినవారని మనవిచేస్తున్నాను. ఎవరైతే ఆ విశ్వాసాన్ని కోల్పోతారో వారికి మీరు ఇంత బ్రహ్మాండంగా అర్థాటం, అట్టహాసం చేయనక్కరలేదు. భూస్వామ్య వర్గాలను, అటువంటి ప్రజాస్వామ్యంమీద విశ్వాసంలేని వ్యక్తులను తప్పని సరిగా.....

(శ్రీ వి. బి. రాజు :—భూస్వామి—భూస్వామి—అని భూతాన్ని ఊరికే చిత్రిస్తే ఎట్లా? భూస్వామి అంటే—ఆ క్లాస్ ఎక్కడ ఉన్నది?

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—వారు అడిగిన ప్రశ్న-భూస్వామా, భూస్వామి తత్వమా అదికూడ మార్చాలి అన్నారు. ఎందుకంటే నేను కొన్ని ఊళ్లలో విన్నాను. If a small extent of land is only the consideration it is something. ఎంతసేపటికి భూస్వామి భూస్వామి అంటే-వారిలో ఉన్నారు, మాలో ఉన్నారు అందరిలో ఉన్నారు.

(శ్రీ సిపెంచ్. రాజేశ్వరరావు :—భూస్వామి మనస్తత్వము ప్రధానమైనటువంటిది మనదేశానికి వచ్చిన అరిష్టము. ఈ భూస్వామి మనస్తత్వముతోనే భూస్వాములు వందలువేలుగా, అడుగడున భూస్వామి యింటింట భూస్వామి ప్రతిచోట భూస్వామి అని నేను చెప్పడంలేదు. అంతటి simplify చేయడంలేదు. అంతకంటె బ్రహ్మాండమైన భూస్వాములు బసవరాజుగారికి ప్రేమ స్వరూపులు

కావచ్చు. భూస్వామ్య మనస్తత్వం బ్రహ్మాండమైన భూతం. భూస్వామ్య మనస్తత్వం దేశానికి ద్రోహం తలపెట్టే శత్రువు. భూస్వామ్య మనస్తత్వం ఈ కాలానికి ఎదురీదే తత్వం. అటువంటి భూస్వామ్యతత్వాన్ని నాశనంచేసు డానికి, కనీసం వ్యతిరేకించడానికి, దగ్గరకు రానీయకుండా దూరం ఉంచడానికి ఎంత ప్రయత్నంచేస్తే అంత మాకు మిత్రులు అవుతారు. (Interruption) ఎక్కడ ఉన్నారా? మీ మనస్సులలో మీ హృదయాలలో.....

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు):—చీఫ్ మినిస్టర్ గారు ఒక గ్రామానికి పాదయాత్ర వెళ్ళారు. ఆ గ్రామంలో కమ్యూనిస్టు కార్యకర్త 400 ఎకరాలు ఉన్న భూస్వామి. మిగతావారందరూ 4 ఎకరాలో, 10 ఎకరాలో ఉన్నవారు. అతనికి భూస్వామి మనస్తత్వం లేకుండా అతనిని అన్యాయంగా చంపించాలంటారా?

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—Example తీసి విచారణ చేస్తే అర్థంఅవుతుంది. విచారణ పెట్టమని చెపుతున్నారుగదా! ఎందుకు తమరు వెనకాముందు ఆడుతున్నారు?

(శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్‌నగర్):—రాజేశ్వరరావుగారు misguide చేయబడ్డారేమోనని నా ఉద్దేశ్యం. ఇంతకుముందు నాపేరు తీసుకొని ఎవరినో బంధించి రాజీనామాలు ఇప్పించి కాంగ్రెసులో చేర్చుకుంటున్నారని చెప్పినదానిలో సత్యం లేదు. ఎందుకంటె-ఇంతవరకు జిల్లా కాంగ్రెసుపక్షాన ఏ కమ్యూనిస్టుపార్టీ మెంబరు యొక్క రాజీనామాను మేము తీసుకోలేదు ఆమోదించలేదు. అంత క్రూర చర్యలకు పాల్పడేవారు అమాంతం మేము ఏదో మారినామని అంటే నమ్మే తెలివి తక్కువ వాళ్ళము కాము అని వారికి మనవి చేస్తున్నాము.

(శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—నమ్మక పోవడమే మంచిది. వారిని మేము నమ్మకూడదు. మమ్ములను వారు నమ్మకూడదు, నమ్మడానికి పరిస్థితులు యింకా మంచిగా పరిపక్వమైనవి రాలేదు. నేను ఆ విషయంలో వాసుదేవరావు గారితో ఏకీభవిస్తున్నాను. వాసుదేవరావు గారు యిక్కడ చెప్పిన విషయాలు మేము నమ్మి అక్కడికి వెళ్ళి చూచేటప్పటికి అనేక విషయాలు, చాలా సూక్ష్మ దృష్టిలో పరిశీలన చేసిన తరువాత కనబడ్డ విషయాలను మనవి చేసినాను, వాసుదేవరావు గారు చేసినారని, వ్యక్తిగతంగా వారికి సంబంధం ఉన్నదని నేను చెప్పలేదు. కాని భూస్వామి మనస్తత్వంతో కమ్యూనిస్టు పార్టికి చెందిన కార్యకర్తలను బలవంతంగా రాజీనామాలు పెట్టించి, రాజీనామాలు పెట్టడమే కాదు. మిమ్ములను మేము నమ్ముము, ఎంతవరకైతే కళ్ళలు పుచ్చుకొని మీతోటి కార్యకర్తలు, comrades అయినటువంటి వారిపైన దాడిచేసి వాళ్ల కాళ్ళు విరుగ గొట్టారో అంతవరకు మిమ్ములను నమ్ముము అని వారిని భయపెట్టి వెంట పడితే విధిలేకుండా కళ్ళలు పుచ్చుకొని తమతోటి మిత్రులను కొట్టిన ఘటనలు ఉన్నాయి. అ విధంగా కొట్టడంలోనే ఒక మనిషి మరణించడమనేది కూడ నాకు తెలుసు. ఈ thought control, ఒక పార్టికి సంబంధించిన వాడిని convert చేసుకొని తమ పార్టికి ఉపయోగించుకొనే కార్యక్రమం, ఫాసిస్ట్ పద్ధతులలో, వాటిని పూర్తిగా thought control చేసి, చేతిలో కళ్ళు యిచ్చి

మీ మిత్రుడిని చంపు, యిప్పుడు చంపితేనే బాగా ఉంటుందనే దుండగ పద్ధతులు, యివి సర్వత్రా కాంగ్రెస్ వారు చేస్తున్నారు అని generalise చేయడం నాకు అవసరం లేదు. కొన్ని ఘటనలు జరుగుతున్నాయి. గవర్నరుగారు శాంతి భద్రతలను రక్షించడానికి నా ప్రభుత్వం నడుం కట్టిందని చెప్పేదానికి బెనక ఈ పద్ధతులు కూడ యిమిడి ఉన్నందుకు ఈ ప్రభుత్వాన్ని, గవర్నరుగారి ఉపన్యాసాన్ని నేను గర్హిస్తున్నాను. ఈ పద్ధతులు ఎక్కడెక్కడ ఉన్నాయో, ఏ విధంగా ఉన్నాయో వాటిని పరిశీలనకి తీసి పీకి పారేసి దానిస్థానే ప్రజాస్వామ్య పద్ధతులలో public opinion mobilise చేసి, public opinion తో సంబంధాలు పెట్టుకొని. ఎవరైనా హింసా వాదం, దుర్మార్గులు చేస్తూవుంటే దానిని ప్రజలకు అర్థం చేయించే అనేక పద్ధతులు ప్రజాస్వామ్యంలో ఉన్నాయి. వాటిని అనుసరించితే, వ్యక్తిగత హింసా వాదులు, సంఘ విద్రోహ వ్యక్తులు పేరుపడి పోతారు, ప్రజలు వాళ్ళను పేరు చేస్తారని మనవి చేస్తున్నాను. ఈ పద్ధతిలో కాంగ్రెసుపార్టి మారాలని, మారకపోతే-అప్పుడు సైజాం వ్యతిరేక పోరాటం ప్రారంభమయ్యే రోజులలో యిటు భూస్వాములు అటు ప్రజాస్వామ్య వాదులు కంకణం కట్టుకొని ఏవిధంగా ఢీ అంటే ఢీ అని పోరాటానికి తయారైనారో అంతటి పరిస్థితులు యివ్వడే వచ్చినాయని, నాసింహావలోకనం కాదు. అసలు ప్రజలు యిప్పుడు ఆ విధంగా లేరు. ఆనాటి మనస్తత్వంతో లేరు ఉన్నతమైన మనస్తత్వంతో స్వరాజ్యం సంపాదించుకొన్నాము నే మనస్తత్వంతో, ఆర్థికాభివృద్ధిని సాధిస్తామనే మనస్తత్వంతో పెట్టుబడి దారీ విధానాన్ని తొలగించి దానిస్థానే ప్రజలకు అన్ని హక్కులు వచ్చే socialistic పద్ధతిలో పురోగమిస్తామనే ఆలోచనతో పౌరసత్వహక్కులు ఎవరైనా లాక్కుంటే వారిచేతినుంచి తిరిగి లాక్కుని పౌరసత్వ హక్కులు కాపాడు కుందామనే ధీమాతో ఉన్నారు. ఆటువంటి enlightened people మనకు ఉన్నారు కాబట్టి నాకు భయంలేదు. కాని పోలీసులు ఈ పద్ధతిలో చేస్తే, పోలీసు నిర్వహణలో మార్పురాకపోతే, imperialist ఫ్యూడల్ వ్యవస్థతో కూడుకొన్నటువంటి పద్ధతిలోనే ఆలోచనలోనే ఉన్నట్లయితే అటువంటి పోలీసు వ్యవస్థకు వ్యతిరేకంగా Rule of Law కు విలువ యివ్వనటువంటి ప్రభుత్వ యంత్రాంగానికి వ్యతిరేకంగా పౌరసత్వాలకు, ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రజాస్వామ్య వాదులమంతా కలిసి, దేశభక్తుల మంతా కలిసి మిమ్ములకును సరైన మార్గానికి తేవలసి వస్తుందని, అటువంటి కార్యక్రమానికి మేము భాగస్వాములమని, తప్పని సరిగా అది సాధిస్తామని హెచ్చరిస్తూ శెలవు తీసికొంటున్నాను.

(Mr. Speaker in the Chair)

(శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం) :— అధ్యక్షా, గవర్నరు గారు ప్రవేశపెట్టిన విషయాలను సంతోషంగా స్వీకరిస్తూ యిందులో కొన్ని విషయాలు చెప్పతలచుకొన్నాను. సాధారణంగా కాలం వ్యతిరేకమై ఒక ప్రాంతం ఒకచోటు అని కాకుండా యావత్తు ఆంధ్ర ప్రదేశానికి పెద్ద కష్టమైన కరువు వచ్చినది. ఈ సందర్భంలో ప్రతివాళ్లు వచ్చిన కరువుకు valueకట్టి అక్కడ కరువును నివారణ చేయాలని చెప్పడం ఎంతవరకు సమంజసం? ఏ ప్రభుత్వమైనా, ఏ పార్టీ అయినా అధికారంలో ఉంటే ఆ చెప్పిన మాటలను

అమలు జరపగలమా అని ఒకసారి ఆత్మ పరీక్ష చేసుకొన్నట్లయితే ఈ నాడు ప్రభుత్వం వచ్చిన కరువును యావత్తు ఆంధ్రదేశంలో నిజంగా, తల్లివలె ఆప్త బాంధవునివలె ఆదుకొని మంచిని చేసినది. ఏదైనా మంచిపనిచేస్తే మంచిని చేశావయ్యా అని, ఒక సభా స్థలంలోగాని, పెద్దమనుష్యులు నలుగురు కూర్చున్న చోటుగాని, ప్రబోధించేటటువంటిది ఎందుకు ఈ రాష్ట్రంలో లోపించిందో నాకు బోధపడడంలేదు. ఒకచోట కష్టం కలిగితే ఆ కష్టాన్ని నివారణ చేయగలరు. యావత్తు ఆంధ్ర దేశంలో వచ్చిన కరువును ఎంతటి ధైర్య సాహసాలతో, ఎంతటి భక్తి శ్రద్ధలతో, ఊరికే ఉపన్యాసాలలో కాకుండా, కేవలం కట్టు కథలలో కాకుండా ఆత్మ విశ్వాసంతో ఆచరించినటువంటి ఈ ప్రభుత్వాన్ని అభినందించినటువంటి ఒక సంఘటన, ఒక విషయం చెప్పకపోవడం చాల విచారకరం. ధరలు తగ్గాలి. ఎట్లా? నినాదానికి ధరలు తగ్గుతాయా? ధరలు తగ్గడానికి ఏ సూత్రాన్ని అమలు జరపాలి? ఏ సూత్రంద్వారా ధరలు తగ్గుతాయి అని ఒక విధానాన్ని ఆచరణలోపెట్టి దాని ఫలితాలు ఏమిటి అనేది చూడాలి. ఈ వేళ దేశంలో ఎక్కడ, ప్రజలకు ఏ వస్తువు దొరకక కష్టం వస్తున్నదో ప్రభుత్వంముందుగానే భద్రపరచి, చిన్నచిన్న గ్రామాలలో డిపోలుపెట్టి వారికి కావలసిన విధంగా సహాయపడినప్పుడు ధరలు వాటంతట అవేతగ్గుతాయి. ఇవాళ ప్రభుత్వం యిచ్చే బియ్యానికంటే పైన అమ్మేవారు తక్కువ ధరకు యివ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క పైస ధర పెరిగినప్పుడు యీ ప్రభుత్వం ఏమీ చాతగానిది అని వెయ్యి నోళ్లతో చెప్పేవారు ప్రభుత్వం ఏదయినా మంచి పని చేసినప్పుడు హర్షించడానికి అభ్యంతరం ఏమిటో తెలియడం లేదు. వారు చేసిన మంచిని ఎందుకు ఉదాహరణగా చెప్పరు? అందరం కలిసి యీ ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించవలసివున్నది; అందరం సోదరులం: అందువలన, ఏ కాస్త మంచి జరిగినా కూడా దానిని ఉదాహరణగా ఎందుకు చెప్పరు? ఏ కార్యక్రమంలో నైనా, తాత్కాలికార్థవలన చిన్న లోపమేమైనా జరిగినప్పుడు దానిని సరిదిద్దడానికి ప్రయత్నించడం, అందుకు సహకరించడం మంచిదా! లేక దానిని విమర్శిస్తూ వుండడమే మంచిదా? ఇది మనం ఆలోచించవలసివున్నది. యావత్తు రాష్ట్రం లోను, అన్ని జిల్లాలలోను కూడా కరువుకు సంబంధించి-ఒక్క అణా కూడా పని లేని వేద ప్రజలకు పనులు కల్పించడానికిగాను అనేక కార్యక్రమాలను చేపట్టి, ప్రభుత్వం అనేకకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చేస్తున్నది. చాలా సంతోషం. వారికి లక్షణంగా బియ్యం దొరుకుతున్నాయి. తెచ్చుకున్న పావులా డబ్బులతో జీవనం చేయడానికి సదుపాయం కలుగుతున్నది. అలాగే అనేకచోట్ల త్రాగే నీటిలో కశ్మలాన్ని తొలిగించడం జరిగింది. ప్రభుత్వం చేయవలసినది యింకా చాలా వున్నది; అయితే మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క బలం ఎంత? మనకు వచ్చే ఆదాయ మెంత? ఇవాళ మనం ఎన్ని సబ్జెక్టునైనా ఖర్చు పెట్టాలి; ఎంతఖర్చు పెట్టాలి; మనచుట్టూ వున్న పరిస్థితులేమిటి? అనేది ఒకసారి అవగాహన చేసుకుని, యథార్థాన్ని గమనించ. లోపాలేవైనా వుంటే వాటిని తెలియజేస్తూ వుంటే అది సత్పరివర్తన, సత్సభాసాంప్రదాయం అవుతుంది. మరొక విషయాన్ని మనవి జేస్తాను. మనం వ్యవసాయ రంగంలో యింతకు ముందుకంటే కొంత అభివృద్ధి లోనికి వచ్చాము. సేద్యానికి సంబంధించినంతవరకు జరిగినదేమంటే—మొదట,

ట్రాక్టర్సు గనుక ఉపయోగిస్తే, ఆ ప్రయోగం వలన భూమి చప్టడు తేలిపోతుందని దానివలన సత్ఫలితం వుండదని రైతులు ట్రాక్టర్సు తీసుకోలేదు. తరువాత, ట్రాక్టరువలన అధికలాభం కలుగుతుందని గ్రహించి ట్రాక్టర్సును తీసుకోవడం ప్రారంభించారు. కాని మన రాష్ట్రంలో ట్రాక్టర్సు బహుతక్కువగా లభ్యమవు తున్నాయి. ట్రాక్టర్సు ఎక్కువగా కావాలి. అంతేగాక, యిందులో ఇంకొక కష్టం కూడా వున్నది. అదేమంటే-ట్రాక్టర్ ఏ మాత్రం చెడిపోయినా దానికి స్పేర్ పార్ట్స్ దొరకడం అసాధ్యంగావున్నది. మనరాష్ట్రం వ్యవసాయంలో ప్రముఖస్థానం అలంకరించి వున్నది. ఇక్కడనే ఆ పరికరాలు, విభాగాలు తయారు చేయడానికి కొంత శ్రమచేసి, ప్రభుత్వం తోడ్పడినట్లయితే వ్యవసాయాభివృద్ధికి చాలాసహాయం చేసినట్లవుతుంది. తరువాత, కొన్ని కోట్ల నీటి కొరత ఎక్కువగా వున్నది. అక్కడ గొట్టపు బావుల ద్వారా యీ కొరతను తీర్చడానికి అవకాశమున్నదీ, లేనిది కనుగొనుటకుగాను ముందుగా ఆ ప్రాంతాలకు భూగర్భ జల పరిశోధకు లను పంపించి తెలుసుకొనడం అవసరం. అయితే, రిగ్ యంత్రాలు వస్తున్నవని చెప్పడం జరుగుతున్నది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. ఈ సంవత్సరం, సామాన్యంగా. చాలాచోట్ల కరువురావడం తథ్యం. పిఠాపురం, పెదాపురం, తుని యీ మొదలైన తాలూకాలలో గత నాలుగైదు సంవత్సరాలలోను పంటలు బాగా దెబ్బతిని కరువుతో బాధపడడం జరుగుతున్నది. చాలా వెనుక బడిన ప్రాంతాలు, వాటికి ప్రయారిటీ యివ్వాలని ఒక సూచన. అక్కడ త్రాగే నీటి కొరత కూడా వున్నది కాబట్టి, ఆ ప్రాంతాలకు తప్పకుండా ప్రయారిటీ యివ్వాలి. గత పది సంవత్సరాలుగా కరువును అనుభవిస్తున్న మెట్టతాలూకాలు, వాటికి ప్రయారిటీ యిచ్చినట్లయితే బాగుంటుంది. ఇంకొక విషయంకూడా నేను యీ సమయంలో చెప్పవలయునని అనుకుంటున్నాను. ప్రతి పనీ ప్రభుత్వమే చేయాలి. ప్రభుత్వమే చేయాలనే దృక్పథం కూడా రైతాంగంలో పోవాలి. కొంతమంది కలిసి వ్యవసాయాభివృద్ధికి అవసరమైన పరిశ్రమలు—ట్రాక్టర్సు విడి భాగాలను తయారుచేసే పరిశ్రమల వంటివి ఏర్పాటు చేసుకొనడం అవసరం; అవసరమైతే ప్రభుత్వంకూడా అటువంటి వాటి విషయంలో కొంత తోడ్పడుతుంది. అంతేగాని అంతా ప్రభుత్వమే చేయాలనే భావన ఆంధ్రదేశంలో పోవాలి. ఉదాహరణకు పంజాబు రాష్ట్రాన్ని తీసుకుంటే—అక్కడి పరిస్థితిని. యిక్కడ మన ఆంధ్రదేశం లోని పరిస్థితిని, వ్యవసాయానికి సంబంధించినంతవరకు చూస్తే, ఇక్కడ మన కృషి లోపం చాలా వున్నదనే భావం నాకు కలిగినది. మేము అక్కడకు పోయి చూచినప్పుడు—స్త్రీలు, పురుషులు, యం. ఎ. చదువుకున్న విద్యార్థులు, వారెవరూ ఉద్యోగాలకు పోవడంలేదు; ఒక ట్రాక్టరు పుచ్చుకుని లక్షణంగా వ్యవ సాయంచేస్తున్నారు. వ్యవసాయానికి అవసరమైన రకరకాలైన చిన్నచిన్న పరిశ్రమ లను అక్కడవారు ఏర్పాటు చేసుకుంటున్నారు. రైతులే ఎంతో సహకారంతో వీటిని ఏర్పాటు చేసుకుంటున్నారు; దానిపై ప్రభుత్వంకూడా సహాయంచేస్తున్నది. మన రాష్ట్రంలో కూడా ప్రతి పల్లెకూ పోయి రైతాంగంలో యీ విషయాలు ప్రచారము చేయాలి. మన వారికి నాలుగెకరాల పొలం వుంటే మన బిడ్డ పట్నంలోకి పోయి కూర్చుంటాడు; లేకపోతే చీట్లపేకలో కూర్చుంటాడు,

వ్యవసాయం కొరకు కృషి చేసేదేమీ వుండదు. ఇంక మన పెదలు నలుగురు కూర్చుంచే ఎందుకూ పనికిరాని కబుర్లు చెప్పుకుంటారు— అట్లా కాదు, పంజాబ్‌లో అక్కడ ఎవరూ ఊరికే కూర్చున్నట్లు కనబడదు. మేమొక రైతు పొలానికి పోయినాము. అతనికి వంద ఎకరాలున్నది. నలుగురు కొడుకులున్నారు. అందులో ఒకతను యం. ఏ. పాసైనాడు. ఇంకొకతను బి. ఎ. పాసైనాడు. మిగతా ఇద్దరూ కూడ చదువుకుంటున్నారు; కొడుకులు లతుణంగా ట్రాక్టర్ తీసుకుని దున్నుతున్నారు వారికి పొలం దగ్గరలోనే ఇల్లు వున్నది. ఆ ఇల్లాలు యజమానురాలు, బంగాళాదుంపల తోటలో స్ప్రేయర్స్‌తో మందులు చల్లిస్తున్నారు. ఇంటికిపోతే బ్రహ్మాండమైన బ్రేలున్నాయి. వాటికి దాణా ఆడపిల్లలు పెడుతున్నారు. వారంతా కష్టపడి సేవ చేస్తున్నారు. సేవ చెయ్యడం తప్పు అనే భావన ఇంకా ఆంధ్రదేశంలో పోలేదు. ప్రతి పల్లెకూ, ప్రతి పేటకూ పోయి ప్రచారము చేయాలి. చిన్న చిన్న పరిశ్రమలు— వ్యవసాయాభివృద్ధికి అవసరమైన పరిశ్రమలు— రైతులే నలుగురు కలిసి ఎందుకు ఏర్పాటు చేసుకోకూడదనే విషయము ప్రబోధం చేయాలి. ప్రజలే తమలో తాము సహకారంతో ఏర్పాటు చేసుకునేవి చాలా వున్నాయి. ప్రభుత్వ సహకారముతో చేసుకునేవి కొన్ని వున్నాయి. ఒకటి ఉదాహరణగా నేను మనవిజేస్తాను. మాది గత పది సంవత్సరాలుగా కరువుతో బాధపడుతున్న ప్రాంతము. అక్కడ ఏలేరు రిజర్వాయరు యొక్క ప్రాముఖ్యతను గూర్చి నేను ప్రత్యేకముగా చెప్పనక్కరలేదు. ఇంతవరకు గెజిట్ పబ్లికేషన్ కాలేదని అనుకుంటున్నాను. ఇటువంటి దాని విషయములో మేము నూటికి 80, 90 వంతుల అడ్వాన్స్ పెట్టర్ మెంట్ యిస్తామని చెబుతున్నాం. దీనికి తోడ్పాటుచేయాలని నేను మనవిజేస్తున్నాను.

తరువాత విద్యావిషయములో చాలా మంచి ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది, కొత్తగా అనేక కాలేజీలు స్థాపించారు; చాలా సంతోషం. అయితే పాత హైస్కూళ్లు భవనాలు చాలా అధిలావస్థలో వున్నవి; వాటి పునరుద్ధరణకు కూడా తగు ప్రాతిపదిక కావాలి. ఉదాహరణకు పిఠాపురం మహారాజావారి హైస్కూళ్లు భవనం వున్నది. ఆయన యిచ్చిపోయారు; గవర్నమెంటు తీసుకున్నది. ఆ భవనము పైభాగం కూలి పిల్లలకు ప్రమాదము జరిగే పరిస్థితి వున్నదని మూడుసార్లు అసెంబ్లీలో చెప్పడము జరిగింది. రాఘవులుగారు విద్యామంత్రిగా వున్నప్పుడు పోయి చూడడము, 80 వేలకు ఎస్టిమేషన్ చెయ్యడము జరిగింది. కొంతకాలము అయిన తరువాత మూడువేలు మాత్రమే. వారు పంపించారు. అక్కడ బిల్డింగు పడిపోయి స్కూలు ఏ మాత్రము సాగని పరిస్థితి వున్నది. కొత్తగా స్కూల్సు, కాలేజీలు స్థాపిస్తున్నారు; సంతోషమే పాత వాటికి సంబంధించి కూడా కొంత డబ్బు కేటాయించి వాటి బిల్డింగ్సు బాగుచేయడానికి పూనుకొనవలసివున్నదని మనవిజేస్తున్నాను.

మరొక విషయం కూడా యీ సందర్భంలో మనవిజేస్తాను. ముఖ్యంగా మహాత్మాగాంధి శతజయంతి సమయములో పెద్దలంతా పాదయాత్రలు పోయి ఆయా పల్లెలలో వున్నవారికి 'నాయనా యింకా యీ దేశములో, స్వరాజ్యము వచ్చి 20 ఏళ్ళు అయిన తరువాత కూడా, అంటరానితనమంటూ వుండడానికి వీల్లేదు' అని ప్రబోధం చేయాలి, పేటలలోనికి వెళ్లి 'నాయనా నీ జీవితాన్ని

యీ విధముగా దిద్దుకో; ఆవిడ దగ్గరకు పోయి అమ్మా! నీ యింటిని నీవివిధంగా శుభ్రపరచుకో; నీ కుటుంబాన్ని యీ విధంగా బాగుపరచుకో; యీ దేశములో పేదవాడు పేదవాడుగానే వుండిపోవడానికి వీల్లేదు, నీ రుజువర్తన, నీ కార్య క్రమము అంతా చక్కదిద్దుకో అని వారికి ప్రబోధము చేయాలి. మహాత్మా గాంధీ ఏ హరిజనోద్ధరణ కోరకు ధ్యానిస్తూ నిద్రించాడో దానికొరకు కృషిచేయ వలసివున్నది. దానికి ఒక మార్గము కూడా వున్నది. ఇంతవరకూ యివ్వకుండా ఎన్ని యిళ్ళ స్థలాలైతే వున్నాయో వాటిని పూర్తిగా యీ శతజయంతి సంవత్స రంలో వారికి యిచ్చే కార్యక్రమము తీసుకుని పూర్తిచేస్తే బాగుంటుంది. దీనిని ఆచరించవలసివున్నది. అటువంటివాటికి ప్రముఖ స్థానము యిచ్చి వారిని కూడ అభివృద్ధిపరిస్తే బాగుంటుంది. నాకు యీ అవకాశము యిచ్చినటువంటి తమకు నా ధన్యవాదాలర్పిస్తూ ఇంతవరకు ప్రభుత్వమువారు చేసిన కార్యక్రమానికి నా సంతోషాన్ని తెలియజేస్తూ, కష్టదశలో ఆదుకున్న ప్రభుత్వానికి పదే పదే అభినందనలు అందజేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను. జై హింద్.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా! ఈనాడు పెద్ద పెద్ద విషయాలు ఆలోచిస్తూ అసలు విషయాలను పట్టించుకోకపోవడంవల్ల, యీ నాటి ధనాభావ పరిస్థితులలో ఎటువంటి నష్టాలు ఏర్పడుతున్నాయో ముఖ్యమంత్రిగారు గమనించ వలసిందిగా కోరుతున్నాను. నిన్న నేను మీతోకూడ మనవిచేశాను. మునిసి పాలిటీలకు మినిమం వేజస్ యాక్టు అప్లయి చేశాము, అట్లా చేయడంలో తప్పు లేదు. కాని చేసిన తరువాత పాత జి. ఓ. ఒకటి వుంటే, ఆ జి. ఓ ప్రకారం జీతాలు యివ్వవలసిందని నిర్ణయించారు. దాని ప్రకారం జీతాలు యిప్పటి వరకు యిస్తున్నారు. మినిమం వేజస్ యాక్టు క్రింద లిమిటేషన్ పెట్టక పోయి నందువల్ల 10—12 సం.లు అయినతరువాత కూడా లేబరు కోర్టుకు వెళ్ళి డబ్బు తీసుకునే అవకాశం వున్నది. గూడూరులో ఇటీవల జరిగిన ఒక చిన్న సంఘటన చెబుతాను. పది రూపాయలు జీతం తీసుకునే వ్యక్తి మినిమం వేజస్ యాక్టు క్రింద ఇటీవల లేబరు కోర్టుకు వెడితే 20 వేల రూపాయలు యిచ్చారు ఒక మునిసిపాలిటీలో. అదే గూడూరు మునిసిపాలిటీ నుంచి మళ్లా చాల మంది లేబరు కోర్టుకు వెళ్లారు. మునిసిపాలిటీ ఎంత డబ్బు యిస్తుంది? మినిమం వేజస్ యాక్టు అప్లయి అయిన అన్ని మునిసిపాలిటీలలో అందరూ సక్రమంగా కోరే పక్షంలో మునిసిపాలిటీలో వుండే డబ్బు అంతా యిచ్చినా కూడా తగు భాగం కాదు అనిపిస్తుంది. ఇప్పుడు యీ డబ్బు యిచ్చేటప్పుడు ఎక్కడ నుంచి యివ్వాలి, ఏమిచేయాలి, వుందా, లేదా అనేది — యీ ప్రభావం ఎందువల్ల వచ్చింది? మనం జి. ఓ. పాస్ చేసేటప్పుడు యాక్టు పాస్ చేసేటప్పుడు మనకు సెక్రటేరియటులోగాని, మంత్రివర్యులలోగాని ఏ విధంగా తీర్చిదిద్దాలనే భావం, కో ఆర్డినేషను ఎక్కడ వుందనే భావం తగ్గిపోయినందువల్లనే యీ నష్టం ఏర్పడుతున్నది. దీనికి ఎవరు బాధ్యులు? ఇది ఆలోచిస్తే ఇందులో వుండే లాభ నష్టాలన్నీ కూడ గోచరిస్తాయి. మామూలుగా వుండదలచుకుంటే రష్యా జీవితం గాని, చైనా జీవితంగాని వుండటమే మంచిది వారుకోరేపక్షంలో. అది కాక అమెరికా జీవితం మనకు కావాలంటే అదికూడ వుండడం మంచిదే. కాని, అదీ, ఇదీ కూడ కాకుండా కలగూరగంప జీవితం నడపాలనే పంథా మాత్రం

నష్టదాయకంగా వుంటున్నది. మన రాజ్యాంగ విధానములో జీవన పంధా వున్నది. ఈనాటి సన్నివేశాలను చూచినట్లయితే రష్యా పద్ధతులను తీసుకువచ్చి కొందరిని సంతృప్తి పరచాలని, అమెరికా పద్ధతులకు తెచ్చి కొందరిని సంతృప్తి పరచాలని — యీ సిద్ధాంతరాద్ధాంతాలతో మనకు నష్టము వస్తున్నది. ప్రభుత్వ ఇండస్ట్రియల్ పాలసీ తీసుకుంటే ప్రభుత్వం పప్పులో కాలు వేస్తున్నదని చెప్పక తప్పదు. నేను ఒకటి మాటిగా అడుగుతున్నాను. మన రాష్ట్రములో వున్న ఏ ఒక్క ఇండస్ట్రీ అయినాసరే లాభదాయకంగా వున్నదని చెప్పగలరా? గూడూరులో గ్లాస్ టెక్నాలజీ వుంది, సిరమిక్స్ వుంది. అవి నష్టదాయకంగా నడవడమే కాదు, యీనాడు అమ్ముదామంటే కొనడానికి కూడ ఎవ్వరూ రావడం లేదని తెలుస్తున్నది. నష్టంలో ఎంతకాలం నడుపుతారు? దీనికి మూలకారణం ఎక్కడ వుందనే పంధాలో నడుస్తున్నదా? పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రియల్ పాలసీలు-ఇవన్నీ వున్నాయి అంటారు. ఆలోచిస్తున్నాము అంటారు నష్టదాయకంగా నడిపే పద్ధతినే పట్టుకుని ఎందుకు వుండాలి? మనం అమ్ముదలచుకుంటే ఎవరైనా ముందుకు వస్తే సుముఖంగా యిస్తున్నామా? ఆప్యాయంగా యిచ్చే పద్ధతులు వున్నాయా? రాజకీయ సిద్ధాంతాలలో ఒకటి మంచి కావచ్చు, ఒకటి చెడ్డకావచ్చు, మంచీ, చెడూ కావచ్చు, లేక అంతా మంచీ, అంతా చెడూ వుండవచ్చు, నడిపే పంధా యిప్పటికైనా ఆలోచిస్తారా? ఇవాల్యుయేషను కమిటీవేసి ఎప్పటికప్పుడు ఆలోచించి నష్టమా, లాభమా అనేది చూడకపోతే కోట్లకోట్లు నష్టం వస్తున్నది మనకు యీనాడు 20 సంవత్సరాల తరువాత ఇండస్ట్రియల్ ప్రోగ్రెస్ లేదంటే కారణ భూతులు ఎవరు అంటే రాజ్యాంగాన్ని—పరిపాలించే వ్యక్తులు, అధినేతలు అని చెప్పకతప్పదు. ఈనాడు గవర్నరు ప్రసంగంలోగాని, బడ్జటులోగాని, ఇవాల్యుయేషను కమిటీ రిపోర్టులోగాని లావు — నీరువుండడం వల్లబలుపు అన్నట్లుగా చెబుతున్నారు. ఇండస్ట్రియల్ ప్రోగ్రెస్ ఎప్పుడైనా వుంటుందా, మనం ముందుకు వెళ్లగలుగుతామా అనే వద్ధతిలో ఆలోచించడంలేదు. ఇండస్ట్రియల్ ఎస్టేట్సు వున్నాయి. ఒక్క ఇండస్ట్రియల్ ఎస్టేటు అయినా సక్రమంగా జరుగుతోందని మంత్రిగారు చెప్పగలరా? ప్రభుత్వం ఎప్పుడైనా దీనినిగురించి ఆలోచించిందా? ఎంత కాలం ఇండస్ట్రియల్ ప్రోగ్రెస్ ఇట్లావుంటుంది, ఎంతకాలం అనెంప్లాయిమెంటు వుంటుంది అనేదికూడ ఆలోచించాలి. నాలుగవ పంచవర్ష ప్రణాళిక అంటున్నాము. అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు వేస్తామని పేపర్లోచెపారు. ఇదివరకు మేము లాండు రెవిన్యూ అబాలిష్‌చేసి, అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు వేయమని కోరినప్పుడు వేయడానికి వీలులేదని మంత్రిగారు చెప్పారు. ఈనాడు రెండూ కూడా వుండే పద్ధతిలో ఎంత నర్దుబాటు చేస్తున్నారు, ఎంత వస్తుంది, లాభం ఎంత, చిన్నరైతుకు ఎంత, పెద్దరైతుకు ఎంత అనేది దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తున్నారా? My only request is that let the land revenue be abolished and let there be agricultural income-tax by a slab system; nobody is aggrieved. But to have both is something which goes against the root of the matter and will upset the small ryots. Therefore, abolish the land revenue and have agricultural income-tax. Have only one. ఈనాడు పోలీసు అడ్మినిస్ట్రేషను గురించి ఒక చిన్న విషయం చెప్పక తప్పదు. రిపోర్టు యిచ్చినప్పుడు రిజిష్టరు చేయడంలేదు. పోలీసు అడ్మినిస్ట్రేషనులో

అది లేనప్పుడు — పాతకాలం సిస్టమును ఎందుకు మార్చరు? ఎందువల్ల ప్రజానీకానికి ఉపయోగపడేటట్లు చేయరు? ఇప్పుడు మామూలుగా ఒక సర్కిల్ ఇన్స్పెక్టరో, పోలీసు సూపరింటెండెంటో, సబ్ ఇన్స్పెక్టరో ఇన్స్పెక్ట్ చేస్తారు. ఆ ఇన్స్పెక్షను చేసినప్పుడు నిజానిజాలు వారు అలకిస్తారా? మీకు తెలుసు, మీరు క్రిమినల్ లాయరు. మామూలుగా సబ్ డివిజన్ మెజస్ట్రేట్ గాని, మెజస్టేట్ గాని పూర్వకాలంలో ఇన్ స్పెక్టు చేస్తూ వచ్చారు. అది యీనాడు తీసేయడం వల్ల చక్. కౌంటర్ చక్ అండ్ బాలెన్స్ లేకుండావుండడం వల్ల యీనాడు పోలీసు డిపార్టుమెంటులోవున్న ప్రతి అంగమూ వికలం అయిపోయింది. అంతేకాదు, ట్రాఫిక్ కంట్రోలు కూడ జీర్ణావస్థకు వచ్చింది. పోలీసు అడ్మినిస్ట్రేషనును రివైటలైజ్ చేయడం కోసం ఒక ఆలోచనా పద్ధతి, ఒక పాలసీ నిర్ణయించడ మనేది జరగడం లేదు. దీనినిగురించి ఆలోచించవలసిన అగత్యం వున్నది. ఒక తాలూకా సెంటరులో గాని, ఒక డిస్ట్రిక్ట్ సెంటరులోగాని ఒకకమిటీని నిర్ణయించి పరిశీలిస్తే — ఎన్ని రిపోర్టులు వచ్చాయి, ఎన్ని కేసులు డిటెక్ట్ అయినాయి అనేది చూస్తే డిటెక్షను బొత్తిగా తగ్గిపోయింది అనిపిస్తోంది. అందువల్ల అసలు యీ పోలీసు అడ్మినిస్ట్రేషనును రివైటలైజ్ చేయవలసిన అవసరం ఏర్పడుతున్నది. సక్రమంగా ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్లు క్రింద ఒక వ్యక్తినేరం చేశాడని అప్పుడే కాగ్నిజెన్స్ తీసుకోవాలనేది పోలీసు పద్ధతి అయినట్లయితే సమాజాన్ని వారు సక్రమంగా సరిదిద్దలేరు, సమాజంలో జరిగే అక్రమాన్ని తగ్గించలేరు అని నా అభిప్రాయం. మామూలుగా అఫెన్సు జరిగినప్పుడు దానికి చాలా బాక్ గ్రౌండ్ వుంటుంది. ఇందాక రాజేశ్వరరావుగారు చెప్పారు. ఇక్కడ జరిగే అత్యాచారాలు వున్నాయి. జరగడమనేది ఫాక్ట్, కనిపిస్తోంది. కాని దీనిపుట్టుపూర్వోత్తరాలు ఏమిటనేది వాంఛనీయంగా వారు చూడగలితే అందులో వుండే సత్యం ఇది జరగడం లేదు. నెల్లూరులో ఇటీవల జరిగిన అత్యాచారాలు ఎస్.పి. గారి దృష్టికి తెస్తే అక్కడ జరిగినవి ఐ.పి.సి. సెక్షన్ల క్రిందకు రావు కనుక మేము ఏమీ చేయడానికి లేదని అన్నారు. ఈ విధంగా పరిస్థితులున్నప్పుడు మామూలుగా జరిగే కుతంత్రాలను ఎవరు అరికట్ట గలుగుతారు? ఇట్టి పరిస్థితులు సాగి పోతూండడం వల్ల సమాజం భీభత్సం అవుతుందని చెప్పక తప్పదు. దీనిని ఆలోచన చేసే పద్ధతి లేకపోతే సమాజం తప్పకుండా దెబ్బ తింటుంది, తిన్నది. ఈ రోజు కో-ఆపరేటివ్ సొసైటీలలో ఎంత ధనం నష్టం అవుతోందో చూడండి. డైరక్టర్ ఆఫ్ ఎసిక్యూషన్స్ అని పెట్టి రిపోర్టు రాగానే పేపర్లన్నీ సీజ్ చేసి వెంటనే చర్య తీసుకునే పద్ధతి చూడాలి. అన్నింటికంటె ముఖ్యమైనది మనం చేసే చట్టాలు ప్రజలు ఆచరించేట్లా చూడడం. ఉదాహరణ చెబుతాను. హిందూ మారేజెస్ ఆక్టు వచ్చింది. అందులో హిందువుగా ఉండేవాడు రెండవ వివాహం చేసుకోకూడదని అందులో శాసించారు. ఒకడు హిందువుగా ఉంటూ తాను చదువుకున్న వాడై ఉండి భార్యకు ఆరుగురు పిల్లలాయలుండి రెండవ పెళ్లి చేసుకోడానికి చట్టం అడ్డం వస్తోంది కనుక క్రైవర్స్ రాము కనుక ఇస్లాం పుచ్చుకుంటున్నాడు. ఇది దుర్భరమైన పరిస్థితి. ఇటువంటి కన్ వర్షన్స్ ఎందుకు పగ్గించరు? ఈ విధంగా మనం చేసిన చట్టాలను అనుసరించనప్పుడు సమాజం తస్థితి ఏమి అవుతుంది? సమాజంలో ఒక రకమైన పెరాల్సిస్‌కు మెంటల్

ప్రాంబసిన్‌కు చారితీసిన వారము అవుతున్నామని మనవిచేస్తున్నాను. దీనిని అరికట్టి చట్టములందు గౌరవం ఉండేట్లు చేయవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

(శ్రీ కె సోమేశ్వరరావు (నిడుమోలు):—అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసమునకు వారిని అభినందిస్తూ కొద్ది విషయాలు చెప్పదలచుకున్నాను. అతివృష్టి, అనావృష్టి వల్ల ఈ మధ్య రాష్ట్రంలో కలిగిన నష్టం గురించి వారి ఉపన్యాసంలో వివరంగా చెప్పి ఉన్నారు. ఒక ప్రక్క అనావృష్టి వల్ల కరువు పరిస్థితులు, మరొక ప్రక్క శ్రీకాకుళం జిల్లా వంటి చోట్ల పెను తుపాను వల్ల వెచ్చు మంది ప్రజలు నిరాశ్రయులై పోయి తీరని నష్టానికి గురి కావడం వారు ఉదహరించారు. ఆ ప్రాంత ప్రజలకు హృదయ పూర్వకమైన సానుభూతి తెలియజేస్తున్నాము. శ్రీకాకుళం జిల్లాతో బాటు ఈ నెల మొదటి వారంలో విపరీతమైన వర్షాల వల్ల కృష్ణా జిల్లాలోని బందరు, దివి, గుడివాడ తాలూకాలలో పంట నష్టం బాగా కలిగింది. మచిలీపట్నం ప్రాంతంలోనే వర్షాలు పడ్డాయని గవర్నరుగారి ప్రసంగంలో ఉంది. రివెన్యూ మంత్రిగారు అక్కడ కష్టం ఏమీ లేదని నిన్న సభలో ప్రకటించారు. పేపర్లలో కూడా వచ్చింది. దీనినిబట్టి అధికారులు సరియైన సమాచారం వెంటనే ప్రభుత్వానికి తెలియ చేయలేదని స్పష్టం అవుతుంది. విపరీతంగా పంటలు మునిగిపోయి నష్టం కలిగిన విషయాన్ని 6, 7 తారీఖులలో మంత్రి సిద్ధారెడ్డిగారు స్వయంగా చూచారు. ఈ నెల 17 న ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా చూచారు. నేను, సిద్ధారెడ్డిగారు ఆ ప్రాంతం అంతా తిరిగి చూచాము. వారు నష్టం ఎంత ఉంటుందో కూడా గ్రహించారు. ఒక్క దివి తాలూకాలోనే సుమారు 10 వేల ఎకరాలు నష్టం జరిగింది. బందరు తాలూకాలో సగానికి పైగా నష్టం జరిగింది. రెండు రోజులు అక్కడ రాకపోకలు ఆగిపోయాయి. జిల్లా అధికారి ఐన కలెక్టరు ఈ విషయంలో సరియైన సమాచారం అందచేయకపోవడం చాలా విచారకరమైన విషయం. దీనివల్ల ప్రజలకు ఏమి సహాయం అందుతుందో తెలియని పరిస్థితి

(Mr. Deputy Speaker in the Chair)

ఏర్పడింది. హరిజనులకు సంబంధించిన కార్యక్రమాలను సమీక్షిస్తే హరిజనులకు ఎక్కడైనా బంజరు భూములు ఇచ్చారా అంటే చాలా తక్కువ అని మనవి చేస్తున్నాను. ఎక్కడైనా ఉంటే స్థానిక పెద్దల దయా దాక్షిణ్యాలు తప్ప మరేమీ కాదు. చాలా చోట్ల రివెన్యూ అధికారుల చేత మరొక రకంగా వ్రాయించి అనేక సంవత్సరాలుగా చేసుకుంటున్న వారిపై పెనాల్టీలు వేయించడం, కట్టకపోతే జైలుకు పంపడం జరుగుతోంది. ఇటువంటివి జరుగకుండాను, అధికారుల వల్ల ఆలస్యం జరుగకుండాను బంజరు భూములను పంచడానికి శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. అస్పృశ్యత ఆనేది పట్టణాలలోను జిల్లా కేంద్రాలలోను కనిపించకపోయినా మారుమూల చాలా చోట్ల ఉంటూనే ఉంది. అస్పృశ్యత లేదనే భావం సరికాదు. ఆ ప్రాంతాలలో ఒక సంఘీ భావం లేనిదే అస్పృశ్యత రూపుమాపడం భ్రమ. కులతత్వ భావాలు లేకుండాను. అస్పృశ్యత నివారణ అయేట్లు ప్రభుత్వం కట్టుదిట్టాలు చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. తెలంగాణాలో ఉద్యోగుల గురించి మనవి

చేయవలసి ఉంది. పది సంవత్సరాలుగా తెలంగాణాలో ఉంటూ ఉద్యోగం చేసుకుంటూ 4, 5 గురు బిడ్డలతో సంసారం గడుపుకుంటూ ఉన్న వానిని ఉద్యోగం తీసివేసి ఇక్కడ నుంచి పంపివేయటం చాలా విచారకరం. వారు ఎటూ పనికిరాక నిరుద్యోగులు అయే పరిస్థితి వస్తుంది. వారికి తగిన న్యాయం కలుగచేయాలి. అక్కడవారు వచ్చి ఇక్కడ ఉద్యోగాలలో ఉండిపోవాలని కాదు. ఈ క్రొత్త జి. వో. వచ్చిన నాటినుంచి చాలా మంది ఆందోళన చెందుతున్నారు. పది సంవత్సరాలుగా ఇక్కడ ఉంటున్న వారి విషయం పునరాలోచన చేయాలని మనవి చేస్తున్నాను. కృష్ణా జిల్లాలో చాలా విపరీతంగా నష్టపోవడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరమైన సంవత్సరంగా భావించబడుతోంది. రివైజ్డ్ ఫ్లడ్ వార్నింగ్ కార్పొరేషన్ వారు ఆమోదించిన 16 పథకాలు తక్షణం అమలు జరిపితే ఎక్కువ మంది పేద ప్రజలకు జీవనోపాధి దొరుకుతుంది. దివి సమితిలో కో-ఆపరేటివ్ కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీలు పెట్టారు. వాటికి తగిన ఆర్థిక స్తోమతు కలుగ చేయాలంటే ప్రభుత్వం సహకరించాలి. అప్పుడే అక్కడ పేదవారికి ఆర్థికాభివృద్ధి, సాంఘికాభివృద్ధి జరుగడానికి అవకాశం ఉంటుంది. సమాజంలో బలంగా ఉంటున్న వారికి పేదవారికి మధ్య ఏదైనా సమస్య వచ్చినప్పుడు పేదవానికి అన్యాయం అని చెప్పుకోడానికి తావాతు లేకుండా పోతున్నది. శాంతి భద్రతలు అనేవి ఇంప్లిమెంటేషన్‌లో చాలా పొరపాటుగా ఉందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం అవనిగడ్డ సబ్ జైలులో ఒకతను వంట చేయడానికి బైటికి వెళ్ళినప్పుడు బైటవారు వచ్చి అతనిని కొట్టారు. ఇటువంటివి చూస్తే శాంతి భద్రతలు ఉన్నాయా అనిపిస్తుంది. కనుక యిటువంటి విషయాలలో శాంతి భద్రతలు అనే దానిలో ప్రభుత్వం జాగ్రత్త తీసుకోకపోతే మైనారిటీ వర్గాలకు యెక్కువ అపాయం కలిగే స్థితి ఏర్పడుతుంది. అందుకోసం ప్రభుత్వంవారు తప్పకుండా యిటువంటి కార్యక్రమం యింప్లిమెంటేషను చేసేటప్పుడు—చట్టం చేస్తున్నామనుకోండి—ఇంప్లిమెంటేషను ఏమీ లోపాలు జరుగకుండా సక్రమంగా చేయాలని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

श्री बदरी विशाल पित्ती:—महाराज गंज।: अध्यक्ष महोदय। सरकार की कार्यक्षमता पर मेरे जैसे आदरियों को ी अविश्वास है ही लेकिन राज्यपाल महोदय नें भी अपनें भाषण में १० मुद्दों पर यह माना है कि यह खामियों रही है। शुरू वह करते है कि मानसून फेल हो गया और फिर चावल के उतपादन में ५० फीसद कमी हो गई। पोनें के पानी और चारे की कमी हो गई। चोथी योजना में ६५० करोड में से ३५० करोड पिछली योजनाओं पर खर्च होंग और चौथी योजना पर केवल ३०० करोड रुपय खर्च किये जायगें। पिछले तीन बरसों में हर साल योजना पर खर्च में कमी हुअी है इस बात को उन्हों नें भाषण में स्वीकार किया है। यह भी कहा है कि कारखा भी नाकाफी है। शिक्षा नीति मुधम सी बातें कही गई हैं। मैं यह कह देना चाहता हूं कि कोअी नीति शिक्षा के बारे में नहीं है। नदी जल विवाद के बारे में जो परिस्थिति है वह आप के सामनें है ऋा कानून और व्यवस्था के बारे मे गवरनर साहब नें अपनें भाषण में गैर समाजी राष्ट्र विरोधी शक्तियों का जिकर किया है।

बेहतर होता अगर राष्ट्र विरोधी और गैर समाजी जो शक्तियां हैं उन का वह उल्लेख कर देते लेकिन ऐसा मालूम होता है कि उन का ख्याल कम्युनिस्ट पारटी की तरफ था। जो रूप और चीन के प्रेमी है यानी जो कम्युनिस्ट विचार धारा के लोग हैं, वे कहेंगे कि उन कि अन्तर-राष्ट्रीय विचार धारा है। कांग्रस पारटी यह कहेगी कि उन की देश द्रोही विचार धारा है। और मेरे जैसा आदमी यह कहेगा कि यह प्रदेशमुखी विचार धारा है। तो किसी को अपनें ही देश में देश-द्रोही कह देना बहुत ही अनन्यायपूर्ण बात है और विशेषकर गवरनर के भाषण में यह बहत हो तो बहुत ही निन्दा करनें लायक बात है।

समाज कल्याण के संबन्ध में मुझ यह कहना है कि सरकारी पारटी जिस ढंग से गांधी शताब्दी मना रही है अगर आज गांधीजी जिन्दा होते तो वह चार आंसू बहाते कि किस तरह उन के नाम की दुर्गत हो रही है।

एक रहस्य बात मैं आप के सामनें रखना चाहता हूं। इस में मेरा शक है बल्कि आरोप है कि मुख्य मंत्री साहब, कारखानों के मंत्री साहब, अश्रमिक मंत्री साहब और लेबर मंत्री साहब इन लोगों को जवाब देनें की जरूरत पडगी। यह २० जून १९६८ के गजट में पृष्ठ संख्या १०९५ पर छपा है:

Dispute between Workmen and the employees of Hyderabad Allwyn Metal Works Limited, Hyderabad, referred to the Industrial Tribunal, Hyderabad for adjudication.

अगर आप इजाजत दें तो मैं इसे पढकर सुनाता हूं :

Whereas the Governor of Andhra Pradesh is of opinion that an industrial dispute exists between the workmen and the employers of Hyderabad Allwyn Metal Works Limited, Hyderabad, in respect of the matters specified in the annexure to this order; And whereas, in the opinion of Governor of Andhra Pradesh it is necessary to refer the said dispute for adjudication; Now, therefore, in exercise of the powers conferred by clause (d) of sub-section (1) of Section 10 of the Industrial Disputes Act, 1947 (Central Act XIV of 1947), the Governor of Andhra Pradesh hereby refers the said dispute for adjudication to the Industrial Tribunal, Hyderabad constituted under Home (Labour-I) Department, Notification dated 20th November, 1965 published in Part-I of Andhra Pradesh Gazette Extraordinary dated the 26th November, 1965.

एनेंग्शर (annexure) में लिखा है कि :

"Whether the action of the management in deducting the dearness allowance linked to cost of living index from the consolidated wages of temporary/casual workmen on being made permanent is justified? If not, how should the basic wage of such categories or employees be fixed".

इस के बाद आश्चर्ब की बात यह है कि विना किसी कारण बतलाए हुए १७ अक्तोबर १९६८ के गजट में पृष्ठ १९४३ पर यह छपा है:

In exercise of the powers conferred by section 6 and clause (b) of sub-section (1) of Section 10 of the Industrial Disputes Act, 1947 (Central Act of 1947), read with Section 21 of the General Clauses Act 1897 (Central Act 10 of 1897), the Government here-

by rescinds the Home Department Notification No. 407 dated the 14th May, 1968 published at page 90) of Part 3/4 I of the Andhra Pradesh Gazette, dated the 30th May, 1968.

इस मे अध्यक्ष महोदय बहुत रहस्य वाली बात मालूम होती है। आल्वीन मीटर वर्क्स का कारखाना अजीब ढंग से चलरहा है। वहांके मैने जमेंट पर एक गंभीर आरोपहै। एक कार-सना जिसमें सरकार के चार डाइरेक्टर्स हैं कामर्स सेक्रटरी है, फाइनांस सेक्रटरी हैं, ६६, ६७ की रीपोर्ट मेरे पास है, इस में चार आई. ए. एस. गवरनमेंट की और से डाइरेक्टर हैं, वहां कारखानें की मशीनरी बेच दी जाती है, लोहे और फौलाद का बहुत बजा इस्तेमाल किया जाता है। इस सब चीजों की श्रमिक मंत्री साहब को इत्तला दी गई है लेकिन ऐसा मालूम होता है कि उन की अतिरिक्त सहानुभूति मेनेंजमेंट के साथ है। इस की वजह से उन्हों नें २० जून को गजट में एक नोटिफिकेशन निकाला और १७ अक्तोबर को वापस ले लिया। इस में क्या रहस्य है, कौन कौनसे मंत्री शामिल है, मै जानता हूं मेरे सवालों का जवाब सरकार से नहीं मिलता है, लेकिन इतना मवाद तो मेरे पास है जिस की बिना पर मैं अभिक मंत्री साहब से जरूर स्तेफा की मांग कर सकता हूं। इस में जो रहस्य है, या इस में जो वास्त-विकता है अगर उस की यहां नहीं जाहेर किया जाता तो मुझ मजबूर होकर इन सब चीजों को सदन के सामन लाना पडगा। और निन्दा का प्रस्ताव लान की भी जरूरत पडेगी।

दूसरी बात यह कि ऐक पुराने मंत्री चन्ना रेड्डी साहब थे। उनके बारे में यहां पर सदन में ऐक सवाल आया था। ११-९-१९६७ को म्यूनिस्पल कारपोरेशन में देवेन्द्रपूरी गौस्वामी ने एक सवाल दिया था। उस में यह है कि "हुसेन सागर के किनारे एक अनेक-मंजिला तामीर करने के लिए दराख्वास्त श्री रवेन्द्र रेड्डी या किसी व्यक्ति के पास से वसूल हुअी है।" मैं जानकारी के लिए यह बतलादूं कि यह रवेन्द्र रेड्डी साहब चन्ना रेड्डी साहेब के साहबजादे है। इस के जवाब में कमिशनर महोदय का उत्तर था "श्री रवेन्द्र रेड्डी और श्री जवारशा ने होटल तामीर के लिए आवेदन दिया था।" गोस्वामी जी का दूसरा सवाल यह था "क्या दरखास्त के मुताबिक होटल की इजाजत दी गई।" जवाब था "नहीं' तीसरा सवाल था "अगर नहीं दी गई तो किन वजूहात की बिना पर बताया जाए।" कमीशनर का जवाब था "चूंकि यह भूमि हुसेन सागर के जल सतर के नीचे स्थित है और सरकारी होना मालूम हुआ है इस लिए इजाजत नहीं दी गई" यह मैं हैदराबाद म्युनिस्पल कारपोरेशन की प्रोसीडिंग से लिया हूं। इस सिलसिले में १४ मार्च १९६८ की इसी विधान सभा में एक प्रश्न आया था मिनिस्टर साहब ने उसका यह जवाब दिया था कि:

"The Collector of Hyderabad certified the site in question as private land only after verification of the Revenue records."

अब सवाल यह पैदा होता है कि क्या कमिशनर ने गलत इत्तेला दी या कलेक्टर ने गलत इत्तेला दी या मंत्री ने गलत इइत्तेला दी। ज्यादा शक मुझे तीसरे आदमी पर इस लिए होता है कि संघी साथी की रक्षा करना कुछ कर्तव्य भी हो जाता है। यह दो प्रश्न ऐसे हैं...

श्री लक्ष्मण बापूजी कोन्डा: हाइकोर्ट से जजमंट भी हुआ है श्री रकेन्द्र रेड्डी की ताअीद में। आप का जितना आरगुमेंट है उसके खिलाफ।

श्री बदरी विशाल पिती : मैं ने सिर्फ इत्तेला दी है। मैं ने आरगुमेंट नहीं किया है..

श्री लक्षमण बापूजी कोन्डा : आप न जो कहा कि "संघी साथी को बचान के लिए" उस के बारे में।

श्री बदरी विशाल पिती : जो कारपोरेशन में हुआ, जो सदन में हुआ मै न उसकी इत्तला दी.

श्री लक्षमण बापूजी कोन्डा : आप न कहा ना संघी-साथी।

श्री बदरी विशाल पिती : वह तो होता है भाई आप क्यों शरमाते हो। आप अपना ही लीजिए, राजू साहब का छोड दीजिए, अपना मामला बताइए। यह जो २० जून को एन नोटिफिकेशन निकला और फिर अकतोबर में दूसरा नोटिफिकेशन आगया।

श्री लक्षमण कोन्डा : जमीन की बात कह रहे है आप.

श्री बदरी विशाल पित्ती : जमीन की खैर अलग बात है। उन की रक्षा की बात छोडिये आप अपनी बात बतलाइये कि यह क्या मामला है। यह दो मामले अैसे है जिन के बारे म मैं चाहूंगा कि सदन अच्छी तरह से गौर करे और अध्यक्ष महोदय आप ही कोअी रास्ता बतलाइये कि यहां इन पर किस तरह से रोशनी डाली जाये।

विशमता का जो सवाल है वह वहत ही मारक बन गया है अपने देश में जितनी विशमता है शायद उतनी किसी दूसरे देश में न हो। इस की एक ही मिसाल मैं आप को देना चाहता एक व्यक्ति के लिए ४०००रुपये खर्च बतायागया है। राज भवन के बगीचे पर खर्च २० हजार रुपये और २० जिलों के बगीचों पर २३ हजार रुपये। यानी आंध्र प्रदेश के ३५० करोड आदमियों के लिए २३,००० रुपये, १७, १८ आदमीयों के लिए ७२,००० रुपये और एक आदमी के लिए २०,००० रुपये। यह एक छोटी सी मिसाल है इस से हमारे देश में कितनी विंशमता है उस का अंदाज लगत है।

प्रश सन में सुधार के संबन्ध में रपट निकली, लेकिन कोअी सुधार हुअ अैस ज हेर नही होत ।

जहां तक गिरिजन और हरिजनों क सव ल है उस के ब रे में एक ही उद हरण से स्पष्ट हो ज एग कि मोजूद प्रभुत्वम् है उस की दृष्टि क्य है। ६८-६९ के २०४ करोड ६७ लाख के बजट में ९ करोड ८८ लाख यानी केवल ४ फीसद हरिजनों और गिरिजनों के लिए रखा गया है। उन की आबादी आंध्र प्रदेश में २० फीसद है और परिवार १३, १४ लाख है। घर बान्धन के लिए मुख्य मंत्री जी न कहा कि १ लाख रुपय रख गय है जो १०० रुपय फी परिवार के हिसाब से यानी १,००० परिवारों को दिय जायेंग। यानी १३ लाख में से केवल १००० के लिए या उदारता दिखाअी गई है।

सहकारी खेती के बारे में यह कहना हैं कि आंध्र प्रदेश में ३ करोड एकड परखेती होती है। १९६२ में सरकारी पारटी ने कहा था कि हम सहकारी खेती करेंगे। लेकिन १९६२ से १९६७ तक ३ करोड में से ३५ हजार एकड भूमि को सहकारी खेती बताया गया।

इसी सदन में इसी अधिवेशन में एक सवाल के जवाब में राजस्व मंत्री ने कलेक्टरों के बगलों की जमीन की सूची पेश की थी। यह जमीनों की लूट है। जमीनों के दाम जो दिन ब दिन अनाप शनाप बढते जारहे हैं उस को दृष्टि में रखते हुए सरकार को इस पर विचार करना चाहिए। चित्तूर कलेक्टर के बंगले के लिए २० एकड ७० सेंट जमीन महफूज रखी गई है। मै समझता हूं राज्यपाल के बंगले में भी इतनी जमीन नहीं होंगी। अंगरेजों के जमाने में शायद शान शोकत बताने के लिए या रोअब बताने शायद इस की जरूरत हो लेकिन प्रजातांत्रिक प्रणाली इस तरह के कलेक्टरों और मंत्रियों के कामों पर रूकावट होनी चाहिए। अैसी जमीनों को पाठशाला या दवाखाने के लिए इस्तेमाल किया जा सकता है। यह भी सोचना चाहिए कि इस की वजह से जमीनों के दाम बढते हैं उस में कुछ रूकावट होगी।

मुझे इतना ही अर्ज करना था। आप ने जो समय दिया उस के लिए धन्यवाद।।।

శ్రీ పి. వెంకటరెడ్డి (కనగిరి) :—అధ్యక్షా! గవర్నర్‌గారు ఉభయ సభల నుద్దేశించి ముఖ్యంగా ప్రభుత్వ పరిపాలన గురించి, పరిపాలనా విధానాల గురించి ప్రసంగించినందుకు వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాల నర్పిస్తున్నాను. పరిపాలనా విషయంలో కూడా చాలా విమర్శలను ప్రతిపక్షం వారు చేయడం జరిగింది. ముఖ్యంగా శ్రీ లచ్చన్నగారు మాట్లాడుతూ మంత్రులు పర్యటన కార్యక్రమాలలో వచ్చినప్పుడు కూడా ఎక్కడికి వచ్చినప్పటికీ కూడా అన్నిచోట్లా కూడా వారు కాంగ్రెస్ వాళ్ళకే తప్ప మిగతా వాళ్ళకు అందుబాటులో లేరు, అలాలేకుండా వారు కాంగ్రెస్ వారి స్వంత ఆస్తులుగా పరిగణింప బడుతున్నారు. ప్రతిపక్షాలకు ఏ మాత్రం స్థానం యివ్వడం లేదని విమర్శించడం చాలా అన్యాయం. నిజంగా చెప్పాలంటే vice versa గా చెప్పవచ్చు. కారణమేమిటంటే ముఖ్యంగా మా కాంగ్రెస్ మంత్రులకు సంబంధించినంతవరకు వాళ్ళు బైటికివెళ్లినప్పుడు ఎక్కడైనాసరే ప్రతిపక్ష సభ్యులకు యిచ్చినంత ప్రాధాన్యం ప్రభుత్వ పక్ష సభ్యులకు యివ్వడం లేదని అనుమానంగావుంది. ఎందుచేతనంటే ప్రతిపక్షసభ్యులు ఏవైనా సమావేశాలలో కాని, ఎసెంబ్లీలో కాని అపి యివీ అని గలభాలేపుతారు ఎందుకువచ్చింది. వాళ్ళనేదో విధంగా please చేస్తే సరిపోతుంది అనే ఉద్దేశ్యంతో వాళ్ళకు ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నారు. కాని నిజంగా కాంగ్రెస్ సభ్యులకు ఆసలు యివ్వడంలేదు. ఈ మాదిరిగా చెప్పడం చాలా అన్యాయం అది నిజంకాదు. వాస్తవం చెప్పాలంటే అది అట్లా ఈ సంవత్సరం కరువు విలయతాండవం చేస్తూ వున్నది. అధ్యక్షా. పోయిన సంవత్సరమే ఆసలు కరువు రాష్ట్రమంతా చాలా మెట్ట తాలూకాలలో వర్షాలు లేనందువల్ల విలయతాండవంచేసి చాలా భీభత్సం జరగడం మళ్లీ దానిమీద గోరుచుట్టు మీద రోకలి పోటు అన్నట్లుగా ఈ సంవత్సరం కూడా పూర్తిగా వర్షాలులేక పోవడంతో కరువు సంపూర్ణంగా రాష్ట్రం అంతా వ్యాపించడం గత సంవత్సరమే కొన్ని తాలూకాలను, కొన్ని జిల్లాలను పూర్తిగా ఆమ ప్రాంతాలుగా ప్రకటించడం జరిగింది. ఈ సంవత్సరం మరీ ఎక్కువ కావడంతో ఇంకా అధ్వాన్న పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. నెల్లూరు జిల్లాలో వున్న మెట్ట తాలూకాలు కూడా కరువుకు నిలయమై వున్నాయి. వాటిలో ముఖ్యంగా పొదిలి, దర్శి, కనిగిరి తాలూకాలు పోయిన సంవత్సరమే ఆమ

ప్రాంతాలుగా declare కావడం ఈ సంవత్సరం కూడా declare కావడమే కాకుండా తినడానికి తిండికి కూడా అచట ప్రజలు నోచుకోక పోవడమే కాకుండా అసలే మెట్ట పైరులు వేసుకోడానికి ఏమాత్రం వీలులేకుండా పోవడం, చెరువులలో అసలే నీరులేకుండా పోవడంవల్ల అసలే పైరూ వేయలేకుండా పోవడంవల్ల అసలు పశుగ్రాసంకూడా లేక చాలాకష్టమైపోయింది. చాలాపశువులునష్టమైపోయాయి. అచట అడవి ప్రాంతాలలోనూ, కొండల ప్రాంతంలో కాని, గడ్డి లేనందు వలన ఎన్నో పశువులు ఆ ప్రాంతాలలో చచ్చిపోయినాయి. ఏంటలు లేకపోయినా కనీసం పైరులు మామూలుగా గడ్డి లేకపోవడంవల్ల ఎంతో పశునష్టం విపరీతంగా జరిగిపోయింది. అందువల్ల భార్యా బిడ్డలను బ్రతికించుకోలేక చాలా రకాలుగా నానాయాతనలకు గురికావడం జరిగింది. కూలీ నాలీ చేసుకోడానికి యితర ప్రాంతాలకు ఎన్నిచోట్లకు పోయినప్పటికీకూడా వారికి పనులు కూడా దొరకడం లేదు. ఆ పరిస్థితులలో ముఖ్యంగా మన ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకొని వెంటనే కరువు పనులను ప్రారంభించి ఆదుకోవడం జరిగింది. అందువల్ల ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అందులోను మన మంత్రివర్గాన్ని ముఖ్యంగా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. సకాలంలో వారికి పనికల్పించి వెంటనే చర్యలు తీసుకొంటున్నందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలర్పిస్తున్నాను. అయితే వారు fodder విషయంలో ఏమీ చేయలేక పోయినారు. అది నిజంగా వారికి ఆచరణ సాధ్యంకాకుండా పోయింది. మీరు ఎక్కడినుంచైనా, ఏ విధంగానైనా సరే మీరు తెచ్చుకోండి, transport facilities ఆవి యిస్తామంటే కూడా అన్నారు కాని అది సాధ్యంకాని పరిస్థితి కావడంవల్ల పశువులు ఎక్కువ చనిపోవడం జరిగింది. కరువు పనులన్నీ జరుగుతున్నాయి. అయితే కరువు పనులు జరగడంలో కూడా కొంత జాప్యం జరుగుతోంది. ముఖ్యంగా వీటికి సంబంధించిన funds అన్నీ Collector disposal లో పెట్టారు. సక్రమంగా జరిగేదానికి గాను ఆ విధంగా చేశారు. Operate చేయడానికి అంతా బాగానే వుంది. కాని చిన్న చిన్న పనులు, అంటే చిన్న చిన్న బావులు మొదలైనవి త్రవ్వడం,లోతుచేయడం మొదలైనవి చేయడంలోను చెరువులు మొదలైనటువంటివి చేయడం గురించి కొంత జాప్యంజరగడం మొదలైనటువంటి లోటుపాట్లు దీనివల్ల జరుగుతున్నాయి. అక్కడ సమితున్నాయి. కాబట్టి ఆ సమితులద్వారా బావులు త్రవ్వించడం అటువంటివి చేసేటట్లయితే అవి వెంటనే అవి, జరగడానికి అవకాశం వుండేది. ఇప్పుడు సమితులలో work order యివ్వాలంటే A. E. కాకుండా మళ్లీ E. E. యివ్వాలని అంటున్నారు. మళ్లీ యిప్పుడు S. F. యివ్వాలని అంటున్నారు. ఈ మాదిరిగా మారిపోతుంటే చాలా ఆలస్యం జరుగుతున్నది. అందువల్ల ఈ procedure ను simplify చేసి సమితి level లోనే బావులు మొదలైనటువంటివి చేయిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఎందుచేతనంటే ఈ Bills అన్నీ District Headquarters కు పోవడంవల్ల works కాక నానాయాతనలూ బాధలూ పడుతున్నారు. ఈ కరువు పరిస్థితి అప్పుడే పోయిందనుకోడానికి వీలులేదు. ఇప్పుడు కొంచెం చెదురు మదురుగా ఏదో చినుకులు పడినప్పటికీకూడా

చానివల్ల పళ్ళగ్రాసానికి సమస్య కొంతవరకు తీరుతుందేమో కాని ధాన్యంపండించే జనంబ్రతికే అవకాశం ఏమాత్రంలేదు. అందువల్ల ఫిబ్రవరి వరకే కాకుండా జూన్ వరకూ ఈ కరువు పరిస్థితి వున్నట్లే భావించి ప్రకటించడం, తరువాత యిందుకు funds ఇంకా విరివిగా ఇవ్వాలనికూడా నేను మనవిచేస్తున్నాను. ఫండ్స్ చాలవనే ఉద్దేశ్యంతో శాంక్షన్ అయినపనులుకూడా ఈనాడు అనేకచోట్ల మొదలుపెట్టలేక పోతున్నారు. ఎందుచేతనంటే సమితుల మీద విశ్వాసం పోయింది. ప్రభుత్వం మీద విశ్వాసం పోయింది. పోయినసంవత్సరంలో కొన్ని ప్రాంతాలను ఆమ ప్రాంతాలుగా ప్రకటించినప్పుడు కలెక్టరుగారు ఈ పనులన్నీ మీరుచేయండి, నేను డబ్బు తెప్పిస్తానని చెప్పడం, ఆ మాదిరిగా కొన్ని సమితుల్లో ఆ పనులు జరగడం అ విధంగా జరిగినతరువాత డబ్బులేకుండా పోవడం, తరువాత ఈనాడు అవి లక్షల రూపాయల బాకీలలో పడడం ఈ మాదిరి అధ్వాన్న పరిస్థితి తయారై పోయింది. కాబట్టి పనులు చేయాలన్నప్పుడు వారు చేయలేనటువంటి పరిస్థితి వున్నది. కలెక్టరుగారు మళ్లీఅటువంటి పనులు వారిని చేయమన్నప్పటికి కూడా వారుచేసే పరిస్థితిలో లేకుండా ఆ మాదిరిగా వారు వుంటే వారికి చాలాఇబ్బంది గాను, బాధగానూ వున్నది. కాబట్టి వారికి ఫండ్స్ ఇంకా విరివిగా యిచ్చి వెంటనే యింకా త్వరితంగా ఎక్కువపనులను మంజూరుచేసి ఆ ప్రాంతాలను ఆదుకోవలసినదిగా నేను ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా కోరుతున్నాను. ధాన్యం సరఫరానుకూడా చౌక డిపోలద్వారా చేయాలని ఆర్డర్లు వేశారు కాని ధాన్యం విరివిగా సప్లయి కావడంలేదు. దానికి కూడా సత్వరమే ఏర్పాట్లు చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ఆమ ప్రాంతాలన్నీ కూడా ముందు బాగుపడాలంటే రిగ్గు వగైరాలను ముఖ్యంగా ముందుగా ఆ ప్రాంతాలకు యివ్వాలి. దానికోసం ప్రభుత్వం క్రమ పడుతూ వున్నది. ఆ విధంగా రిగ్గును సప్లయిచేయించి మెట్ట తాలూకాలలో ఎక్కడయితే వాటర్ ముఖ్యంగా పడుతుందో ఆ ప్రాంతాలకు ముందుగా నీరు లభ్యం అయ్యేటట్లు చేయవలసిన అవసరం ఎంతయినా వుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి అచ్చట మెట్టతాలూకాలలో అన్నిచోట్లాకూడా సీళ్లు తప్పనివిరిగా పడతాయి. అదే విధంగా చాలాచోట్ల పడవచ్చు. కాబట్టి ఈ రిగ్గునగాని పవర్ డ్రిల్స్‌తో డ్రిల్ చేయించి పెరెన్నియల్‌గా వాటర్ సప్లయిని చేసేదానికి అవకాశంవుంది. అలాంటిచోట్లకు ముఖ్యంగా అవసరమైన పవర్ సప్లయిని కూడా యివ్వాలి. ఎందుకంటే పవర్ కోసం వారిచ్చే రెమ్యూనరేషను అదీ చూస్తే మరి బ్యాక్‌వర్డ్ పరియాలో అదిలేకుండా పోవడం చాలా దురదృష్టకరం. ఎలక్ట్రిసిటీకి ఏనాడుకూడా ఆ ప్రాంతాలు నోచుకోడానికి వీలులేకుండాపోతున్నది. అందుచేత ఆ ప్రాంతాలకు ఏలెక్ట్రిసిటీ యిచ్చి దానిలో అండర్ గ్రౌండు వాటర్‌ను టాప్‌చేసి సరఫరా చేస్తే ఆ ప్రాంతాలు ఎప్పటికీకూడా దారిద్ర్యం లేకుండా పోతుంది. లేకపోతే ఆప్రాంతాలు డ్రాట్ నుంచి దూరంకావు. అవసరమైన పనులనుచేయడానికిగాను మన ప్రభుత్వం గట్టిగా పోరాడుతోంది. నాగార్జున సాగర్ రెండవదశ పూర్తికావచ్చునని అందరమూవిశ్వసిస్తున్నాము. తప్పకుండా

వస్తుందనే ఆశ వుంది. నాగార్జునసాగర్ వచ్చినా. ఏ ప్రాజెక్టు వచ్చినా ఇప్పుడు వుండే ప్రాజెక్టులు కట్టినప్పటికి కూడా చాలా ప్రాంతాలు యింకా వెనుకబడిన ప్రాంతాలుగానే వుండి ఏమాత్రం సేద్యానికి అనుకూలంగా కాక కడపు ప్రాంతంగానే నిరంతర క్షామంతో కృంగి, కృశించేటటువంటి ప్రాంతాలుగానే వుండిపోయే ప్రాంతాలున్నాయి. వాటికోసం గాను ప్రత్యేకంగా అటువంటి ప్రాంతాలకు సంబంధించి గవర్నమెంటు వాటిని survey చేయించి వాటిలో వెంటనే పూలు మొదలైనవి ప్రవేశించి ఆ ప్రాంతాలకు power supply చేయించి ఈ క్షామాన్ని రూపుమాప వలసినదిగా ముఖ్యంగా నేను కోరుతున్నాను. మైనర్ Irrigation Schemes ను అన్నిటిని కూడా వెంటనే పూర్తి చేయవలసినదిగా మనవి చేస్తున్నాను. పోతే మొన్న వచ్చిన కరువు సందర్భంలో కూడా ప్రాజ్యులు ముఖ్యమంత్రిగారు యింకా మరిద్దరు మంత్రివర్యులు శ్రీ సిద్ధారెడ్డిగారు, శ్రీ చెంచురామనాయుడుగారు తరువాత శ్రీ తిమ్మారెడ్డిగారు ఈ నలుగురూ కూడా మా ప్రాంతంలో పర్యటించి అక్కడ కష్ట సుఖాలను వారు తెల్సుకొని అక్కడికక్కడే orders కూడా వేసి ఆ ప్రజలను ఆదుకున్నందుకు చారికి ఆ ప్రజలందరి తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు నర్పిస్తున్నాను. అందులో ముఖ్యంగా Irrigation Minister గారైన శ్రీ సిద్ధారెడ్డిగారు, నాయుడుగారు. యిద్దరూ కూడా మారుమూల నుండే గ్రామాలన్నీ కూడా శ్రమకోర్చి తిరిగి అక్కడ వుండే కష్టసుఖాలను తెలుసుకున్నారు. అక్కడ పన్నెండేళ్లనాడు పందుగొండ రిజర్వాయరును కట్టారు. అప్పుడు Departmental prestige కోసంగా 12 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి దానిని నాశనం చేసిపెట్టారు. ఆ ప్రాజెక్టును కూడా బాగుపరచడానికి వారు అప్పటికప్పుడే ఆదేశాలివ్వడం జరిగింది. అందుచేత యింకా ఎక్కువ సదుపాయాలు కల్గుతాయనే ఆశ వుంది. వాటిని నెరవేర్చవలసినదిగా ప్రార్థిస్తున్నాను. అటువంటి ప్రాంతంలో వ్యవసాయం బాగుపడాలంటే, అభివృద్ధి కావాలంటే mechanised Cultivation ను ఎక్కువగా ప్రోత్సహించాలి. ఇక Land Mortgage Banles ద్వారా Oil engines అవి యిస్తున్నారు. Land Mortgage Bankes ద్వారా Oil engines కొరకు డబ్బు యిస్తే దుర్వినియోగం చేస్తారు, ఆ డబ్బు యిస్తే Oil engines కొనుక్కోకుండా వేరేదానికి ఆ డబ్బును ఖర్చు పెట్టుకుంటారన్నప్పుడు అలాంటివాళ్లు నిజంగా apply చేస్తే ఎటుతిరిగి వాళ్లకు యివ్వక తప్పదు. అలాంటివాళ్లు నూటికి 10 మంది వుంటారు. నూటికి ఆ 10 మంది మూలాన్ని మిగతా నూటికి 90 మందిని అనవసర బాధలపాలు చేస్తున్నారు. ఇంతకుముందున్న సిస్టమే బాగుండేది. యింతకుముందు కమిటులద్వారా యిచ్చేవారు. నాకు తెలుసు ఎందుగల్లనంటే నేను కూడా కమిటి ప్రెసిడెంటుగా 1964 కు పూర్వం ఉన్నప్పట్లో డబ్బు యిచ్చినటువంటి వారిలో నూటికి ఏ ఒక్కరిద్దరూ తప్ప మిగతావాళ్లు దుర్వినియోగం చేసేవారు కాదు. ఇప్పుడేమవుతుంది, L.M.B. ద్వారా యింజన్లు కావాలన్న వారికి ఈ కమిషన్లు, ఆ కమిషన్లు పోయి ఆ రైతు నెత్తిమీద చాలా పడుతుంది. ఒక్కొక్క యింజనుకు వచ్చేని, 5, 6 వందల రూపాయలు పైన ఎక్కువ పడుతుంది. అలాంటి పరిస్థితులలో డబ్బు యిస్తే కొనుక్కునేవాళ్లకు కొంచెం Cheap గా వుంటుందని

కూడా నేను మనవిచేస్తున్నాను. ఈ area development అని అన్నారు. ఈ area development కాగితాల మీద మాత్రమే కనపడుతుంది. ఆచరణలో మాత్రం రాలేదు. అది ఎంత త్వరితగతిని అమలు చేస్తే ప్రజలకు అంత ఎక్కువ ఉపయోగంగా వుంటుందేమో. అదింకా చూడవలసి వుంది. ఇక ఆస్పత్రుల సంగతి చూసుకుంటే, ముఖ్యంగా మన ప్రజలలో అధిక భాగం గ్రామాలలో వుంటున్నారు కాబట్టి అక్కడ వైద్యశాలలను అధికంగా నిర్మించడం చాలా అవసరం. గ్రామీణ వైద్యశాలలు అత్యధికంగా నిర్మించాలి. ఇటు వంటి సమస్యలు ఎన్ని వున్నా Primary Health Centres అని పెట్టారు. వాటిని డాక్టర్ల చేతిలో పెట్టారు. వాటిలో మందులు మొదలే అసలు వుండవు. అందుచేత ప్రజలు ఆదేమంటే, prevention side లో మేము పెడుతున్నాం, ఇది కేవలం ప్రచారం కోసమే కాని మందు ఇచ్చే వైద్యశాలలు కాదంటున్నారు. అలాంటివన్నీ ఆ ప్రాంతాలలో ఏమీ లేవు కాదా. వాటిలో పని చేసే వాళ్లకు జీతాలు సరిగా రావడం లేదు. కాబట్టి Primary Health Centres కు కూడా వాళ్ల జీతాలతో పాటు వాళ్లు మందులు కూడా కొని సప్లై యిచేసేదానికి ఎక్కువగా నిధులను కేటాయించ వలసినదని మంత్రి గారికి నేను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా చిన్నచిన్న Rural Ayurvedic Dispensaries, (S. R. A.) లు వున్నాయి. వాటికి 7, 8 మాసాలనుంచికూడా జీతాలులేవు వాళ్ళకు, మందులు అసలే లేవనుకోండి. గ్రామీణ ప్రాంతాలు కొంచెం బాగుపడినపుడే మన రాష్ట్రం బాగుపడుతుంది. అటు towns లో పెద్ద పెద్ద హాస్పిటల్స్ కడుతున్నారు బాగుపరుస్తున్నారు. అది మంచిదే. తరువాత, పంచాయితీరాజ్ దివాలాతీసే పరిస్థితి వచ్చేసింది. మరి మంత్రిగారికికూడా దాంట్లో విశ్వాసం లేదేమో. అందుచేత నిజంగా దానిని మరమ్మతు చేసేదానికి శ్రద్ధ వహించేటట్లయితేనే అది బాగుపడుతుంది కాని, లేక పోతే అది బాగుపడేదానికి అవకాశం లేకుండా పోతున్నది. అందరూ దానిని కించగా చూడడం జరుగుతున్నది. వాటికి డబ్బులే లేవు అందరూ దానిని దివాలా తీయించేసి. యిప్పుడు సమితులలో అసలు ఏ కార్యక్రమానికీకూడా వీలులేకుండా పోతున్నది. కాబట్టి దానిని మరమ్మతు చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను ఇప్పుడు క్రొత్తజిల్లానేర్పాటుచేసే విషయంగురించి గవర్నరుగారి ప్రసంగంలో చెప్పారు. చాలా సంతోషంగా వుంది. అది యిప్పటినుంచే కాదు, composite Madras State వున్నప్పటినుంచికూడా ఈ గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోవుండే మెట్ట తాలూకాలను ఒకదగ్గర యింకా వాటిదగ్గర వున్నటువంటి యితర తాలూకాలను కలిపి ఒక క్రొత్త జిల్లాను యింకా సౌకర్యాలను పెంచుగా కల్గించాలనే ఉద్దేశ్యంతో క్రొత్తజిల్లానేర్పాటు చేయాలని తెల్పారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే మా నెల్లూరు జిల్లానుంచి పొదిలి, దర్శి, కందుకూరు, కనిగిరి ఈ నాలుగు తాలూకాలను తీసి యిందులో కలుపుతారని తెలుస్తోంది. చాలా సంతోషమే. కాని ఈ తాలూకాలను ముక్క చెక్కలుగా చేసి మమ్మల్నిమాత్రం అన్యాయం చేయవద్దని. ముఖ్యంగా యీ నాలుగు తాలూకాలను యదావిధిగా, ఆడివిజను మొత్తాన్నికూడా ఒక జిల్లాలో చేర్చ

వలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri B. Papi Reddy (Alur) :—Mr. Speaker, Sir At the outset I thank the Government for including Somasila Project in the Fourth Plan. I am very thankful to them.

రెండవప్రక్క, గవర్నరుగారి ఆడ్రసు చూస్తే అది చాలా sentimental గా కనబడుతుంది. ముఖ్యముగా మొదటి page చూస్తే, అందులో monsoon వ్యవహారం చెప్పివున్నారు. ఈ monsoon వ్యవహారం మనము తడవ తడవ వింటూనేవున్నాము. దీంట్లో నా సలహా ఏమిటంటే, మనకు ఒక జనసంబంధాల మంత్రిగారు ఉన్నారు; లక్ష్మణ్ బాపూజీగారు. వారు మద్రాసులో వున్న సినిమా actors నందరిని ఎడ్లనో, నందినో, పందికో యిచ్చి యిక్కడికి తీసుకొని వస్తున్నారు. అదే పద్ధతిలో ఈ వరుణదేవుణ్ణికూడా ఆయన కరుణా కటాక్షాలు మనమీద ఉండేటట్లుగా వారైతే సర్దగలరని నాకు నమ్మకం వున్నది. అది కాస్తా ప్రభుత్వము ఆలోచిస్తే బాగుంటుంది.

ఇంకొకటి ఏమిటంటే, ఇప్పుడు M. I. రాజుగారి కమిటీ proposals చదివాను, వి. బి. రాజుగారి స్వాధీనంలో జరిగే ఒక విషయం చెప్పుతున్నాను. మాకు ఒక కలెక్టరును వేశారు. ఆయన non-officials తో మాట్లాడడం చాలా తప్పు క్రింద భావిస్తున్నాడు. ఆయన భావించడమే కాకుండా, B.D.Os conference లో కూడా మీరు non-officials చెప్పినది చేయవలసిన అవసరం లేదని చెప్పివున్నాడు. Non-officials అంటే Legislators కు, పంచాయితీ సమితి Presidents అందరికి కూడా ఆ గౌరవం ధక్కింది అనుకోండి. ఈ పరిస్థితులలో నేను V. B. రాజుగారిని కోరేది ఏమిటంటే, మాకు ఈ అసెంబ్లీ అయిపోయిన తరువాత, మాకు యింక నెల్లూరులో చేయగలిగే పని ఏమీ లేదు కాబట్టి మాకు వెంకటేశ్వర దేవస్థానంలో కల్యాణకట్టలోనైనా నౌకరీ ఇప్పిస్తే బాగుంటుందేమో అనిపిస్తుంది. ఆ కలెక్టరు ఎంతదూరము పోయినారంటే, Chief Minister గారితోపాటు సిద్ధారెడ్డిగారు కూడా మా జిల్లా పర్యటించారు. సిద్ధారెడ్డిగారితో కూడా District Social Welfare Officer పోయినారు. పోతే, ఆయనకు నోటీసు ఇచ్చారు అన్నమాట, నీవు నా permission లేకుండా Minister తోకూడా ఎందుకు పోయినావు అని. తరువాత ఆయన మంత్రిగారితో ఏదో విన్నవించుకొన్నట్లు వున్నది—దీనిభావమేమి తిరుమలేశా తెలుపుమని. తరువాత, కలెక్టరుగారు ఈ drought వ్యవహారంలో కూడా Development Board లో non-officials నందరిని పిలుస్తామని అనుకొన్నారు. Opposition leaders conference లో వి. బి. రాజుగారి సమక్షములో కూడా ఆవిధంగా decide చేయడం జరిగింది. Chief Minister గారు చెప్పారు, ఆ decision జరిగి ఇప్పటికి 2 నెలలు అయినప్పటికినీ ఒక meeting కూడా పిలవలేదు. పంపించే reports ఏమో ఆయన ఇష్టంవచ్చినట్లు పంపిస్తున్నారు. తరువాత crop field estimate చేయడంకూడా ఎట్లా వున్నదంటే percentage basis మీద వున్నది. ముదిరిపోయిన నాకు వేస్తే పండెది అంతంతట్లోనే వుంటుంది. ముదిరిపోయింది చిత్తకార్తిలో నారు వేసినాగాని 85 percent yield ఉంటుందని ద్రాసి పంపించారట. ఇదెమాదిరిగా కర్నూలులో ఒక కమీషన్ వస్తే, ఆయన

కర్నూలులో ఇచ్చిన representations అవ ఏవరగా అక్కడ వుండే వాస్తవాలకి చాలా మారంగా వున్నాయి. ఇవన్నీకూడా మంత్రిగారు ఆలోచిస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను.

తరువాత, ఈ గాంధీ సెంటినరీ సందర్భంలో మన ప్రభుత్వం ఒక గొప్ప విశేషం చేసింది, చాలా అభినందించదగిన విషయం. ముఖ్యంగా బుల్లయ్యగారిని Vice-Chancellor చేశారు. చాలా సంతోషము. ఇదేమాదిరిగా ఇంకొకటికూడా చేస్తే బాగుంటుంది. ఒక ఆరుపెలలనాడు కాస్తో కూస్తో కవిత్వంలో ప్రమేయం వుండే M. L. As కొంతమంది—ఒక 80 మందిదాకా చేర్చాలు చేసి మన గుర్రం జాషువాగారిని పొయట్ లారియెట్ చేయమని చెప్పి యిచ్చినారు. దాని విషయం కూడా ఈ గాంధీ సెంటినరీ సందర్భంలోనే తెలియజేస్తే నుంచిదని నాఉద్దేశం.

ఇక Planning విషయము గురించి చెప్పవలసివస్తే, ఏదో స్కీము తీసుకొంటారు, అది సరిగా చేయడంలేదు. నా constituency లో, ప్రక్కన అత్మకూరు constituency లో protected water supply schemes అని start చేసినారు. అదికూడ కొంత మంగలోడుపని అయిపోయింది. కొన్ని కేవలం కాళ్లు మాత్రం లేచి నిలబడి పోయినాయి. కొన్ని సగం గర్భంలో వున్నాయి, tanks పూర్తి కాలేదన్నమాట, ఇంకా కొన్ని tanks పూర్తి అయికూడా నీళ్లు రాక తంటాలు పడుతున్నారు. సరే, మన రామస్వామిగారిని మటుకు వాళ్ళు వేడుకొంటున్నారు. అక్కడ వుండే ప్రజలు- భక్త రామదాసు చెప్పినట్లుగా — మేముచేసిన నేరమేమి తోట రామస్వామి అని. తరువాత ఈ Telangana safeguards విషయము నేను మాట్లాడ దలచుకోలేదు. కాని పెద్దలందరు కలుసుకొని మాట్లాడుకొని అవి ఉండడం మంచిదని అన్నారు. పీలైనంతవరకు పెద్దలంతా ఆలోచించి చేశారు. ఇప్పుడు మనకు ఒక మాజీ పెద్దమనుష్యుల pact ఒకటి ఉన్నది. Gentlemen's agreement, pact మాజీఅయి పోయిందో, gentlemen మాజీ అయిపోయినారో తర్థం కావడంలేదు. ఆ five years అన్నదానిని ఎందుకు extend చేయవలసివచ్చిందో! Extend చేసినా మా కేమీ అభ్యంతరంలేదు. ఇప్పుడు ఆంధ్ర districts లో అంతా Madras pattern లో collectorate ఉన్నది. Madras Fort St. George pattern అంటారు. ఇక్కడ తెలంగాణా area లో చూస్తే, king koti pattern లో ఆఫీసులన్నీ ఉంటాయి. చాలా meagre personnel ఉన్నారు. కనుక వాళ్లను కూడా మాజిల్లాలో ఉండే Collectorate status కే తీసుకొనివస్తే ఇంకా employment potential కూడా జాస్తి అవుతుందని నా ఉద్దేశము. ఇక పోతే, central sector industries విషయం గురించి ఒకమాట చెప్పి సెలవు తీసుకొంటాను. ఈ central sector industries లో మటుకు, ఎక్కడ జరిగినా జరగకపోయినా, national integration ప్రబ్రహ్మండంగా జరుగుతోంది. ఎట్లాఅంటే ఆంధ్రులను ఒక్కరినీ తీసుకోరు ఇక్కడ అ తా పంజాబు వాళ్లను, వాళ్లను, వీళ్లను తీసుకొని వస్తారు. I have got statistics also, మొన్న 11 వ తేదీన M.Sc. Graduates Senior Scientific Assistants అని చెప్పి మన తెలుగు మంత్రిగారి చేతి లో ఉండే Synthetic Drugs Factory అది రక్షుకావయ్యగారి Port folio లో ఉండేటటువంటిది ఆ factory లో M.Sc. Graduates కావాలని పిలిచారు.

దాంట్లో 10 posts కు 40 మంది వచ్చారు. ఆఖరకు 10 మందిని select చేశారు. పదమందిలో గుడ్డెట్టుగా ఒక తెలుగు వాడికి ఇచ్చారు. మిగతావన్నీ ఉత్తరాది వాళ్ళకు ఇచ్చినారు. ఈ Arya Dravida business కూడా మనకు కొంచెము తెలిస్తే బాగుంటుందేమోనని నా ఉద్దేశము. మనము ఏమో ఇక్కడ తెలంగాణా, ఆంధ్ర అని తగ్గుకొంటూ ఉంటే. ముఖ్యమైన posts అంతా కూడా North Indians కు పోతున్నాయి. అది ప్రభుత్వము గమనిస్తే బాగుంటుందని నా ఉద్దేశము వాళ్లు ఏ విధంగా అంటే percentage basis మీద చెప్పుతారు. మేము 80 percent మీకు ఇచ్చాము. 20 percent Northern Indians కని వాళ్ళు చెప్పుతున్నారు. ఈ పరిస్థితులలో నాకు ఒక చిన్న కథ జ్ఞాపకము వస్తున్నది. ఒకడెవడో Restaurant కు పోయి rabbit meat కావాలన్నాడట. ఆ rabbit meat తింటూఉంటే, వాడికి ఏదో కొంత కసుకుగా తగిలింది ఇదేంది ఇది rabbit meat కాదే అంటే, లేదండి, కొంచెము గుర్రము meat కూడా కలుపుతామని అన్నారట. అయితే గుర్రము meat జాస్తిగా ఉన్నదే అన్నారట. అంటే, 50, 50 basis మీద కలుపుతాము అన్నాడట. ఈ 50 50 basis ఎట్లా అంటే, ప్రతి ఒక కుందేలుకు ఒక గుర్రాన్ని కలుపుతాము అని బదులు చెప్పారట. అదే విధంగా ఈ 80 percent, 20 percent ఉద్యోగాలు మనకు వస్తున్నాయన్నమాట. ఇంకొంటి ఏమిటంటే ఈ రోజు నా మిత్రుడు ఒక విషయం నా దృష్టికి తీసుకొని వచ్చాడు. అదేమిటంటే Siri Silk లో 22 యేళ్లుగా పని చేస్తున్నటువంటి రాజిక్ మోహన్ అని సికింద్రాబాద్‌లో పుట్టిన పిల్లవాడు, అతనిని ఈ నాడు "Your services are not neccesary" అని చెప్పి అయినను retrench చేసినారు ఈ పరిస్థితులలో పెద్దపెద్ద ఉద్యోగాలు అంతా పోతున్నాయి. మనమేమో చిల్లర ఉద్యోగాలతో తంటాలు పడుతున్నాము. ఇది ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(1) పి. వెంకటేశం (ధర్మవరం) :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో క్షామ విషయం విపులంగా చెప్పారు. అయితే శాశ్వత క్షామ నివారణ విషయంలో చాలాచాలా కొద్ది మాటలు చెప్పారు ఆ విషయంలో నేను కొంత చెప్పదలచుకొన్నాను ఈ శాశ్వత క్షామ నివారణకుగాను రాబోవు సంవత్సరంలో ఎంత కేటాయింపబడుతున్నదనిగాని, లేక వాగ్దత్త పంచవర్ష ప్రణాళికలో ఎంత డబ్బు కేటాయింపబడుతున్నదనిగాని వారి ప్రసంగంలో తెలుపలేదు. అనంతపురం జిల్లా తదితర జిల్లాలు క్షామంతో బాధపడుతున్నాయనిగాని, వాగ్దత్త ప్రణాళికలో శాశ్వతంగా ఎంత డబ్బు నివారణకుగాను కేటాయింపబడుతున్నది అనేది వారు ప్రసంగంచేయనందుకు మేము విచారపడుతున్నాము. తరువాత మనరాష్ట్రంలో వ్యవసాయము మొదటి పరిశ్రమ, దాని తరువాత రెండవ పరిశ్రమ చేనేత పరిశ్రమ అని చెప్పదగినది. ఆ చేనేత పరిశ్రమ విషయం గురించి గవర్నరుగారు తమ ప్రసంగంలో ఒక ముక్కయినా తెలుపనందుకు మేము విచారపడుతున్నాము. ముఖ్యంగా 80 లక్షలు జనము మన రాష్ట్రంలో ఈ పరిశ్రమపైన ఆధారపడియున్నారు. చేనేత సొసైటీకి ఆర్థికంగా ప్రభుత్వము ఇప్పుడు ఎక్కువగా సహాయం చేయలేదనే విషయం తమకు తెలిసే ఉన్నది. ఎన్ని సార్లు చెప్పుకొన్ననూ rebate గురించి మన ఆంధ్ర సొసైటీకి డబ్బు ఇవ్వలేదనే

విషయం అందరికి తెలిసినదే. ఇటువంటి దుస్థితి రావడానికి ప్రభుత్వము ఆర్థిక సహాయము చేయనందుకేనని చెప్పవలసి యున్నది. ఆర్థిక సహాయము ఒక Central Bank గాని, లేక Reserve Bank గాని వారికి ఇవ్వనందుకు కారణం ఏమిటంటే, ప్రభుత్వము బొత్తిడి తీసుకొని వచ్చి ఆ బ్యాంకులకు డబ్బు యివ్వమని బొత్తిడి తీసుకోనందుకు ఈ సొసైటీలు చక్కగా పనిచేయక నిలబడి ఉన్నాయని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. తరువాత ఈ చేనేత గుడ్డలు marketability కి గాను తగిన ప్రయత్నంకూడా మనప్రభుత్వము ఎక్కువగా తలపెట్టలేదు అనే విషయం మనము తెలుసుకోవలసి యున్నది. ముఖ్యంగా పట్టు పరిశ్రమ కొన్ని గ్రామాలలో, ముఖ్యంగా ధర్మవరము, నారాయణపేట, ఇటువంటి గ్రామాలలో ఈ పట్టు పరిశ్రమ జరుగుతున్నది. కాని ఆ పరిశ్రమ అభివృద్ధికిగాను ప్రభుత్వము తోడ్పడలేదు.

ONE HOUR DISCUSSION ON THE PRICES OF SUGARCANE

(శ్రీ డి. భాస్కరరావు (కంకిపాడు) :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో నేడు చెరుకు పండించే రైతులను కలవరపరుస్తున్న పెద్దసమస్య-ప్రయివేటు మిల్లుయజమానులు గవర్నమెంట్ నిర్ణయించిన 110 రు ధర చెల్లించకపోవటం ఒక ప్రధానమైన విషయము. ఎకరానికి 500 రు. లు మొదలుకొని వెయ్యి రూపాయల వరకు పెట్టుబడిపెట్టి ఎక్కడో అప్పుతెచ్చి చెరకు పండించిన రైతులు గతసంవత్సరంలాటు వస్తుందన్న ఆశతో మరింత పెచ్చుఖర్చులు జరపగా-110 రు లు ధర నిర్ణయించటానికి బదులుగా 100 రు. లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినా—మిల్లుయజమానులు దానికి వెనుకాడటం చెరకు ఉత్పత్తిచేసే రైతులకు చాలా అశాభంగం కలిగించింది. ప్రయివేట్ మిల్లులు ఆంధ్రప్రదేశ్‌లో పదిహేనూ ఉన్నవి. ఆ పదిమిల్లుల్లో రోజుకు 16 వేలటన్నుల చెరకును క్రషింగు చేయవలసిఉన్నది. తద్వారా మనకువచ్చే ప్రాజెక్టాక్సు, సెంట్రల్ గవర్నమెంట్‌కు వెళ్లేటటువంటి ఎక్సైజు డ్యూటీ బస్తాకు 85 రు. చొప్పున రావలసించి—ఇన్నిరోజులుగా క్రషింగు జరగకపోవటంవల్ల—ప్రభుత్వానికి రాక ఎంతో నష్టపడుతున్నది. ఎన్నో వందలు వేలు ఖర్చుపెట్టి పెట్టుబడిపెట్టి కష్టపడి, చెమటోడ్చి చెరకుపండించిన రైతులకు—ఇంతవరకు క్రషింగు చేయటానికి చెరకు కట్ చేయకపోవటంవల్ల—వచ్చే నష్టం విపరీతంగా కనిపిస్తున్నది. మొత్తం రాష్ట్రంలో ప్రయివేటు మిల్లులక్రింది ఉన్నరైతులు యావత్తు పండించిన చెరకు 20 లక్షల టన్నుల లదాకా ఉంటుంది. కోఆపరేటివు మిల్లులుగాని, ప్రభుత్వమిల్లులుగాని క్రషింగు చేసేది 11 లక్షలకంటే పెచ్చుఉండని పరిస్థితిలో ప్రయివేటు యజమానులక్రిందనే పెచ్చుమందిరైతులు ఉన్నారనే విషయము జాగ్రత్తగా గమనించాలి. ప్రభుత్వయాజమాన్యముక్రింద ఉన్న బోధన ఫ్యాక్టరీ 100 రు లు ఇవ్వటానికి సిద్ధపడి ఉండగా, రైతులయాజమాన్యముతో ఏర్పడిన కోఆపరేటివు మిల్లులలో 100 రు. లు ఇవ్వటానికి సిద్ధపడిఉండగా, ప్రయివేటు మిల్లుయజమానులు మాత్రం 100 రు లు తాము చెల్లించలేమని 80 రు. లకు మించి చెల్లించటానికి శక్తిలేదని చెప్పటము చాలా సామాన్యము

అనిపించుకుంటుంది. చారుచెప్పే వాదన—బస్తా పంచదార 200 రు. యావరేజ్ ఉన్నప్పుడు-గవర్నమెంట్ నిర్ణయించిన మినిమమ్ రేటు 77 రు. 75 పైలు ఉండగా, దానికిపెచ్చుగా ఇంకొక రెండురూపాయలుమాత్రమే చెల్లించగలమని అంతకంటె పెచ్చు చెల్లించలేమని చెబుతున్నారు. గతసంవత్సరం 110 రు. లు ఉన్నప్పుడు ఫ్యాక్టరీలన్నింటికీ కలిపి కోట్ల రూపాయలు ఆదాయము వచ్చింది. ఆ ఫ్యాక్టరీ యజమానులకు వచ్చినలాభంలోకంటె మొత్తం చెరకుఉత్పత్తిదారులైన రైతులకు వచ్చినలాభం మూడోవంతు, నాలుగవవంతుకంటె పెచ్చు లేదనే విషయాన్ని గమనంలోనికి తీసుకోవాలి. అట్టి పరిస్థితిలో 100 రు. లు చెల్లించలేకపోవటం అనేవిషయమే ఇందులో లేదు. 200 రు. ల రేటు యీ సంవత్సరం మొదట్లోగాని మధ్యలోగాని, చివరిలోగాని అమ్మబడి ఉండలేదు. 250 రు; 270 రు; 300 రు. ల వరకు ఇవాళ సుగర్ అమ్ముతుంటే (రిటెయిల్‌గా చూసినా. టోటల్‌గా చూసినా ఆరేటున మనకు అమ్మబడుతున్నప్పుడు) "మేము 200 రు. లు యావరేజు రేటు చూసుకొంటే, 2 రు. లకు మించిఎక్కువ మేం చెల్లించలేమని" చెప్పి ప్రయివేటు మిల్లు యజమానులు చెబుతున్నారంటే, ఇది ప్రభుత్వాన్ని తిరస్కరించటముమాత్రమేగాక—తాము ఏరైతులమీద ఆధారపడి ఇన్ని సంవత్సరాలుగా మిల్లులు నడుపుతున్నారో వారియొక్క శ్రమతీసుకొని, వారియొక్క పెట్టుబడి తీసుకొని మొత్తలాభం సేకరిస్తున్నారో, ఆరైతులకు చాలా విఘాతమైన విషయమని చెప్పటానికి ఎట్టి సందేహములేదు. ప్రయివేటుమిల్లు యజమానులు ఒక కరపత్రముద్వారా శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకు చేసిన విజ్ఞప్తిలో ఒకమాట అన్నారు "కొలదారుకు మాత్రమే ఇది చెందుతున్నది; అసలు భూఖామందులకు ఇది చెందటములేదు." అనేమాట వారు వారి విజ్ఞప్తిలో ప్రకటించారు అంటే వారిఉద్దేశ్యములో—కొలదార్లు రైతులు కానట్లు వారు చిత్రీకరించటము చాలా అసభ్యముగా కనబడుతున్నది. ఒకవేళ భూస్వాములకు అది లభ్యం కావటము లేదనేది వారికి ఉన్నప్పటికీ - నేడు భూస్వామి అని అనుకొనే వారు భూమిని కొలుకు ఏ రేటు మీద ఇస్తున్నారంటే రొక్క రూపంలో ఇవ్వటంలేదు. టన్నుల రూపంలో ఇస్తున్నారు. అందుచేత వారికి నిజంగా భూఖామందుల మీద ఆధ్యాయత ఉన్నట్లయితే వారు ప్రభుత్వం చెప్పిన 3.00 రు. రేటు చెల్లించినట్లయితే అది సరాసరి రైతులకు చెందుతుంది. వారు చెప్పిన 200 రు. లు యావరేజి ఎప్పుడూ లేదు. ఏపరిస్థితులలోను దానికంటె పెచ్చుయే ఉన్నది. కాబట్టి వారి వాదన సక్రమమైనది కాదని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో చెరుకు రైతులు విపరీతంగా బాధపడుతున్నారు. ప్రతి రోజు వారు చెరుకును కొట్టి ఫ్యాక్టరీలకు పంపవలసిన పరిస్థితిలో ఇవాళ ఆ రైతులయొక్క చెరుకు వాళనమై పోతూఉండగా - ప్రభుత్వం చెప్పిన సక్రమమైన రేటును ఇవ్వటానికి నిరాకరించి ఆ రైతులను గమనించకుండా ఉండటం చాలా అసందర్భంగా ఉంది. ఇవాళ పార్లమెంట్‌లో రాజ్యసభలో వచ్చిన వివరణ చూస్తే అక్కడ జగజీవన్‌రాంగారు, పిండేగారు చెప్పినదానినిబట్టి చూస్తే—యీ డికంట్రోలు నిష్టమ్‌వల్ల మినిమమ్ రేటు పైన పెచ్చు ఇవ్వటానికి సావుకాశం ఉన్నది. అని

వారు చెప్పటం మనం గమనించవలసి ఉన్నది. రైతులు పడుతున్న బాధలు, వారు పెట్టిన పెట్టుబడి నాశనం అవుతున్న స్థితి గమనించి, మిల్లర్స్ చెప్పే వాదనకు ఏ మాత్రం ప్రోత్సాహం ఇవ్వకుండా ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 100 రు. ప్రకటించి ఏ మన్ననలయితే పొందిందో ఆ మన్ననలు నిలబెట్టుకోటానికి దానిని సక్రమంగా అమలు జరగజేటటువంటి వ్యవస్థను రూపొందించి చెరుకు రైతులయొక్క నష్టాల్ని నివారించవలసిందని నేను యీ సభ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— మన రాష్ట్రంలో ఉన్నటువంటి 19 పంచదార ఫ్యాక్టరీలలో చాలా కొద్ది మాత్రమే క్రషింగ్ ప్రారంభించినవి. అక్టోబరు 28 నుండి ప్రారంభించబడవలసిన ఫ్యాక్టరీలు ఇప్పటివరకు ప్రారంభించబడకపోవటం వల్ల—ముఖ్యంగా ప్రయివేటు ఫ్యాక్టరీలయొక్క వివరాలే మనం తీసుకొన్నట్లయితే—రోజుకు 16 వేల టన్నులు చెరుకు క్రషింగ్ కావలసినది యీ రోజు జరగటంలేదు. 16 వేల బస్తాల పంచదార దిగుబడి కావలసినది లేకుండాపోయినది. బ్రాడ్షన్లో వచ్చిన యీ లోటే కాకుండా రాష్ట్రానికి రావలసిన పర్చేజ్ టాక్స్, కేంద్ర ప్రభుత్వానికి రావలసిన ఎక్సైజ్ డ్యూటీలలో కూడ నష్టం వస్తుంది. చెరకు ఉత్పత్తిదారులకు, మన రాష్ట్రప్రజలకు, ప్రభుత్వానికి అందరికి కూడ తీవ్రమైన నష్టం కలిగిస్తున్నటువంటి యీ క్రయిసెస్ యీ రోజున ఎందుకు వస్తున్నదీ అన్నది మనం జాగ్రత్తగా చూడాలి. ఇంతకుముందు నా మిత్రులు చెప్పారు. కేంద్రప్రభుత్వం మినిమమ్ ప్రైయిస్ నిర్ణయించింది. కాని రైతాంగం యీ సంవత్సరం అడుగుతున్నది ఏమిటంటే "వారు నిర్ణయించిన కనీస ధర యీ రోజు గిట్టుబాటు కావటంలేదు, పంచదార ధరవరల మాట అటుంచి రైతు తాను పెట్టిన పెట్టుబడికి తగిన ఫలితం రావటం లేదు, కాబట్టి ఎక్కువ రేటు ఇవ్వాలి. అని అంటున్నారు. రైతు తాను ఎంత పెట్టుబడి పెట్టాడో, తనకు కనీస లాభం ఎంత రావాలో అన్నది జాగ్రత్తగా చూసినట్లయితే, బ్రోడక్షన్ ఖర్చులు, వగైరా చూసినట్లయితే "నాకు కనీసం టన్నుకు 120 రు. ఇస్తే తప్ప గిట్టుబాటు కాదు అని రైతులు చెబుతున్నారు. ఇది సమంజసమైనదా, కాదా అన్నది జాగ్రత్తగా ఆలోచించాలి. మిల్లుయజమానులు మొత్తం చెరకు పండిస్తున్న రైతులయొక్క పెట్టుబడిమీద అతడికి తన కుటుంబ జీవనం గడుపుకొనుటకు కావలసినటువంటి డబ్బు వస్తుందా లేదా అన్నది ఆలోచించకుండా, ఎంతసేపూ పంచదార ధరతోను, ఆ సిస్మాలెక్కలు కట్టి వారి ఇంటర్ నెషనల్ మార్కెట్ వారి సాధక బాధకాలు దృష్టిలో పెట్టుకొని వాదిస్తే ఉపయోగం లేదు. ఇవాళ చెరకు పండించే రైతాంగం కనీసం 125 రు. లు అయినా ఇవ్వాలని ఎందుకు అడుగుతున్నారు? ఒక ఎకరానికి యావరేజ్ 30 టన్నులు చెరకు పండినట్లయితే, 125 రు. లు టన్నుకు ఇస్తే, 3,750 రు. ఆదాయం వస్తుంది. అందులో ఖర్చులు ఎంత అవుతున్నాయి? ఇవాళ మా ప్రాంతంలో ఉత్పత్తి ఖర్చులు 1,500 రు. నుండి 2 వేల రు. ల వరకు ఎకరానికి తప్పనిసరిగా అవుతున్నాయి. అది నిజమో కాదో ఎవరైనా వచ్చి చూడవచ్చును. 1500 రు. నుండి 2 వేల రు. ల వరకు ఉత్పత్తి ఖర్చులు పోతే, ఇక మిగిలినదానితో వచ్చే సంవత్సరం పెట్టుబడి పెట్టుకొంటారా?

వారి కుటుంబ జీవనమే గడుపుకొంటారా? ఈ పరిస్థితిలో కనీసం తక్కువలో తక్కువ 12½ రు. లు ఇవ్వాలని యీ సంవత్సరం రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల మహాసభలో వారు అడిగారు. అన్ని ఫ్యాక్టరీ పరియాల ని రైతాంగం అడుగుతున్నారు; వారు 80 రు. లు మించి ఇవ్వమంటున్నారు. పోనీ 100 రు. లు ఇవ్వండి" అని చెప్పారు. నిజానికి ఆ రేటు 100 రు. లు న్యాయమని అనటానికి వీలులేదు. అయినప్పటికీ ప్రస్తుతపరిస్థితులలో ముఖ్యమంత్రిగారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చానిని నిర్ణయించారు. చానిని కూడా ప్రయివేటు మిల్లులవారు ఖాతరు చేయటంలేదు. ఈ పరిస్థితులలో ఆ మేనేజ్‌మెంట్ వారు చెబుతున్న ఆర్గ్యుమెంట్ చాలా వైపరీత్యంగా ఉంది నిన్ననే సౌత్ ఇండియన్ సుగర్ మిల్స్ అసోసియేషన్ వారు ఇచ్చిన పెద్ద మెమోరాండం చూసినట్లయితే చాలా విచిత్రమైన వాదన కనబడుతున్నది. వారు ఏమి అంటున్నారు? ఈ సంవత్సరం ఫ్రీ మార్కెట్‌లో మాకు అమ్ముకొనే పర్సంటేజ్ తగ్గిపోయింది. లెవీ ఎక్కువైంది; ఫ్రీ మార్కెట్‌లో అమ్ముకొనేటటువంటిది పోయింది; కాబట్టి levy ఎక్కువైంది, free marketలో అమ్ముకోగలిగింది తక్కువ అయింది. excise rebate మాకు తగ్గింది కాబట్టి మేము గత సంవత్సరం యిచ్చినట్లుగా 110 రూపాయలు యివ్వడం అసాధ్యం అని చెపుతున్నారు. అంతేకాకుండా 200 రూపాయలకు మించి average free market ధర, ఈ సంవత్సరము పంచదార ధర గిట్టుబాటు ఉండదని అంటున్నారు. ఇది నిజమా అని అడుగుతున్నాను. మొన్న మొన్న కేంద్రము release చేసిన stocks అన్నీ marketలోకి వచ్చిన తరువాత 4 రోజులు కొద్దిగా తగ్గినట్లే తగ్గి వెంటనే 800 రూపాయలకు వెళ్ళింది. Consumer దృష్టితో చూసే మాట అయితే ఇంకా ఎంత వరకు వెళ్ళి పోతుందో? సామాన్యంగా market యొక్క trend చూసినట్లయితే తప్పనిసరిగా ఈ సంవత్సరం 800 రూపాయల నుంచి, 400 వందల రూపాయల వరకు sugar యొక్క ధర వెడుతుందనేది స్పష్టంగా కనిపిస్తున్నది. కాబట్టి management చెబుతున్న వాదన, average న 80 రూపాయలు అని లెక్కలు వేయడం, అసలు ఈ linking method తప్పు, పంచదార ధరకు link చేయడం అనేది సరైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. చెరకుకు ఎక్కువ ధర అడిగే మాట అయితే పంచదార ధర పెంచేస్తాము అని చెప్పడంకోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ రకంగా మొత్తంమీద ఒక తప్పుడు మార్గంలోకి దీనిని దించడానికి వీరు ప్రయత్నాలు చేస్తున్నారు. గత సంవత్సరం 110 రూపాయలు యిస్తే సీజామ్ షుగర్ ఫ్యాక్టరికి 2.90 కోట్లు లాభం వచ్చినది. వ్యయ్యూరు ఫ్యాక్టరీకి 2-90 లక్షలు లాభం వచ్చింది. ఏటికొప్పాక sugar factory కి సంబంధించినంతవరకు 16 నుంచి 17 లక్షల వరకు నికరమైన లాభం వచ్చినది. గత సంవత్సరం రు. 110 లు చెల్లిస్తే వచ్చిన లాభాలు నేను చెపుతున్నాను చోడవరం sugar factory కి 7, 8 లక్షల వరకు net profit ఉన్నది. అటువంటి పరిస్థితులలో ఈ సంవత్సరం అంతకంటె తక్కువపెట్టి ఏవో కొన్ని సాధక బాధకాలు ఉన్నాయని అంటున్నారు. కాబట్టి ఆంధ్ర ప్రభుత్వం కొంచెం జాగ్రత్తగా ఆలోచించాలి. కొంచెం తగ్గించి 100 రూపాయలు యివ్వండి అంటే అదికూడ సాధ్యంకాదు అంటే యిదిచాల అన్యాయమైన విషయమని.

చెపుతున్నాను. 80 రూపాయలకు మించి యివ్వడానికి వారు ఏమాత్రం అంగీకరించడం లేదు. Co-operative sugar factories అంగీకరించాయి అంటే నష్టం కోసం వారు అంగీకరించారు అంటారా? నేను నమ్మలేను. Co-perative sugar factories మా ప్రాంతంలో 4 ఉన్నాయి. వారిని అడిగితే 100 రూపాయల వరకు యివ్వడానికి సావకాశం ఉన్నదని వారు చెపుతున్నారు. Co-operative factory లలో ఒకటి రెండు blacksheep లేకపోలేదు. ఉదాహరణకు తుమ్మపాల పంచదార ఫ్యాక్టరీలో వారు అంగీకరించడం లేదని నాకు భోగట్టా తెలిసింది. 110 గత సంవత్సరం యిచినప్పుడు 350 రూపాయలు average free market price వచ్చినప్పుడు 41 లక్షల రూపాయలు నష్టం చూపించిన factory అది ఒక్కటే. రాష్ట్రం మొత్తంపైన అన్ని ఫ్యాక్టరీలకు లాభాలు వస్తే యిది ఒక special case దీనిని గురించి ఎక్కువ చెప్పవలచుకోలేదు. కాబట్టి తగిన చర్యలు తీసుకొని చెరకు ఉత్పత్తిదారులకు న్యాయం కలిగించవలసిందని కోరుతున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి :— అధ్యక్షా, చెరకు ధరలు రైతుకు ఉన్న నష్టం గురించి ఒక ఉదంతం మనవి చేస్తాను. గత సంవత్సరం రైతుకు 110 రూపాయలు యిస్తే ఎకరానికి, 400, 500 మిగలడం మహా కష్టం అయింది. చెరకు తోట మొదటి దుక్కు లగాయితు చెరకు ఫ్యాక్టరీకి తోలేవరకు అయిన అన్ని ఖర్చులు లెక్క వేసుకుంటే ఎకరానికి రు. 500 మిగలడం బహుకష్టం అయింది. పైరుపంటవల్ల పెట్టిన పెట్టుబడిపోయి, కనీసం 20 బస్తాలు పండితే రు. 800 ఆదాయం వచ్చే పరిస్థితిలో రైతు ఉన్నాడు. అట్లాంటప్పుడు రైతుకు గిట్టుబాటు కానటువంటి ఈ చెరకు ప్రమేయాన్ని ఎందుకు తీసుకోవాలి? రైతుకు ఎంత నేపు కావలసింది నాలుగు డబ్బులువచ్చే వ్యవసాయం పెట్టుకోవడం అతని సాంప్రదాయం. ఈ ఫ్యాక్టరీలలో గతంలో జరిగిన చానిని తట్టుకొన్నప్పటికీ ఈ సంవత్సరం ఫ్యాక్టరీ యజమానులు అందరు కలిసి ఒక విధమైన దుస్తంత్రాన్ని తయారుచేసి రైతులకు ఏవిధంగానైనా యిబ్బంది కలిగించి. అధిక లాభాలను ఆశించి ఉన్నారు. గతసంవత్సరంలో ఒక్కొక్క ఫ్యాక్టరీవారు ఆడిన capacity ని బట్టి 30 లక్షలు. 40 లక్షలు లాభాలు పొందారు. ఆ లాభంద్వారా రైతుకు ఏమైనా లాభం వస్తున్నదా? ఏమీలేదు. ఇల్లాంటి రైతులమీద వీరందరు కలిసి కట్టుకట్టి 80 రూపాయలే యిస్తాము అంటున్నారు. అసలు 100 రూపాయలు కూడ రైతుకు గిట్టుబాటుకాదు. బ్రహ్మానందరెడ్డిగారియందు ఉన్న గౌరవం, ఆంధ్రదేశ ప్రభుత్వంయందు ఉన్న గౌరవాన్ని రైతులు మనస్సులో పెట్టుకొని, పెద్దలు చెప్పారుగదా అనే భావాన్ని మనస్సునందు యిడుకొనివారు అంగీకరించినప్పుడు ఫాక్టరీ యజమానులు అంగీకరించకపోవడం నాకు ఆశ్చర్యకరంగా తోస్తున్నది. ఫాక్టరీ యజమానుల నిర్ణయమే నిర్ణయమా? రైతుకు ఉన్నకష్టాన్ని, ఫాక్టరీ వారికివచ్చే అధిక లాభాన్ని దృష్టియందుంచుకొని చెప్పిన న్యాయమైన తీర్పును అంగీకరించకుండా ఏమి చేద్దామని వారి అభిప్రాయమో విపులంగా ఆలోచించవలసియున్నది ఏమి చేసినా, ఎవరికి కోపం వచ్చినా, ఫాక్టరీ యజమానులకు కోపం వచ్చినా పేద రైతు మీదనా? రైతు జీవనం ఎట్లా సాగుతుంది

వాడు చేసే కృషి ఏమిటి? వాడికి మిగిలేది ఎంత? వాడు ఎట్లా బ్రతుకుతున్నాడు అనే లెక్కలు తీసుకొన్నప్పుడు ఈ ధర ఎంత మాత్రము గిట్టుబాటు కాదు. కానప్పటికికూడ వారు మంచికోసం గౌరవంగా ఒప్పుకున్నారు. అలాంటి పరిస్థితిలో ఫాక్టరీవారు మేము ఒప్పుకోము అనే ఈ కట్టుదిట్టాలు చాల దూర దృష్టితో యోచించాలని మనవి చేస్తున్నాను. వీరు అధిక లాభాలను ఆశించి ఉత్పత్తిదారును దెబ్బకొట్టాలనే ఊహను మానుకొని వారికి వ్యవసాయంలో తోడ్పడి, priority యిచ్చి దాని అభివృద్ధికి కృషి చేయడంపోయి రైతు అభివృద్ధిని కుంటుపరచాలనే సంకల్పంతో వారు అధికలాభాలను పొందాలనడం న్యాయం కాదు. జలపత్రంగానైనా వారికి సరైనటువంటి విధానం చెప్పాలని నేను కోరుతున్నాను. రైతుకు season అప్పుడే దగ్గరకు వచ్చినది. చెరకు తయారయ్యే time వరకు యిలా చేస్తూ ఉంటారు. చివరకు బెల్లం ధరను ఆధారంగా పెట్టుకొని ఫాక్టరీ యజమానులు ready గా ఉంటారు. ఈ లోపల బెల్లంధర పెరిగి, export అని అన్నారా మళ్లీ వాళ్ళే కాళ్ళ బేరానికి వస్తారు. వాళ్ళ దగ్గర రెండు సూత్రాలు ఉన్నాయి. అందితే శిఖ, అందకపోతే కాళ్లు పట్టే పద్ధతి చేస్తూ ఉంటారు. రైతు అమాయకుడు. 100 కి 80, 90 మంది విద్యా విజ్ఞానం లేనటువంటి రైతులు. వాళ్ళ కష్టాలను తేటతెల్లంగా చెప్పుకోవాలంటే వారికి పెద్దల దర్శనం దొరకడం కష్టం. మాలాంటి వాళ్ళం సభలలోను, వేదికలపైన, మీ దగ్గరకు స్వయంగావచ్చి చెప్పుకోవడం జరుగుతుంది. పెద్దలు యిచ్చిన ఈ తీర్పులో తప్పు అని ఏ భావాన్ని పురస్కరించుకొని చెప్పగలిగారో వారిని ఒక public సమావేశానికి రమ్మనమనికూడ కోరాలని నేనుచెపుతున్నాను. ఇన్ని లాభాలు తీసుకొని యింకా ఏమిటి ఈ పేచీ? ఒక ప్రధానమైన point, ఇప్పుడు ఈ season చాల దగ్గరకు వచ్చింది. ఇంకా ఎక్కువ వాయిదా వేయకుండా తొందరగా ఫాక్టరీ యజమానులను పిలిపించి వారి అనుమతిని తెలియ జేయమనండి. అలాకాని పక్షంలో మేము రైతులము ready గా ఉన్నాము. వారిని తప్పుకోమనండి. Co-operative basis మీద జాతీయం చేయండి. మేము సిద్ధంగా ఉన్నాము. రైతాంగం ఎంతో కొంత కనీస rate ను నిర్ణయం చేసుకొని, అయిన ఖర్చులు పోయి, మిగిలినటువంటి దానినే అపేక్షిస్తారు. మీకు కావలసిన యితోధికమైన సహాయ సంపత్తిని అన్నిటినీ రైతాంగంద్వారా యివ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను. అంతేగాని rate లో ఒక సూది మొన మోపినంత back అయ్యేటటువంటి weakness కనబడిందా వారు ఈ అసరా పట్టుకొని రైతాంగాన్ని ఏవిధంగాను అభివృద్ధికి రాకుండా భూమి మట్టం చేయడానికి సంసిద్ధంగా ఉన్నారు అనేది సత్యం. ఈ నిర్వహణలో తమరు ఎంత మాత్రం ఏమరుపాటు కాకుండా రైతులకు న్యాయం కలిగించమని మనవి చేసుకుంటూ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యకు నా అభినందనలు తెలియ జేస్తూ శెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

శ్రీ టి. సత్యవారాయణ (శ్రీకాకుళం) :— అధ్యక్షా, రాష్ట్రంలో చెరకు ధరకు సంబంధించి ఈ prices చాల దురదృష్టకరమని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరపున టన్నుకు 100 రూపాయలు అని ధర నిర్ణ

యించారు. అది రైతులకు తృప్తికరంగా లేదు. Millers కు అసలు లేనే లేదు. గత సంవత్సరం యిచ్చిన 110 రూపాయలు ధర ప్రభుత్వం నిర్ణయించాలి. రైతుకు అందజేయాలని నేను మనవి చేస్తున్నాను. అసలు ధర అనేది లేకపోతే incentive ఉండదు. ఉత్పత్తి చేసే వాడికి లాభం ఉండదు కనుక ఉత్పత్తి తగ్గుతుంది. గత సంవత్సరం 110 రూపాయలు ధర యివ్వడంవల్ల రైతులు దీనిని incentive గా తీసుకొని ఈ సంవత్సరం విపరీతంగా చెరుకు వేశారు. నేనుకూడ చెరుకు పంటవేసి ఉంటిని. కనీసం 2,000 ఖర్చు అవుతుంది తక్కువ కాదు. 2,000 ఖర్చుపెట్టి వేస్తే 25 టన్నులు వస్తుంది. 100 రూపాయల ధర ప్రకారం అమ్ముకుంటే రు. 2,500 లు వస్తుంది. 500 రూపాయలు మిగులుతుంది రైతుకు. ఆధైనా స్వంతభూమి అయితే. ఆ భూమి కూడ యింకోచోట ఎవరి దగ్గరినైనా lease తీసుకుంటే యిక రైతుకు మిగిలేది ఉండదు. ఇలాంటి పరిస్థితులలో నూరు రూపాయిలు కూడా యీనాడు మిల్లర్సు యివ్వడానికి అంగీకరించడం లేదంటే అది చాలా దురదృష్టకరమైన విషయమని మనవిచేస్తున్నాను. వారు లెక్కలు యిచ్చారు, అవి తప్పు. ఈనాడు ఓపెన్ మార్కెట్‌లో షుగర్ ప్రైస్ 800 రూపాయిల పైన వున్నది. వాడు 600 రూపాయిలు అంటున్నారు. ఇలాంటి పరిస్థితులలో రైతుకు గిట్టుబాటు అయ్యే ధర ఎంత అని అడుగుతున్నాను. ఏ పరిస్థితులలోను దీనిని తగ్గించడానికి వీలులేదు; టన్నుకు యింకొక పది రూపాయిలయినా పెంచమని నేను అభ్యర్థిస్తున్నాను. ఈనాడు రైతుకు స్పష్టంగా యింత ధర లభిస్తుందనే ఎస్యూరెన్స్ ప్రభుత్వంవైపు నుంచి లేకపోతే రైతు పంట పండించే పరిస్థితిలో ఎంతమాత్రం వుండడని మనవిచేస్తున్నాను. ఎకరానికి రెండువేల రూపాయిలపైన ఖర్చుపెట్టి పండించి, యింత ఆదాయం దానిపై వస్తుందనే పరిస్థితి లేకపోతే రైతాంగం పరిస్థితి ఎంత ఆందోళనకు దారి తీస్తుందో యోచించవలసినదిగా కోరుతున్నాను. అయిదేళ్లవరకూ ఒక స్టెబిలైజ్డ్ ప్రైస్ వుండాలి; అలాంటి ఎస్యూరెన్స్ ప్రభుత్వం వైపునుంచి యివ్వవలసినదిగా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మిగతా రాష్ట్రాలతో చూస్తే యీ నూరు రూపాయిలూ చాలా తక్కువ. ఆలిండియా ప్రైస్ రు. 140 వున్నది. కొన్నిచోట్ల రు. 210 వరకు యిచ్చారు. ఇది లక్షలాది రైతాంగానికి సంబంధించిన విషయం. వారికి గిట్టుబాటు అయ్యేధర యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. రైతాంగాన్ని neglect చెయ్యకూడదు. ప్రభుత్వం రైతు నష్టపడకుండా చూడవలసివున్నది. బ్రహ్మానందరెడ్డిగారి రాజ్యములో రైతు నష్టపడడని, రైతుకు ఎటువంటి అవమానము జరగదని, రైతుయొక్క పరిస్థితిని ప్రభుత్వం ఎప్పుడూ కాపాడుతూ వుంటుందని, నిరూపించవలసివున్నది రైతాంగం మేలు కోరకు, కనీసం గత సంవత్సరం ధర నూలు పది రూపాయి అయినా యీ సంవత్సరం కూడా యివ్వాలని నేను కోరుతున్నాను.

Sri P. Narasa Reddy (Nirmal) :—Sir, this is a matter of very great urgent public importance inasumuch as thousands of cultivators who have grown sugarcane are now facing a great financial crisis because of the attitude taken by the 10 private factories not to take the cane at the price fixed by the Government-that was not even reasonable and that was less than what was prevailing last year

These factories crush about 16,000 tons per day and one ton is equivalent to one bag and there would be colossal loss for the country and the State Government is losing its income of about Rs. 80,000 daily and the Central Government is losing Central excise of 5.64 lakhs. Apart from the thousands of cultivators, the State is also losing and the consumer is also not getting sugar. One doubts what the policy of the Government of India is. Neither it has been a policy to have a full control right through nor de-control right through. It has been a partial policy. The Central Government perhaps thought that they could see that the farmer would get a better price and the private millers would get some more profit so that there may be an incentive for the cultivator and the private miller. Last year under the policy of 60% control and 40% open trade the private persons earned colossal profits in the private sector. For example, Bodhan with a crushing capacity of 6½ lakh tons-when it could crush 2,31,000 tons earned a profit of Rs. 2.44 crores. Can we just imagine what the K.C P. at Vuyyur and the other private factories would have earned when they crushed 3,90,000 tons and 2,60,000 tons at their respective places. Therefore, Sir profits have gone to colossal digits-to crores of rupees. I would congratulate the Government for guaranteeing a minimum price of at least Rs. 100 but the private millers also want more profits; they are not content with what they had last year; it must be a case of fat growing with eating. They think that it is so easy-a few, handful millers to control thousands of ryots by refusing to take their sugarcane; they not only make the State suffer, but the consumer also suffer and more so the cultivators who are the back-bone of the industry and who are the persons who toil and bring raw material to them. In disregard of all this the factory owners are only mindful of their profits and they want to dictate terms not only to the Government but also to the thousands of cultivators. I also say that this would be a law and order problem. The cultivators cannot be so easily led away. The private millers think that they can get away by their just trying to bring up a lobby at the Central Government or at any other level to show that they are at a loss. Pratically, I would think that if the mills follow this policy of not taking the cane at the price fixed, I am afraid we will have to take forcible possession of these mills if the Central Government does not come forward and nationalise these mills

The present existing rate in Bombay market per bag of sugar is Rs, 289 to 335. The argument of the industry people was that the price would not go beyond Rs. 250 per bag and that they would be put to loss if they gave Rs. 100 per ton of sugarcane. The existing price in Bombay is more than what they had visualised and therefore there can be no impediment whatever for them to accept the rate of Rs. 100. The State Government has already taken sufficient action not only against the industrialists but they have also informed the Central Government to take action in the matter. I would urge that the Central Government must take necessary economic sanction against these industrialists and warn that in case they do not give the minimum price fixed by the Government then they should either quit or the Central Government may take over those mills or may organise separate Co-operative factories and see that the interests of the cultivator and the grower are not jeopardised and the stand taken by the State Government is sufficient and the millers

must realise that the popular Governments are not for those few handful industrialists but for the thousands of cane growers of this State.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (ఉయ్యూరు) :— అధ్యక్షా, నా నియోజక వర్గంలో కె. సి. పి. షుగర్ ఫ్యాక్టరీ వున్నది. ఆ ఫ్యాక్టరీ చుట్టూ రైతులు షుగర్ పండించడం జరుగుతున్నది. ఎరానికి రెండు వేల మూడు వందల రూపాయిలు ఖర్చుపెట్టి రైతులు యీ సంవత్సరం కూడా చెరకు పండించారు. ఇవాళ టన్నుకు కనీసం క్రిందటి సంవత్సరం యిచ్చిన నూటపది రూపాయి లైనా యివ్వకపోతే రైతులు చాలా నష్టపడే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం వంద రూపాయిలు యిస్తామని ప్రకటించింది. కాబట్టి, రైతు నాయకుడుగా, ముఖ్య మంత్రిగా బ్రహ్మానంద రెడ్డిగారు వందరూపాయిలు యిస్తామని చెప్పిన తరువాత, రైతులు దానికి తృప్తిపడి, తోలడామనే పరిస్థితిలో వున్నారు. ఇక్కడ మిల్లు వుండాలి, రైతులు వుండాలి మిల్లువారికికూడ సక్రమమైన రేట్లు వచ్చే ఏర్పాటు రైతులకు కిట్టుబాటు ధర—టన్నుకు 100రు.లు అయినా లేకపోతే రైతుకు నష్టం వస్తుంది—కాబట్టి వందరూపాయలు యిప్పించి, ఆ మిల్లులను త్వరగా ఆడించే ఏర్పాటు చేయకపోతే యిబ్బందులకు గురికావలసి వుంటుంది. కనుక వెంటనే మిల్లులను వదిలే ఏర్పాటు క్రషింగ్ జరిపించే ఏర్పాటు చేయవలసిందని కోరుతున్నాను. మిల్లువారికి చెరకు రైతులకూ ఎప్పుడూ అవినాభావ సంబంధాలు వుంటాయి వీరిద్దరికీ అంగీకారమైన ఒక విధానం తొందరగా ఏర్పాటు చేయకపోతే చాలా విషమపరిస్థితి వస్తుంది కాబట్టి ఆ విధంగా చేయాలని ముఖ్యమంత్రిగారిని పదేపదే వేడుతున్నాను. వెంటనే మిల్లులను వదలకపోతే ప్రభుత్వానికి, రైతుకూ ఫ్యాక్టరీవారికి—అందరికీకూ నష్టం వస్తుంది కనుక మిల్లులను వదిలించే ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. సోమేశ్వరరావు :—అధ్యక్షా, మన రాష్ట్రంలోవున్న పది ప్రయివేటు షుగర్ ఫ్యాక్టరీలు కలసి రోజుకు ఏడువేల టన్నుల చెరకు ఆడతాయి. దీనికి 16 వేల బస్తాలు దిగుబడి అవుతుంది. అయితే, ఇప్పుడు రైతులకూ ఫ్యాక్టరీ యజమానులకూ మధ్య పేర్పడ్డ మెండిపైఖరి ఫలితంగా దేశశ్రేయస్సుదృష్ట్యాగాని, ప్రజాఅవసరాల దృష్ట్యాగాని చాల ఇబ్బంది కలుగుతోంది. రైతులు, నాయకులు బ్రహ్మానంద రెడ్డిగారు, ఫ్యాక్టరీ యజమానులు వున్న త్రైపాక్షిక సమావేశములో రైతులకు టన్నుకు వందరూపాయలు కనీసం యివ్వాలని పూర్వులు. పెద్దలు, ఒక నిర్ణయం చేయడం జరిగింది. రైతులు 125 రులు కావాలని కోరినప్పటికి ఆ త్రైపాక్షిక సమావేశములో 100 రు.లు అని నిర్ణయించి చెప్పడం వల్ల సంతృప్తి పడి వెళ్లారు. కాని, ఫ్యాక్టరీవారు ఇప్పటికీ ఆ మొండి వైఖరితోనే వుండడం జరుగుతోంది. దీనివలన 16 రోజులుగా సగటున 16 వేల టన్నుల చెరకు ఆడేది లేకపోవడంవలన ప్రభుత్వానికి కూడ 80 వేల రూపాయల నష్టం వస్తోంది—ప్రతిరోజు. సెంట్రల్ ఎక్సయిజు బస్తాకు 15 రు.లు చొప్పున 80 లక్షల 67 వేల రూపాయల నష్టం వస్తోంది. దీనివలన రైతులకూ, ప్రభుత్వానికీకూడ నష్టం. త్రైపాక్షిక సమావేశములో నాయకులు, పెద్దలు చెప్పినదానిమీద మాటలలో ఒకటి అనుకోవడం ఇప్పుడు రైతును చాలా క్రిటికల్ పొజిషనులో పెట్టారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ జోన్ ఏరియాలో వున్న ఫ్యాక్టరీ - 70 పర్సంటు కంట్రోలు పైరీకు అమ్ముకోవచ్చును అన్నదాంట్లో 1961 రు.ల నిర్ణయిస్తే, అదే జోన్ నం. 2 లో ప్రయివేటు ఫ్యాక్టరీవున్న ఏరియాలో 158.80 నుంచి 164 రు. ల వరకు అమ్ముతున్నారు. ప్రభుత్వరంగంలోవున్న నిజాం ఫ్యాక్టరీబస్తా ధరకు దానికీ లెక్క వేసినట్లయితే 15 రు.లు అదనంగా లాభం వచ్చే ప్రయివేటు ఫ్యాక్టరీలలో రైతుకు 160 రు.లు యివ్వాలంటేకూడ నిరాకరించే పరిస్థితివుంది. రైతులకు నిజంగా వందరూపాయలకంటె ఎక్కువే యివ్వాలి. నాయకులు చేసిన నిర్ణయాలు కూడ కాదనే స్థితిలోవున్నారు మిల్లువారు. రైతులకు పూర్తిగా న్యాయంచేయాలని కోరుతున్నాను. వారు తీసుకున్న నిర్ణయం చాలా బాగుంది, ఆ ప్రకారం రైతులకు న్యాయం జరిగించాలని మనవి చేస్తున్నాను.

(1) కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు):—అధ్యక్షా, చెరకు రైతులకు ఈ సంవత్సరం పెట్టుబడుల దృష్ట్యాగాని, చెరక ఫ్యాక్టరీలవారికి నిరుడు సంవత్సరం వచ్చిన లాభాల దృష్ట్యాగాని, యీ సంవత్సరం వచ్చే లాభాల దృష్ట్యాగాని రైతులకు టన్నుకు 10 రూ. లు యిస్తేగాని గిట్టుబాటు కాదనే విషయం ప్రభుత్వదృష్టికి తెచ్చాము. మిల్లు యజమానులకు కూడా చెప్పడం జరిగింది. నిరుటి సంవత్సరం నూకోక దృష్ట్యా ప్రభుత్వంకూడ ఆలోచించి, ముఖ్యమంత్రి గారు మిల్లుయజమానులను. రైతులనుకూడ పిలిచి వారుచెప్పిన 80 రూ.లు కాదు. రైతులు చెప్పిన 125 రూ. లు కాదని వంద రూ.కు యివ్వండి అని రైతులకు, పుచ్చుకోండని మిల్లువారికి మధ్యవర్తి తీర్పు క్రింద చెప్పడం జరిగింది. ఈ సంవత్సరం పెట్టుబడుల దృష్ట్యా రైతాంగానికి నష్టం అయినా మధ్యవర్తిచెప్పిన మాటలు ఒప్పుకోవాలనే దృష్టితో అందుకు సిద్ధపడ్డాము. కాని ఆట్లూపీలులేదు, 80 రూపాయలు అయితేనే చెరకు తీసుకుంటామని మిల్లు యజమానులు ఒక మెమోరాండం కూడ యిచ్చారు. 80 రూపాయలు యిస్తేకూడ—ఇప్పటికే మాకు నష్టం వస్తోందని మిల్లుయజమానులు చెప్పేది చాలా సత్యదూరం. మహారాష్ట్రలోను, యు. పి లోను, మదరాసులోను చెరకురైతుకు యిచ్చే ఏవరేజి రేటు చూచుకుంటే 140 రూపాయలుఉంది. ఆంధ్రరాష్ట్రంలో 110 రూపాయలు యిచ్చారు. మా చాగల్లు ఫ్యాక్టరీ యజమానికి 110 రూపాయల చొప్పున యిచ్చినా. 80 లక్షల రూపాయలు మిగలడం జరిగింది. ఈ విధంగా వారు లక్షలు, కోట్లు సంపాదించేటప్పుడు మేము యివ్వలేమునని చూ సంవత్సరం చెప్పడం చాలా అన్యాయం. ఈ సంవత్సరం యివ్వలేమనిచెప్పడానికి వారు చెప్పేకారణం ఏమంటే—ఎలా సంవత్సరం మార్కెట్టులో పంచదార రేటు తగ్గుతుంది కాబట్టి అంటున్నారు కాని అది నిజంకాదు. చాలామంది మిల్లు యజమానులు, మా పశ్చిమగోదావరి జిల్లాలో నిలవవున్న పంచదార బస్తాలు ఏజెంట్సు గోడౌన్సులో పెట్టి ఫ్రీ మార్కెట్టులో 800 రూపాయలకుపైగా అమ్మడం మనకు తెలుసు. ఇంటెన్షనల్‌గా మార్కెట్టును డౌన్‌చేసి పంచదార రేటు తగ్గుతుందని చూపించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—అధ్యక్షా, మనరాష్ట్రంలో పంచదార పరిశ్రమ చాల సంక్షోభంలో పడివుంది. టన్ను చెరకుకు 120 రూపాయలు ఇవ్వాలనే డిమాండు న్యాయమైనదిగా మనమంతా అంగీ కిస్తున్నాము. గత సంవత్సరం అక్రమలాభాలు గడించిన మిల్లుయజమానులు—గత సంవత్సరం 110 రు. లు ఇచ్చినప్పటికీ యీ సంవత్సరం 80 రు. ల కంటె యివ్వము అని మొండిగానే కూర్చున్నారు. దాదాపు నెలరోజులుగా యీ ఫ్యాక్టరీలు మూత పడడం మూలంగా గవర్నమెంటుకు కూడ డ్యూటీస్ రాక నష్టం వస్తోంది. పక్వానికి వచ్చిన చెరకు పంటను ఫ్యాక్టరీలకు యివ్వడానికి దారిలేదు. బెల్లం ఆడుకోడానికి వాళ్ళ పర్మిట్స్ కాన్సిల్ కావడంలేదు. రైతులకు బెల్లం ఆడుకోడానికి పర్మిషను అంయినా యివ్వాలి అని డిమాండుచేస్తున్నారు. అవసరమైతే ప్రభుత్వం మిల్లులకు పర్మిట్స్ క్యాన్సిల్ చేసి, రైతులకు ఇవ్వాలని కోరుతున్నాను. పాలకొల్లు చక్కరఫ్యాక్టరీమాత్రం ముఖ్యమంత్రిగారి నిర్ణయానికి ముందుగానే చొరవ తీసుకొని వందరూపాయలు ఇచ్చినా నష్టంఉన్నప్పటికి, యీ పరిస్థితులలో వంద రూపాయలు ఇవ్వడం న్యాయమని మీటింగులో తీర్మానంచేసి ఆ ఫ్యాక్టరీ పని చేయడం ఒరుగుతోంది. మాప్రాంతములోని రైతులకు నష్టం లేకపోయినా, మాజిల్లాలోనే చాగల్లు మున్నగుచోట్ల ఫ్యాక్టరీలు మూతపడిఉన్నాయి. తణుకు ఫాక్టరీకూడ మూతపడివుంది. వారు పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీకి సప్లయి చేయడానికి వీలులేకుండా వుంది తణుకు ఫ్యాక్టరీకి ఇవ్వాలని రైతాంగానికివున్న పర్మిట్స్ కాన్సిల్ చేసినట్లయితే వారు పాలకొల్లు ఫ్యాక్టరీకి చెరకు చేరవేయడానికి అవకాశం వుంటుంది. ముఖ్యమంత్రిగారు అటు 80 కాకుండా, ఇటు 120 కాకుండా మంచోచెడో 100 రు. లు నిర్ణయించారు దానిని సక్రమంగా అమలు చేయడానికి మిల్లు యజమానులు నిరాకరిస్తున్నారు. ముఖ్యమంత్రిగారి నిర్ణయాన్ని చివరివరకు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావాలి. ఆరకంగా మిల్లు యజమానులపై వత్తిడి తెచ్చి అమలు చేస్తారని కోరుతున్నాను.

శ్రీ జి బి. సుబ్బరామిరెడ్డి (కాళహస్తి) :—అధ్యక్షా ఈ రోజులలో వ్యవసాయం కష్టంగా ఉంటున్నదని అందరికి తెలుసు. దిన దినానికి వ్యవసాయ ఖర్చులు పెరిగిపోతున్నాయి. పోయిన సంవత్సరం టన్నుకు రూ. 110 లు ఇస్తే ఈ సంవత్సరం అది పెరగడం పోయి తగ్గింది. ప్రక్క రాష్ట్రాలలో రూ. 150 లు కూడా ఇస్తున్నారని చెబుతున్నారు. 60 పర్సంట్ కంట్రోలు, మిగతాది డీకంట్రోలు చేయడం వల్ల ఫ్యాక్టరీ వారికి చాలా లాభాలు వచ్చాయని కూడా అందరికి తెలుసు. దుడ్డు ఇవ్వడానికి మాత్రం ఇప్పుడు బాధ పడుతున్నారు. రైతుల వల్ల డిక్లరేషన్ సరిగా లేకపోతే పెనాల్టీలు వేస్తున్నారు. చెరుకుకు ధర ఇచ్చి మిల్లు యజమానులు తీసుకోకపోతే ఏమి చేయడానికి వీలు లేకుండా ఉంది ఇక్కడ చాలామంది రైతులు. అటు వంటప్పుడు సినీమా థియేటర్లను ప్రతి చిన్న వాటిని నేషనలైజ్ చేయాలనే ప్రభుత్వం ఈ చక్కెర ఫ్యాక్టరీలను ఎందుకు నేషనలైజ్ చేయకూడదు? ఇందు వల్ల ఎంతో ఆదాయం కూడా వచ్చేటప్పుడు తగిన చర్య తీసుకుని లెజిస్లేషన్

తీసుకురావాలని కోరుతూ రైతులకు కావలసిన సహాయం కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. భూంరావు (బోధన్):—అధ్యక్షా, చెరకు ధరగా టన్నుకు రూ. 100 లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందుకే రైతులు చాలా బాధ పడుతున్నారు. వారి ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. ఖర్చులను దృష్టిలో పెట్టుకుని పంట ధరలను నిర్ణయించడం చాలా అవసరం. ప్రైవేటు ఫ్యాక్టరీవాళ్లు రూ. 80 లు కంటె ఇవ్వమని అంటున్నారు. ఇది చాలా శోచనీయం. ఈ రకంగా రైతులను బాధ పెడితే ఉత్పత్తి దెబ్బ తింటుంది. ఫ్యాక్టరీలు నడుపుతూ పడితే కన్స్యూమర్స్ కూడా బాధపడే స్థితి వస్తుంది. మా నిజామాబాదు జిల్లాలో నీటి సౌకర్యాలు సరిగా లేనందువల్ల భూములు సరిగా లేనందువల్ల ఎకరానికి 20 టన్నుల కంటె ఉత్పత్తి కావడంలేదు. దానికి రూ. 2,000 లు వరకు ఖర్చులు అవుతాయి. ఖర్చులు, ఆదాయం చూస్తే రూ. 2,000 లు వరకు నష్టం వచ్చేట్లు ఉంది. పోయినసారి ఇచ్చిన రూ. 110 లైనా నిర్ణయం చేసి ఇప్పించడం అవసరం. ఒకవేళ ఫ్యాక్టరీవారికి నష్టం వస్తే ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం వారిని ఒప్పించి చక్కెర రేటు నిర్ణయం చేయవచ్చును. రూ. 100 లకే వారు సంసిద్ధంగా లేనప్పుడు ప్రభుత్వమే కంట్రోలులోనికి తీసుకుని ధరలు పెంచడం అవసరమని మనవి చేస్తున్నాను. నిజామాబాదు జిల్లా ఫ్యాక్టరీలు మహారాష్ట్ర జోన్‌లో కలిసి నందువల్ల ప్రతి బస్తాకు రూ. 14 లు నష్టం వస్తోంది. దీనిని ఆంధ్ర జోన్‌లో కలిపి అదే రేటు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సి. రంగారెడ్డి (పర్కాల):—అధ్యక్షా, రైతు పండించే పంటలలో కేవలం చెరుకు గురించే ఆలోచిస్తున్నాము. మిగతా అన్ని పంటల పరిస్థితి ఉంది. చెరుకు ఉత్పత్తి దారులకు రూ. 80 లు ధర ఇస్తే నష్టం వస్తుంది కనుక ప్రభుత్వ మధ్యవర్తి తీర్పు ప్రకారం రూ. 100 లు బ్రహ్మానందరెడ్డిగారు ఖాళ్యం చేసుకుని నిర్ణయించారు. దీనికి కూడా యజమానులు తీసుకోడానికి సిద్ధం కాకపోతే ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు చేసి చక్కెర తయారు చేయాలి. లేదా కో-ఆపరేటివ్ సెక్టరును ఎక్కువ చేసి ఉత్పత్తి దారుల పరిస్థితి మెరుగు పరచకపోతే వచ్చే సంవత్సరం చెరుకు ఉత్పత్తి తగ్గిపోయి పంచదార దొరుకక సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. కనుక ప్రభుత్వమే స్వయంగా ఖాళ్యం చేసుకోవాలి. పెనాల్టీలు వేసే పద్ధతిని రద్దు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. ఎ. కె. రావు:—అధ్యక్షా, పంచదార చాలా తియ్యని వస్తువు. చెరుకు లేకపోతే పంచదార లేదు. రైతు లేకపోతే చెరుకు లేదు. కనుక ఈనాడు రైతుకు తగిన ధర ఇవ్వవలసి ఉంది. పార్టీ మీటింగ్‌లో బ్రహ్మానందరెడ్డిగారు రూ. 100 లు అన్నారు. అది అమలులో ఉండాలి. దానిని ప్రవేటు యజమానులు తగ్గించాలని కోరుతున్నారు. రూ. 125 లు రైతులు అడిగారు. దానిని రూ. 100 లకు తగ్గించారు. ఇతర ప్రాంతాలలో పోలిస్తే ఇది తక్కువగానే ఉంది. మహారాష్ట్రలో 203 రూ.లు యు.పి.లో ఇంకా

ఎక్కువగా ఉంది. పాలకొల్లులో రూ. 110 లు ఇచ్చేవారు. ఇటువంటప్పుడు రూ. 100 లను కూడా తగ్గించాలనడం ధర్మంగా లేదు. లాభాలు చూస్తే వ్యయ్యూరు ఫ్యాక్టరీకి 4 కోట్లు వచ్చింది. అటువంటప్పుడు రూ. 125 లు చెల్లించినా గిట్టుబాటుగానే ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం చెరుకు ఉత్పత్తి దారులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, ఇది ఈ వేళ ప్రారంభమైనది కాదు. మిల్లు యజమానుల ఎత్తిడివై కేంద్ర ప్రభుత్వం పార్షల్ డికంట్రోల్‌కు ఒప్పుకున్నది. ఈ వేళ వత్తిడి తెస్తే రైతాంగానికి ఇవ్వవలసిన ధర విషయంలో కూడా ప్రభుత్వం లొంగిపోతుంనివారికి ఆత్మ విశ్వాసం ఉంది. కేంద్ర ప్రభుత్వానికి బలం ఉందా, మొనాపలీ కేపిటల్‌ను విచ్ఛిన్నం చేయగల శక్తి ఉందా అనేది ప్రశ్న. క్రిందటి సారి 5,6 కోట్లు సంపాదించాయి. మనకు రు. 845 లకు అమ్ముతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ ఆటిట్యూడ్ తీసుకుని ప్రజల తరపున ఉంటారా, ధనవంతుల తరపున ఉంటారా తేల్చుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా, ఈ గంట సేపటిలో అనేక ప్రాంతాలనుంచి వచ్చిన గౌరవ సభ్యులు తమ అభిప్రాయాలను చెప్పారు. అసలు మన రాష్ట్ర ప్రతినిధిగా వెళ్లిన మంత్రిగారు కేంద్రంలో ఈ చర్చ వచ్చినప్పుడు ఒక కార్యక్రమాన్ని సూచించారు. కొంత పర్సంట్ కంట్రోలు, కొంత డీకంట్రోలు ఉండంవల్ల ఇరుకుకు కారణం అవుతోంది కాబట్టి కంట్రోలైనా చేయండి, లేదా పూర్తిగా డీకంట్రోలు చేయండి అని ఖచ్చితంగా మన ప్రభుత్వం తరపున వెళ్లిన ఇద్దరు మంత్రులు అక్కడ చెప్పడం జరిగింది. ఏమైనా అధికారం కేంద్ర ప్రభుత్వం చేతులలో ఉంది కాబట్టి వారు 70 పర్సంటు ఫ్రీ మార్కెట్ అన్నారు. క్రితం సంవత్సరం 60—40 ఉండినది. దాని తరువాత బెల్లంధర పోయిన సంవత్సరం కాగా ఉంది. ఆపుడున్న విషయాలు దృష్టిలో పెట్టుకుని రు. 110 లు నిర్ణయం జరిగింది. ఇపుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు రావలసినదానికంటె పెచ్చు లాభాలే వచ్చాయి. మళ్లీ యీ సంవత్సరం దీనిని ఏదో మనం ఆర్బిట్రరీగా నిర్ణయించడం కాదు, అధ్యక్షా. రైతుల ప్రతినిధులతో నా సహచరులతో పాటు ఒకటి రెండు సార్లు సమావేశం జరిపినాము. ఫ్యాక్టరీ ఓనర్సుతో చర్చ చేసినాము. చర్చ చేసిన తరువాత మరేమీ ప్రమాదం లేదు, నష్టం లేదు, టన్నుకు 100 నూరు రూపాయలు రైతుకు యిస్తే ఏమీ నష్టం ఉండదని మేము నిర్ణయానికి వచ్చి ఆ మాదిరిగా ప్రభుత్వం నిర్ణయం చేసినది. ఆ ప్రకారము మనకు రాష్ట్రం లో ఉండేటటువంటి కోఆపరేటివ్ షుగరు ఫ్యాక్టరీలు శోధన్ షుగర్ ఫ్యాక్టరీ ఆ మాదిరిగా రైతులకు యిస్తూనే ఉన్నాయి. దురదృష్ట కరమైన విషయం యజమానులు మేము 80 రూపాయలు కంటె యిచ్చేది లేదు అనే మాటగా వారు తీసుకోవడం ఒక లక్ష మంది రైతులు ఏ ప్రాంతం వారైనాసరే యిటువంటి ఫ్యాక్టరీలతో కన్‌ఫ్రాంటేషను రావడం కూడా దూరదృష్టితో ఆలోచిస్తే యజమానులకే మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఇదివరకు కూడా నేను వారితో చెప్పినాను. మళ్లీ శక్రటరీ గారిని యివ్వాళ పిలిపించి మాట్లాడాం. అందుచేతనే నేను ఆలస్యంగా కూడా రావడంకూడా జరిగింది. దూరదృష్టితో ఆలోచిస్తే నష్టం అనే క్వశ్చను ఎరైజు

కాదు. రైతులకి, కేను క్రష్ చేసే ఫ్యాక్టరీ వారికి మధ్య ప్రశాంతమైన పరిస్థితులు యిక ముందు జరిగే పద్ధతి ఆలోచించవలసినదని వారికి మళ్లా చెప్పడం జరిగింది. కాని బహుశా, రాష్ట్రప్రభుత్వానికి ఈ సందర్భంలో అధికారం లేదని వారి ధీమా కావచ్చు వీడయినప్పటికీ వారు యింకా ఆ పద్ధతిలోనే ఉన్నారని చెప్పవలసి వస్తుంది మేము కూడా మా అధికారులతో సాధ్యమైనంతవరకు లెక్కలు వేసినాము. సరే, ఫ్రీ షుగరుకి కొన్ని మ్యానిప్యులేషన్సు ఉన్నాయి. డిప్రసు చేయడానికి, అవసరం అయితే ఎక్కువ అమ్ముకోవడానికి అవకాశాలున్నాయి. రికవరీని కూడా అటూ ఇటూ చేయడానికి అవకాశాలున్నాయని అంటారు, నేను యింజనీరును కాదు. ఏది వున్నప్పటికీ కూడా ప్రభుత్వం తరపున మనవి చేసినంత వరకు యీ రోజుకయినా సరే ఆన్ ఎ రీజనబుల్ కాలుక్యులేషన్, ఆన్ ఎ రీజనబుల్ అండర్‌స్టాండింగ్ నూరు రూపాయలు రైతుకు యిస్తే ఫ్యాక్టరీస్‌కు నష్టం లేదు, లాభం వుంటుంది అనే అభిప్రాయం యిప్పటికీ ప్రభుత్వానికి ఉంది అది వారికి ఖచ్చితంగా చెప్పినాము. ఇప్పుడే గౌరవ సభ్యులు చాలా మంది చెప్పినారు. అందులో యిది చెఱకు సమయం దాటితే దేశానికి నష్టం, రైతు విషయం అట్లా పెట్టండి. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వాలకు వచ్చే నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి వచ్చే నష్టాన్ని రూపాయలలో చెప్పారు. అసలు ఇట్ ఈజ్ ఎ నేషనల్ లాస్. షుగర్ బౌట్ పుట్ ఫ్యాక్టరీస్‌కు అందక పోవడం వల్ల కేన్ ఎండిపోతే రైతుకు వచ్చే అపారమైన నష్టము అట్లా పెట్టి ప్రభుత్వానికి వచ్చే నష్టం అట్లా పెట్టి ప్రొడక్షను పడిపోయి ఎంతో ప్రమాదకరమైన పరిస్థితికి దిగుతుందని మనవిచేస్తున్నాను. అదే కాకుండా యింకొకటి గమనంలోకి తీసుకోవడం జరిగింది. లాస్టియరుకంటె యీ సంవత్సరం కేను ఎక్కువ ఉంది. అన్ని ఫ్యాక్టరీలు కూడా సాధారణంగా ఏవో 1,2 తప్పితే అన్ని ఫ్యాక్టరీలు క్రిందటి సంవత్సరంకంటె కొంచెం ఎక్కువ క్రష్‌చేసుకొనడానికి అవకాశం ఉండే పరిస్థితులున్నాయి. అందుకని యివన్నీ ఎప్పుడు ఎక్కువయ్యాయో ఖర్చులు స్పైడ్ అయిపోయి తగ్గుతాయి. ఇది వీడో యజమానులకు వ్యతిరేకంగా మాట్లాడడం అనే ప్రశ్న కాదు. అతను కోట్లు యిన్వెస్టు చేసి పెట్టినప్పుడు ఫ్యాక్టరీ ఓనర్సుకు దీనివల్ల నష్టంవాదు. గత సంవత్సరం అంత లాభాలు రాకపోయినప్పటికీ నష్టం రాదు. రైతులతో మంచి సంబంధ బాంధవ్యాలు కలిగించుకోవలసినది బదులు వారితో కన్‌ఫ్రాంటేషన్‌కు తయారవుతున్నారు. ఎందుకు తయారవుతున్నారో నాకు బోధపడడం లేదు. నిజంగానే రైతు యింత నష్టపడినప్పుడు ఏమి పరిస్థితులకు దారితీస్తుందోనని నేను భయపడుతున్నాను. ముఖ్యంగా నేను మంత్రిగారు యిదివరకు వారం రోజుల క్రితం వెళ్ళినప్పుడు ఖచ్చితంగా ఉన్న పరిస్థితిని కేంద్ర ప్రభుత్వానికి తెలియవరిచి జగ్‌జీవన్‌రాం, వారి ప్రక్కన మంత్రిగారికి యీ పరిస్థితి యిట్లాగే వీడయినా యిదమిద్దమైన కార్యక్రమం మీరు తీసుకోకపోతే యీ మాదిరిగా ప్రభుత్వాలు చూసి ఏమీ చేయలేని పరిస్థితిలో ఉండడం కూడా మంచిది కాదు. వ్యాయం. మంచి, చెడూ అన్నీ ఆలోచించి వీడయినా నిర్దుష్టమైన కార్యక్రమం అమలులో పెట్టాలి. మాకయినా అధికారాలు యివ్వాలి. లేక మీరు ఊరుకొని యిది

చానంతట అది సద్దుబాటు అవుతుందంటే అలాంటి పరిస్థితి అగపడటంలేదు. అందుకని మళ్ళా కూడా 8 వ తారీఖున ఒక లాంగ్ టెలిగ్రాం ప్రయిమ్ మినిస్టర్ గారికి డిప్యూటీ ప్రయిం మినిస్టర్ గారికి జగ్ జీవన్ రాం గారికి కూడా యిచ్చాను "This State has fixed a very reasonable price of Rs 100 per ton for sugarcane for 1968-69. Cooperative Factories are also paying likewise. But the Private Factory Owners are refusing to pay. Lakhs of tonnes of cane is getting dumped. Lakhs of cane growers are getting affected. Serious situation has arisen. Probably the law and order situation will arise in the near future. I request you to use your powers to see that this unfortunate situation is broken and the owners of factories are ordered to pay Rs. 1 0. This matter need your kind immediate attention." అని నేను వారికి 28 వ తారీఖున టెలిగ్రాం యిచ్చాను. ఇప్పుడు, అధ్యక్షా, నిజంగా ఒక విధముగా రిట్రాస్పెక్టులో ఆలోచిస్తే పోయిన సంవత్సరం యిచ్చిన 110 రూపాయలు తక్కువేమోనని భావం కలుగుతూ మనకు అనుభవంపైన తేలుతుంది. ఏమి వున్నప్పటికి నేను యీ రోజుకూడా మళ్లీ యీ వేదిక నుంచి ఫ్యాక్టరీ ఓనర్సుకి మనవిచేస్తున్నాను. తప్పకుండా 100 రూపాయలు యిచ్చినందువల్ల ఏమీ ప్రమాదం లేదు. రాబోదు. సరియైనటువంటి సంబంధాలు అక్కడఉన్న రైతుల్తో పెట్టుకోవడం ఈ రోజుకూడా మంచిదని నేను గట్టిగా చెబుతున్నాను. లేపు మన మినిస్టరుగారు ఢిల్లీ వెళ్ళబోతున్నారు. మళ్లీ ఉత్తరం వ్రాసి పంపించబోతున్నాను. ఈ పరిస్థితి ఉంది లేకపోతే అధికారాలు యివ్వమంటాము. ఏమి చేయడానికి వీలుంటే సాధ్యమైనంతవరకు చూస్తాం. అవసరమైతే చట్టం చేయడానికి సిద్ధముగా ఉన్నాము. కాని ఒక పాయింటు. ఫ్యాక్టరీ ఓనర్సుకి లాభం రావడం వద్దనడంలేదు. మాకు ఇంకా లేదు లక్షల మంది రైతులు పెట్టుబడిపెట్టి అనేక ప్రదేశాలలో నిరుటి సంవత్సరంకూడా ఎన్నో యిబ్బందులున్నప్పటికి కూడా మా ప్రోత్సాహంపైన, బెల్లం ధర ఇతరత్రా ఎంత ఉన్నప్పటికీకూడా మా ప్రోత్సాహంపైన, పలుకుబడి అనుకోండి, లేక ప్రోత్సాహం అనుకోండి ఎక్కువగా ఫ్యాక్టరీస్‌కి కేన్ యిచ్చి అధిక లాభాలకు కొంతవరకు వారు దోహదం చేసినప్పుడు యిటువంటి పరిస్థితిని ఫ్యాక్టరీ యజమానులు గమనంలో పెట్టుకోకపోతే యివాళ్టికి శ్రేయస్కరం కాదు, రేపటికి శ్రేయస్కరం కాదు.ఇప్పుడు చాలామంది కోఆపరేటివ్ ఫ్యాక్టరీస్ పెట్టుకోబోతారు వారి సంగతి ఏమిటని ఆలోచించాలి. మేము అన్ని లెక్కలు వేశాము. మేము కూడా ఫ్యాక్టరీస్ చెడిపోవాలి, క్లోజ్ కావాలి అనేవారం కాము. ఫ్యాక్టరీస్ వుండాలి. ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటు లెక్కవేస్తే అసలు 200 రూపాయలు అమ్మినప్పటికీ కూడా రూ. 86.80 పై ఇవ్వవచ్చు. 250 రూపాయలకు అమ్మితే easy గా 100 రూపాయలు ఇవ్వవచ్చు. 250 రూపాయలకుపైన అమ్మితే అవన్నీ లాభాలే. ఇప్పుడు వారు వేసిన ఫిగర్స్ మిమ్మల్ని accept చేయమంటే అది ఎట్లా సాధ్యం? How is it possible Sir? మద్రాసు సంగతి we are not concerned. వారి విషయంవేరు. I am not prepared to go into details

of what that Government has done or this Government has done. That is not my purpose. స్నేహితులు చాలామంది మహారాష్ట్రకు పోవ్ చేస్తున్నారు. గతంలో గత సంవత్సరం చాలామంది ఫారిన్ 150, 180, 130 ఇచ్చినవారున్నారు. కాబట్టి నేను అప్పీలు చేసేది ఇవన్నీ మనసులో పెట్టుకొని అవసరమైన తగాదాలకు, సంఘంలో ఇబ్బందులకు వారు దారి చూపించకుండా వుండాలని కోరుతున్నాను. అందుకు తగిన చర్యలు వారు తీసుకోవాలని కోరుతున్నాను నేను ఢిల్లీ వెడుతున్నాను. వారికి చెబుతాను. State Governments కు వున్న అధికారాలు తక్కువ. రైతులు మనవారు, షుగర్ కేన్ మనది, అధికారం యింకో చోట. ఎడిపిల్ ఎక్సైజ్ డ్యూటీస్ వారి చేతుల్లో వున్నాయి. అవి Statesకి రావాలని వారితో పోట్లాడుతున్నాము, అధికారం ఎవరినో ఇబ్బంది పెట్టటానికి కాదు, సంఘంలో న్యాయం కలుగచేయటానికి. సరైన సమయంలో చర్య తీసుకోవటానికి అధికారం కావాలి. చివరిసారిగా మళ్ళీ ఈ వేదిక నుండి నేను మనవిచేసేది దయచేసి ఫ్యాక్టరీ ఓనర్స్ కూడా ఈ విషయాన్ని మనస్సులో పెట్టుకొని ఏమీ risk లేని సందర్భంగా వున్నప్పుడు తప్పకుండా వారు ఈ విధంగా చేయవలసి వుంటుందని ఖచ్చితంగా మనవి చేస్తున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు:—షుగర్ కేన్ ప్రైసింగ్‌కు సంబంధించి ప్రతి సంవత్సరం రైతు, మిల్లర్ ఈవిధంగా తగాదా పెట్టుకొనే బదులు మీరొక ప్రైస్ డిసైడ్ చేయించి—అది 100 కానివ్వండి, 110 కానివ్వండి—ఉత్పత్తి ఖర్చులు లెక్కలు తీయించి కనీసం, 2, 3 సంవత్సరాలు ఒక ధరకు ఎస్కలేషన్ ఇచ్చే పద్ధతి ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—చెఱకు ఫ్యాక్టరీకి పోలకపోతే టన్నుకు 50 రూపాయలు పెనాల్టి వుంది. ఆ పెనాల్టి వేసే పద్ధతి immediate గా ఈ ఎసెంబ్లీలోనే తీసుకురావాలని కోరుతున్నాను.

Sri K. Brahmananda Reddy.—That matter is under examination.

(The House then adjourned till Half-Past Eight of the Clock on Thursday, the 28th November, 1968